Vol. IV
No. 2

20th March, 1974.
(Wednesday)
29th Phalgun, 1895 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 65 |
| Notice of Adjournment Motion. | |
| re: Strike by Junior Doctors. | .. 102 |
| Matters under Rule 341 : | |
| re: Derecognition of Medical Colleges by the All India Medical Council. | .. 103 |
| Business of the House. | . 105 |
| Announcement: | |
| re: Time for receipt of cut motions on Budget for 1974-75 (Vote on Account). | .. 106 |
| re: Date for Election of Deputy Speaker. | .. 106 |
| Papers laid on the Table: | |
| Annual Report on the working of the A. P. State Police Housing Corporation Private Limited for the year ended 30-6-1972... | 107 |
| Paper placed on the Table: | |
| Decisions of the Business Advisory Committee. | .. 107 |
| Budget for 1974-75 (Vote on Account): | |
| General Discussion. —(Contd) | .. 111 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1975

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary :** Sri A. Shanker Reddy, B.A., LL. B.

**Assistant Secretaries:**

1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Purnananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Fifteenth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 20th March, 1974.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### REINSTATEMENT OF EMPLOYEES

450—

*3446 F-Q. - Sri Nallapareddi Srinivasulreddy (Gudur):— Will hon. the Chief Minister be pleased to state :

(a) the number of employees of the State Government removed from service at the time of Andhra separatist movement;

(b) the reasons therefor; and

(c) whether the State Government will consider to re-instate them?

The Chief Minister (Sri J. Vengal Rao) (a) Information so far received from verious Departments indi-cates that only one Government employee was dismissed from service. Particulars from Revenu and Judicial Departments are still awaited and if there are any such cases, information will be placed on the table of the House.

(b) It was considered that the said employee was unsuitable for retention in Government service.

(c) There is no such proposal at present.

ఎ. వివిధ శాఖల నుండి అందిన సమాచారాన్ని బట్టి, ఒకే ఒక ప్రభుత్వోద్యోగిని సర్వీసు నుండి తొలగించబడినట్లు తెలుస్తున్నది, పంచాయతీరాజ్, రెవిన్యూ, న్యాయశాఖల నుండి వివరాలు ఇంకా అందలేదు. అట్టి సందర్భాలేవైనా ఉంటే, ఆ విషయం సభా సమక్షంలో ఉంచబడుతుంది.

---

An asterisk before the name indicates confirmation by the Member.

బి. సదరు ఉద్యోగి ప్రభుత్వ సర్వీసులో ఉంచడానికి తగదని భావించబడింది.

సి. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—జరిగిపోయిందేదో జరిగిపోయిందనే విధంగా ఆరు సూత్రాల ప్రణాళికను కూడా ఆమోదించి అమలు జరుపుతున్నాము. ఐ. బి. రామకృష్ణారావుగారిని ఒకరిని తొలగించడం జరిగింది. పెద్ద కారణాలు కూడా ఏమీ లేవని తెలుస్తున్నది. ఐ.బి రామకృష్ణారావు గారిని, తెలంగాణా ఉద్యమం సందర్భంలో అమొస్‌గారిని తొలగించి యున్నారు ఇరువురిని రియిన్‌స్టేట్ చేస్తే బాగా ఉంటుందని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—సూచన బాగానే యున్నది గాని ప్రస్తుతానికి అటువంటి అభిప్రాయం లేదు.

Sri A. Sriramulu (Eluru):–Having recourse to Art. 311 (2) (c) of the Constitution it is highly arbitrary and unwarranted. Even persons who swallowed lakhs and lakhs of rupees and are reputed to be corrupt are given an opportunity. What exactly is the reason, I want to know for the Government to deny an opportunity to this particular employee?

శ్రీ జె. వెంగళరావు:—ప్రశ్న వేరు. వారు అడిగిన ఉపప్రశ్న వేరు.

Sri A. Sriramulu:—At least, he must be allowed to know why he was dismissed from service. I cannot understand a Democratic Government not telling the man as to what he has done to merit dismissal. This is something highly authoritarian. What are the reasons for his removal. When several others responsible for the movement are on your side and you have taken them as your colleagues, why this unfortunate man alone should be dismissed from service?

శ్రీ జె వెంగళరావు:— నా కొలిగ్స్‌లో డిస్‌మిస్ చేసిన గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఎవరూ లేరు.

Sri A. Sri Ramulu: –This is a highly evasive answer, and I cannot accept it.

Sri C. V. K. Rao:—The Chief Minister has got some good will. If he wants to keep up to that good will, will he immediately assure this House that he is going to reinstate this unfortunate employee?

శ్రీ జె వెంగళరావు :—ప్రస్తుతానికి అటువంటి అభిప్రాయం ఏమి లేదని చెప్పాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ఇది చాల విచారకరమైన సంగతి. మూవ్‌మెంట్‌లో అందరు పాల్గొన్నారు వారంతా ఈనాడు మినిష్టర్ పదవులలో ఉన్నారు. వారంతా మూవ్‌మెంటు నడిపించారు. అటువంటి వారిని కాబినెట్‌లో పెట్టారు. వీరి యిద్దరికి నోరు లేదని, వారికి అడగడానికి అధికారం లేదా? రియిన్‌స్టేట్ చేయకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :—మూవ్‌మెంటులో కొందరు దురదృష్టవంతులు ఉంటూ ఉంటారు. ప్రస్తుతం అటువంటి ఆలోచన లేదని మనవి చేశాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—ముఖ్యమంత్రిగారు అన్ని విశాల హృదయంతో చక్కబెడుతూ వచ్చారు పొలిటికల్ రిహాబిలిటేషన్ బాగానే చేశారనే ప్రతీతి వచ్చినది. బ్యురోక్రసిలో అఫిషియల్స్‌ను ఎందుకు విక్టిమైజేషన్ చేయాలనేది ప్రతి కామన్‌మాన్‌లో కనబడుతున్నది. ఉగాది సందర్భంగా రామకృష్ణరావుగారిని, అమోస్‌గారిని యిద్దరిని రియిన్‌స్టేట్ చేస్తే బాగా ఉంటుంది పెద్ద తప్పిదం చేశారా అంటే అదీ లేదు. వెస్టు బెంగాల్‌లో ప్రిసిడెంట్సు ఉన్నాయి. గవర్నర్ ఆర్డర్ మీద తీసుకొన్నట్లు ప్రిసిడెంట్సు ఉన్నాయి. కాబట్టి రికన్‌సిడర్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ జె. వెంగళరావు :—ప్రస్తుతానికి లేదు. వెస్టు బెంగాల్‌లో ఆ ప్రిసిడెంట్సు ఏమిటో చూస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—గవర్నర్ ముందు మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసి, ఆ ప్రమాణాన్ని ధిక్కరించి అరాచక చర్యలను ప్రోత్సహించి, రాష్ట్ర ఆర్థికాన్ని విచ్ఛిన్నం చేసిన మహామహులు తిరిగి పదవులలోకి రావడానికి అర్హత ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగి తన రైట్‌ను క్లెయిమ్ చేసుకొనే అర్హత యున్నది. దానిని ఆమోదించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద యున్నది. ఈ న్యాయాన్ని ఎందుకు పాటించకుండా ఊరుకున్నారు?

శ్రీ జె. వెంగళరావు :—క్రొత్తగా ఏమి జవాబు చెప్పలేను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మొదటి దానికి చెప్పండి. గవర్నరు ముందు శాంతి భద్రతలు కాపాడుతామని ప్రమాణం చేసి అన్ని అరాచక చర్యలు ప్రోత్సహించి అన్ని పనులు చేసిన వారినందరిని తీసుకున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—ఈ ప్రశ్న ప్రభుత్వోద్యోగుల గురించి- రాజకీయాల గురించి కాదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—బ్లాక్‌మార్కెటీర్స్‌ను ఉగాది సందర్భంగా వదిలి వేస్తున్నారు. వీరు అంత పెద్ద తప్పిదమ్ములుగాదు గనుక అలాగే వీరికికూడ తిరిగి ఉద్యోగం ఇచ్చే ప్రకటన చేయండి. ఎల్లుండి మార్చ్ టు అసెంబ్లి యున్నది. కాబట్టి అంతవరకు ఉండకుండా ప్రకటన చేస్తారా?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :—వారిని రియిన్‌స్టేట్ చేయాలని ప్రభుత్వానికి అప్లికేషన్ యిచ్చారా. వారి స్టేటస్ చాలా ప్రముఖంగా పెరిగి పోయింది. వారు తిరిగి ఎన్.జి.ఓ. గా వర్క్ చేయడానికి యిష్టపడతారా? వారు రీఇన్‌స్టేట్ చేయమని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొంటారా?

Sri A. Sriramulu :—There is a resolution of the Association. Because Sri Ayyapu Reddy is raising a point which is not relevant, I have to tell him. The status does not count.

Mr. Speaker :—Sri Ayyapu Reddy wants to know whether Rama Krishna Rao has requested the Government to reinstate him. Let the Chief Minister answer that.

Sri A. Sriramulu :—I am just telling this in order to help the Chief Minister. There is a resolution of the Association and it has been sent to him.

శ్రీ జె. వెంగళరావు:—రామకృష్ణరావుగారి నుంచి వ్యక్తిగతంగా గవర్నమెంట్‌కు అప్లికేషన్ రాలేదు.

Sri A. Sriramulu :—As I said, there is a resolution of the Association and it has been sent. చీఫ్ మినిష్టర్‌గారు ప్రస్తుతానికి అలాంటి ఆలోచనలేదు అంటున్నారు. ఏప్రిల్‌లో అయినా అలాంటి ఆలోచన ఉంటుందా? ఇతర రాష్ట్రాలలో జరుపుతున్నటువంటిది యిక్కడ జరిపించాల్సి ఉంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—జరిపితే తయారుగా ఉన్నాము.

శ్రీ వంక సత్యనారాయణ (పెనుగొండ) :—పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం మాదిరిగా యున్నది. బ్లాక్‌మార్కెటీర్స్‌ను విడుదల చేస్తున్నారు. జైలులో పెట్టిన ఎమ్. ఎల్. ఎ. లను వదిలి వెడుతున్నారు. వారందరికి సీట్స్ ఇచ్చారు. ఒక అట్మాస్‌ఫియర్ క్రియేట్ చేశారు. శాంతియుతమైన పరిస్థితి ఏర్పడింది. దీనిని కంటిన్యూ చేయడం కోసం వారిమీద బాన్ తీసివేసి వారిని రియిన్‌స్టేట్ చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ప్రస్తుతానికి లేదు అన్నాను. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—16 వ తారీఖు పేపరులో, Chief Minister's announcement is there: persons detained under Misa to be released on the Ugadi Day. చీఫ్ మినిష్టర్‌గారు ఒక డిసిషన్ తీసుకొన్నారు. 24 మందిని బ్లాక్‌మార్కెటీర్స్, అల్టరేషన్ చేసిన వారినందరిని విడుదల చేస్తామని. persons who where detained for adulteration, black-marketing, hoarding of foodgrains etc. this really, I must say, is a 'shame' on the part of the Government. ఆ విధంగా యున్నప్పుడు వీరు దొంగతనం చేయలేదు. రైట్స్ గురించి ఫైట్ చేశారు. అటువంటప్పుడు వారిని తీసుకోడానికి అవకాశం లేదంటున్నారు. ఈ సమయం కాకపోతే స్పెసిఫిక్ టైమ్ చెప్పండి. రెండు నెలలో, మూడు నెలలో ఎప్పుడు తీసుకుంటారో స్పెసిఫిక్ టైమ్ చెప్పండి.

(జవాబు లేదు)

11-10 శ్రీ పి. వి. కె. రావు (కాకినాడ) :—ముఖ్యమంత్రిగారు కొంచెం బెదిరించారు, దాని తాత్పర్యం వారియెడల కఠతో ఉన్నారా? 'ఇప్పుడు ఆలోచనలో లేదు' అన్నారు. ఎప్పటికి ఆలోచన పుడుతుందో చెప్పగలరా?

శ్రీ జె. వెంగళరావు :—నేను బెదిరించలేదు. బెదిరిస్తే తయారుగా వున్నామని చెప్పాను.

శ్రీ డి. వెంకటేశం :—ప్రత్యేకాంధ్రోద్యమంలోని మొత్తం కేసులన్నీ ఉపసంహరించారా; ఇంకా వున్నాయా?

మిస్టర్ స్పీకర్ :—అది వేరే ప్రశ్న.

### AGE LIMIT FOR RECRUITMENT

451—

* 3451-V-Q.— Sri A. Sreeramulu :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that maximum age limit for seeking appointment in Government service has been fixed at 28 years ; and

(b) if so, whether the Government will consider to issue orders to the effect that the maximum age limit of 28 years be reckoned as on the date of registration for employment in the employment exchanges in the State ?

Sri J. Vengal Rao :—(a) Yes, Sir. This is only in respect of non-gazetted posts for which age limits were 25 and more but less than 28 years prior to April, 1969.

(b) No, Sir.

Sri A. Sriramulu:-Year after year, the number of educated unemployed is bloating. After registering in the Employment Exchanges they are asked to wait for 6 to 8 years for placement. Most of them have become over aged. May I know whether the Government would have a realistic view of the extraordinary situation now prevailing in the State and try to either change the date for the purposes of 25 years or increase for employing them in the Government Service?

శ్రీ జె. వెంగళరావు :—డేట్ ఆఫ్ రిజిష్ట్రేషన్ కాకుండా, కొన్ని సంవత్సరాలలో రిక్రూట్‌మెంటు గనుక ఆలస్యం అయితే-రిలాక్సు చేయవచ్చునని కాబినెట్ ఒక డెసిషన్ తీసుకున్నది. కొన్ని సందర్భాలలో ఆ విధంగా రిలాక్సు చేయడం జరిగింది.

శ్రీ ఎ. శ్రీరాములు:—ఆ కాబినెట్ డెసిషన్‌ను ఒక ఆర్డర్ రూపంలో యిస్తే బాగుంటుంది; వేలాదిమంది యువకులు ఫ్రస్ట్రేట్ అవుతున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—రూల్‌లో వుంది.

శ్రీ పల్లవరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఉపాధ్యాయులకు, 55 సం.లో ఎప్పుడయినా ఉద్యోగములో చేరడానికి అవకాశం ఉంది. ఇతర ఉద్యోగాలకు సంబంధించి మాత్రం ఆ అవకాశం లేదు. అలాగు, 30 సం.లు అయినా, 40 సం.లు అయినా ఉద్యోగాలు దొరకని యీ పరిస్థితిలో, వయఃపరిమితి తీసివేసి, 55 సం.లలో ఎవరికయినా, ఏ ఉద్యోగానికయినా ఎటువంటి ఇబ్బంది లేని విధంగా నిర్ణయించడానికి పునరాలోచన చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—ఉపాధ్యాయులకు సంబంధించి కూడా ప్రైవేటు పాఠశాలలో వుందిగాని, గవర్నమెంటు స్కూల్సులో రిక్రూట్‌మెంటుకు ఆ అవకాశం లేదు.

శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—సమితులు, జిల్లా పరిషత్తులలో వుంది.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు, వయస్సు ఎక్కువ కావడమనేదానికి వారేమీ పాపం చేయలేదు; ఎన్ని సంవత్సరాలయినా ఉద్యోగాలు రావి పరిస్థితి నేడు వున్నది; తహతహలాడిపోతున్నారు. ముఖ్యమంత్రిగారు ఆ ఏజ్ లిమిట్‌ను ఎక్స్టెండ్ చేయడానికి రూలు వుంది అంటున్నారు, ఆ రూలు కాపీ మాకు అంద జేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు:—టేబిల్ పై పెట్టిస్తాను, అభ్యంతరం లేదు.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు: —బాక్‌వర్డ్ క్లాసెస్, షెడ్యూల్డుకాస్టులకు సంబంధించి యింకా అయిదు సంవత్సరాలు గతంలో వారికి ఎక్కువ వుంది. అది ఇంకా కంటిన్యూ అవుతున్నదా; అలాగే గెజెటెడ్ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంటుకు కూడా అది అప్లయ్ అవుతుందా ?

శ్రీ జె. వెంగళరావు :— బాక్‌వర్డు క్లాసెస్, షెడ్యూల్డు కాస్టులకు యిది వరకువున్న సదుపాయం ఇప్పుడు కూడా కంటిన్యూ అవుతుంది.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :— గెజిటెడ్ ఆఫీసర్స్ విషయం ?

శ్రీ జె. వెంగళరావు :—అవును.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—రిటైర్‌మెంటు ఏజ్ 55 అని నిశ్చ యించారు కాబట్టి, ఇప్పుడు ఉద్యోగాలు దొరకటం లేదు. కాబట్టి ఎప్పాయింట్ మెంటుకు 28 సం.లు అనేది తొలగించి యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయ త్నిస్తారా ? ఎప్పాయింట్‌మెంటుకు ఏజ్ రెస్ట్రిక్షన్ తీసివేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రిజిస్టర్ చేసుకున్న వారికి కొన్ని సందర్భాలలో యిబ్బంది లేకుండా చేయడానికి, వయఃపరిమితికి సంబంధించి రిలాక్స్ చేయడానికి అవకాశం వుండేట్లుగా మంత్రివర్గ నిర్ణయం వుంది అన్నారు. అందులో డిస్క్రిమి నేషన్‌కు స్కోప్ లేకుండా, 28 సంవత్సరాలు దాటిన వారి కందరికీ జనరల్‌గా ఎప్లయ్ అయ్యేట్లుగా చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—అది ఆలోచిస్తాం.

EVALUATION OF RECRUITMENT SYSTEM OF P.S.C.

432—

*3904-Q.—Sri M. Narayan Reddy (Bhodhan) :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the State Public Service Commission has undertaken any study to evaluate the system of P.S.C. recruitment through competitive examinations ;

(b if so, the details thereof ;

(c) whether there is any organization in the PSC to review the methods of recruitment followed by the P.S C. for recruitment to various classes of State services ; and

(d) whether there is any proposal under consideration of the P.S.C. for making changes in the scheme of examination and methods of recruitment in the context of national development and reconstruction ?

Sri J. Vengal Rao :—(a) No, Sir.

(b) Does not arise.

(c) No, Sir.

(d) No, Sir.

Sri M. Narayana Reddy :—Sir, since few years there has not been much recruitment or any examinations conducted by the Public Service Commission, the reason being that the Government on the one hand, imposed a general ban on the recruitment into Government service but at the same time temporary appointments not exceeding three months were made every year at lower levels in all the Departments running into several thousands. After the lapse of three years, these appointments have been continued from year to year indefinitely. This resulted in the avoidance of the Public Service Commission in the matter of recruitment. The latest report of the Public Service Commission mentioned all these aspects. In view of this, I would request the Hon'ble Chief Minister to go into this aspect as to why thousands of posts are being filled on the plea of temporary appointments and continue from year to year for several years, even at the gazetted level-in Marketing and other Departments and thereby avoiding Public Service Commission and to see that such appintments are not made in future by the Officers at the lower level and also appointments that we refer to the Public Service Commission for recruitment.

శ్రీ జె. వెంగళరావు :—తమకు తెలుసు, దీనిలో కొన్ని యిబ్బందులు వున్నాయి. బాక్‌వర్డ్ క్లాసెస్-జి. ఒ. యివ్వడం, అది స్ట్రైక్ డౌన్ కావడం; తరువాత ముల్కీ రూల్సు, అది స్ట్రైక్ డౌన్ కావడం; తరువాత సిక్స్‌పాయింట్ ఫార్ములా వచ్చింది. ఇప్పుడిది ఫైనలైజ్ అయిన తరువాత, ఒక రెగ్యులర్ ప్రొసీజర్ అవుతుంది. అంతవరకు యిబ్బంది వున్న మాట నిజమే.

Sri C V. K. Rao :—I put it to the Chief Minister that this is a system of recruitment by the Public Service Commission which is out-dated one. It is an old British system which is continuing still, Sir. Would he consider that in view of the present circumstances, at least, apart from the static attitude he takes, that necessary changes be made in the system of recruitment?

శ్రీ జె. వెంగళరావు :—రావుగారు చెప్పిన మాటలు నేను చెప్పలేదు. అయినా అన్నారు ఆ మాటలు.

## FIVE DAY WEEK

453—

* 3516 Q.—Sri M. Nagi Reddy (Gurazala) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Union Government has advised the State Government to consider about 'Five-day week to conserve energy; and

(b) if so, the decision of the State Government ?

Sri J. Vengal Rao :—(a) The answer is in the negative.

(b) Does not arise.

## STATUTORY RATIONING

454—

*3265 Q.—Sri V. Sri Krishna :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have decided to introduce statutory rationing in the twin-cities & Visakhapatnam and Vijayawada towns and informal rationing in the other major towns ;

(b) if so, whether the Government would open cheap grain depots in all the panchayat areas ;

(c) whether the Government propose to have adequate stock to meet the full requirements of the population in these areas ; and

(d) if so, what is the quantum of rice required for this purpose ?

Sri Ch. Subbarayudu (Deputising the Chief Minister) :—(a) No, Sir. The entire State is covered only by informal distribution of Foodgrains through Fair Price Shops.

(b) There is no question of opening cheap grain depots in all Panchayat areas but Fair Price Shops have been opened in Urban and rural areas depending on the local situation and the population. Rice, wheat, wheat products and Sugar are being distributed through these shops at the rates fixed by Government.

(c) The rice procured through the Food Corporation of India is being released by the Commissioner of Civil Supplies after assessing the requirements of various districts.

(d) Since statutory rationing has not been introduced, the question of releasing a particular quantity of Rice does not arise.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇటీవల 13,500 చీప్ గ్రెయిన్ షాప్స్ ఓపెన్
3-20 చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లుగా పత్రికలలో వచ్చింది. వాటికి ఎంత కావాలని —రిక్వయిర్‌మెంట్—అంచనా వేశారు ?

శ్రీ జె. వెంగళరావు :—17 వేల టన్నులు నెలకు రిలీజ్ చేయాలని, 13 వేల షాప్స్ పెట్టాలని తెలుస్తుగా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. 'వైజాగ్'

హైదరాబాదు ఇటువంటి ఇండస్ట్రియల్ ఏరియాస్‌లో ఎక్కువగా ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడున్న ధరలను కంట్రోలు చేయాలని.

శ్రీ వి. శ్రీకృష్ణ:- ఈ 13,500 డిపోలు అర్బన్ ఏరియాస్‌లో ఉన్నాయా లేక రూరల్ ఏరియాస్‌లో వున్నవి కూడా కలిపేనా ?

శ్రీ జె. వెంగళరావు:—ఎక్కడ అవసరమైతే అక్కడ ఓపెన్ చేయమని కలెక్టర్స్‌కు అధికారం ఇచ్చాము. ఇదివరకు విశాఖపట్టణానికి 2,500 టన్నులు యిస్తుండేవారు. ఈ నెల నుంచి దానిని 8,500 టన్నులకు పెంచటం జరిగింది. అనంతపురం, కడప, శ్రీకాకుళం, ఆదిలాబాదు—ఇటువంటి జిల్లాలకు కూడా ఎక్కడ అవసరమైతే అక్కడ డిపోలు తెరవడానికి కలెక్టర్సుకు అధికారం ఇవ్వడం జరిగింది. ఇండస్ట్రియల్ ఏరియాస్‌లోనూ, ప్రాజెక్టు ప్రాంతాలలోనూ అవసరమైతే ఓపెన్ చేస్తారు.

శ్రీ వి. సాంబశివరాజు (గజపతినగరం):- విశాఖపట్టణం జిల్లాకు 5 వేల టన్నులు యిస్తూ —ప్రతి గ్రామానికి కూడా బియ్యం సప్లయి చేయడానికి కొత్త డిపోలు పెట్టేటట్లు ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—అక్కడ కలెక్టరు గారే 3,500 టన్నులు కావాలన్నారు. వారు అడిగినంతవరకూ యిచ్చాము. ఇంకా అవసరమైతే ఎక్కువ చేయడానికి ప్రభుత్వం దగ్గర కావలసినంత స్టాకు ఉన్నది. ఇబ్బంది లేదు. ఇప్పుడు పెరుగుతున్న ధరలను కంట్రోలు చేయాలంటే ఫెయిర్ ప్రైస్ షాపులు పెట్టి అమ్మించడమేనని ప్రభుత్వ అభిప్రాయం. అందువల్ల యీ నిర్ణయం తీసుకున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం):—మొన్న బడ్జెటు ప్రసంగంలో 13,820 చౌకధరల దుకాణాలు పెడుతున్నాము అన్నారు. అన్ని దుకాణాలకూ సరిపడు వంత నిలవ ప్రభుత్వం దగ్గర ఉన్నదా ? చౌక ధరల దుకాణాలు పెట్టిన తరువాత బియ్యం తక్కువ ధరలకు సప్లయి చేస్తారా ?

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు:—ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):—ముఖ్యమంత్రిగారు చెబుతున్న 14 వేల దుకాణాలు యిదివరకు వున్న 13,500 దుకాణాలకు అదనమా ? తరువాత నెలకు 17 వేల టన్నులు పంపుతాము అంటున్నారు. ఇదివరకు 13 వేల టన్నులు మాత్రమే రిలీజు చేస్తున్నాము అంటున్నారు. ఈ నెల 17 వేల టన్నులు ఇదివరకు ఉన్న దుకాణాలకూ, యిప్పుడు పెంచిన దుకాణాలకూ కలిపా లేక యిప్పుడు ప్రత్యేకంగా ఓపెన్ చేస్తున్న వాటికోసమా ?

శ్రీ జె. వెంగళరావు:—ఇదివరకు వున్నవి 11,886 దుకాణాలు. ఇప్పుడు యిదివరకువున్న వాటితో కలిపి 14,016 దుకాణాలు—ఇదివరకు వున్న వాటికంటే సుమారు మూడు వేలు ఎక్కువ.

3—2

శ్రీ సి. వి. కె. రావు :—ఫెయిర్ ప్రైస్ షాప్స్ విషయంలో ముఖ్యమంత్రి గారు కాకినాడ వచ్చినప్పుడు కూడా నేను చెప్పాను. అవి ఫెయిర్‌గా ఉండడం లేదు. వాటిలో కరప్షన్ చాలా జాస్తిగా వున్నది. బియ్యం కూడా దొరకడం లేదు. వాటిలో జరుగుతున్న అవినీతిని గురించి విజిలెన్సు సెల్‌కు సమాచారం ఇచ్చి చర్య తీసుకొంటారా ?

శ్రీ జె. వెంగళరావు :—తప్పుచేసినచోట తప్పకుండా చర్య తీసుకుంటాం. ఇదివరకు ఇచ్చిన స్టాకు సరిపడా లేదని దానిని ఎక్కువ చేయడం జరిగింది.

శ్రీ సి. దాస్ (సత్యవీడు) :—సత్యవీడు, పుత్తూరు, కాళహస్తి తాలూకాలు కరువు కాటకాలుండే ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించింది. కాబట్టి అక్కడ రేషను దుకాణాలు పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ జె. వెంగళరావు :—చిత్తూరు జిల్లాలో 428 ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—ధరలు పెరిగిపోతున్నాయని, వాటిని తగ్గించడానికి ప్రభుత్వమే బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 13 వేల టన్నులుండే దానిని 17 వేల టన్నులకు పెంచారు. ప్రభుత్వం తీసుకున్న పాలసీ ధరలను పెంచడానికి ఉపయోగిస్తుందా లేక సక్రమంగా బియ్యం సరఫరా చేయడానికి ఉపయోగిస్తుందా ? ముఖ్యమంత్రి గారు కానీ ఆహార శాఖను చూస్తున్న మంత్రిగారు కానీ ఇక్కడ చెబుతారు కానీ అక్కడ సక్రమంగా అమలు జరగదు. ధరలను మరింతగా పెంచడానికి, ప్రజల ఆకలి మంటలను ఎక్కువ చేయడానికి ఉపయోగపడే నిర్ణయం ఇది. ప్రభుత్వం ఇప్పటికైనా పట్టణాలలో రేషనింగు పద్ధతి పెట్టి ధరలను అదుపు చేయటానికి పూనుకోవడం మంచిదే. లేకపోతే ఆకలిమంటలతో, ఆకలిచావులతో ప్రజలు బాధపడతారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు, ఆహారమంత్రిగారూ ఆలోచిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—సన్యాసిరావు గారు చెబుతున్నట్లుగా ధరలు తగ్గించాలనే ఉద్దేశంతోనే చేస్తున్నాం. ఆహార లోపంవల్ల ప్రజలు చనిపోయే పరిస్థితులు భగవంతుని దయవల్ల మన రాష్ట్రంలో లేదని నేను మనవి చేస్తున్నాను. ధరలు తగ్గడానికి రేషనింగు పెట్టే ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ పి. సన్యాసిరావు :—పదిమంది వున్న కుటుంబానికీ, ఒక్కరున్న కుటుంబానికీ కూడా నెలకు పది కిలోల బియ్యం ఇస్తున్నారు. పంపిణీ విధానం ఇట్లా వుంటే ప్రజలు బాధపడరా, ధరలు పెరగవా ? కుటుంబాన్నిబట్టి బియ్యం యివ్వ దలచుకున్నారా లేదా ?

శ్రీ జె. వెంగళరావు :—అక్కడి పరిస్థితులనుబట్టి బియ్యం సప్లయి చేయడానికి కలెక్టర్లుకు అధికారాలిచ్చాము. హైదరాబాదు సిటీలో రెస్ట్రిక్షను పెట్టాము కాని జిల్లాలలో ఆ రెస్ట్రిక్షన్సు లేవు.

శ్రీ వి. సత్యనారాయణ :—వేలకొలది చౌక డిపోలు ఉన్నాయని చెప్తున్నారు. ఇవి కేవలం పట్టణాలలో ఉన్నాయి తప్ప-గ్రామాల్లో [illegible]

గ్రామాలలో బియ్యం సప్లయి చేయడంలేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి కాబట్టి యింతకుముందు యిస్తున్న కోటా యివ్వడానికి ఆర్డర్సు పంపిస్తారా? విశాఖపట్టణానికి అదనంగా యిస్తున్నామంటున్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలనుంచి వడ్లు పంపించమని ఆర్డరు వేశారు. ఇది సాధ్యపడదు అక్కడా, ఇక్కడా కూడా మిల్లులు ఉన్నాయి కాబట్టి ఆ ఆర్డరును మార్పుచేసి బియ్యం పంపించే ఏర్పాటుచేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—వడ్లు పంపించమని ఆర్డరు వేసినది వేరు. దానికి దీనికి సంబంధంలేదు. దుకాణాలు వున్నాయి. బియ్యం లేవు అన్నారు. పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా మున్నగు జిల్లాలలోనూ, ఇటు కడప, అనంతపురం జిల్లాలలోను బియ్యం ఇవ్వడం ఆపేశారు. ఇప్పుడు ధరలు పెరుగుతున్నాయి కనుక వాటిని అదుపులో పెట్టడానికి యీ నిర్ణయం చేయడం జరిగింది. ఇప్పుడు యీ దుకాణాలకుకూడా యిస్తారు. ధరలను అదుపులో పెట్టడం జరిగింది.

శ్రీ ఎస్. వెంకటరత్నం (గుంటూరు-2) :—మిగులు జిల్లాలలో ధాన్య సేకరణచేస్తున్నారు. అటువంటప్పుడు ఆ జిల్లాలకు సరిపోయేటంత ధాన్యంవరకు ఉంచి మిగతాది ప్రభుత్వం తీసుకుంటున్నదా లేకపోతే మొత్తం ధాన్యంముందు తీసుకొని తరువాత ఆజిల్లాలకుకూడా ప్రభుత్వం ఎలాటు చేయడం జరుగుతున్నదా?

శ్రీ జె. వెంగళరావు :—మిల్లర్ల దగ్గరతీసుకోవడం-జిల్లానుబట్టి 50పర్సెంటు, 60 పర్సెంటు తీసుకొని, మిగతాదంతా వారు యిష్టంవచ్చినట్లు మొత్తం రాష్ట్రంలో అమ్ముకోడానికి స్వేచ్ఛ యియ్యడం జరిగింది.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—ముఖ్యమంత్రిగారు మిల్లర్సు సంగతి చెబుతున్నారు. మిగులు జిల్లాలలో ఆజిల్లాకు ప్రభుత్వంవారు యివ్వదలచుకున్నది మినహాయించి తతిమ్మాదే తీసుకొంటున్నారా లేక ముందు ప్రభుత్వం తీసుకొని మిగతా తరుగు జిల్లాలకు యిచ్చినట్లుగా ఆ జిల్లాలకుకూడా యివ్వడం జరుగుతున్నదా?

శ్రీ జె. వెంగళరావు :—వారి దగ్గరవున్న సరుకులోంచి 50 పర్సెంటు, 60 పర్సెంటు ఆజిల్లానుబట్టి తీసుకొంటున్నాము. మిగతాది వారిదగ్గరే ఉంటుంది. ప్రభుత్వం తీసుకోవడంలేదు.

ఒక గౌరవసభ్యుడు :—మొత్తం రాష్ట్రాన్ని ఫ్రీ జోన్ చేసినతరువాత ధాన్యమంతా యితర జిల్లాలకు వెళ్లిపోతున్నదికదా?

శ్రీ జె. వెంగళరావు :—వాటికూడా యిష్టంవచ్చినట్లుగా [illegible] లేదు. రైస్‌మూవ్‌మెంటుమీద కంట్రోలు ఉన్నది. [illegible] ధాన్యం యిచ్చిన తర్వాత కలెక్టర్సు పర్మిట్సుమీద [illegible] యితర జిల్లాలకు [illegible] వెళ్లే అధికారం ఉన్నది. రాష్ట్రంలో అన్ని జిల్లాలకుకూడా [illegible] పర్మిట్సు [illegible].

శ్రీ ఎస్. వెంకటరత్నం :— జిల్లాల వారీగా ఫెయిర్ ప్రైస్ షాపులసంఖ్య నిర్ణయం చేశారా ? ఏ జిల్లాకు ఎంతెంత యిచ్చారు ?

శ్రీ జె. వెంగళరావు :— వారికి సంఖ్యకావాలంటే టేబిల్ మీద పెట్టిస్తాను. కాని మిగులు జిల్లాలైతే తక్కువ షాపులు, మిగులు జిల్లాలు కాకపోతే ఎక్కువ షాపులు యివ్వడం జరిగింది.

3-30 శ్రీ ఎన్. వెంకటయ్య (కొడంగల్) :— లారీ ట్రాన్స్‌పోర్టు ధరలు పెరిగిన తరువాత ఎఫ్. సి. ఐ. వారు సరిగా సప్లయి చేయలేకపోతున్నారు. చక్కెర, బియ్యం వంటివి ప్రజలకు అందడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు మాసాలుగా చక్కెర పంచలేదు. డైరక్టరుగారిని అడిగితే లారీ ట్రాన్స్‌పోర్టు సరిగా లేదన్నారు. మూడు రోజులలో ఉగాది పండుగ వస్తున్నది. ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— చవక దుకాణాల గురించిన ప్రశ్న ఇది. చక్కెరకు సంబంధించి కాదు.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నలో చక్కెర కూడా ఉంది.

శ్రీ డి. వెంకటేశం :— మన రాష్ట్రంలో గింజల కొరత లేదన్నారు. బెల్టు ఏరియాలలో హైదరాబాదులో కంటె ఎక్కువ ధర ఉంది. అక్కడ స్టాట్యుటరీ రేషనింగు పెట్టే ప్రతిపాదన ఏమైనా ఉందా ? కనీసం ఇన్‌ఫార్మల్ రేషనింగ్ ఐనా పెడతారా ?

శ్రీ జె. వెంగళరావు :— స్టాట్యుటరీ రేషనింగ్ కాని ఇన్‌ఫార్మల్ రేషనింగ్ కాని పెట్టే ప్రశ్న లేదు. చవక దుకాణాలు పెడతాము.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— రెండున్నర ఎకరాల భూమి ఉన్న రైతులనుంచి కంపల్సరీగా లెవీ ధాన్యం పుచ్చుకుంటున్నారు. వారి కుటుంబంలో ఎంతమంది ఉంటున్నారనేది లెక్కలోనికి తీసుకోడం లేదు. ఏ మాత్రం మిగులు ఉన్నా లెవీ ద్వారా తీసుకుంటున్నారు. అటువంటప్పుడు గ్రామాలలో ఉన్న పేదవారికై ప్రతి పంచాయతీలోను కంపల్సరీగా చవక దుకాణం ఎందుకు ఏర్పాటు చేయలేదు ?

శ్రీ జె. వెంగళరావు :— భూమిని బట్టి లెవీ ఉంటుంది. శ్రీకాకుళం జిల్లాలో చవక దుకాణాలకై 600 టన్నుల బియ్యం ఇచ్చారు.

శ్రీ రజబ్ అలీ (ఖమ్మం) :— చవక దుకాణాల సంఖ్య పెరిగినట్లు చెప్పారు. ప్రాపర్‌గా పంపిణీ జరగడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :— సక్రమంగా పంపిణీ జరిగేట్లు జిల్లా కలెక్టరు ఇతరులు చూస్తున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— దుకాణాలు పెంచినందుకు సంతోషం. అన్ని దుకాణాలలోను పంపిణీ సరిగా జరగడం లేదు. ఇవ్వలేకపోతున్నారు. ప్రజలకు అందాలి కదా. అందుకు ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ జె. వెంగళరావు :— హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలలో చవక దుకాణాలే కాకుండా 45 సూపర్ బజారు దుకాణాలలో కూడా ఇస్తున్నారు. 6 వేల టన్నులుండేది ఇప్పుడు 7,200 టన్నులకు పెంచాం కూడా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నేను చెప్పేది సక్రమంగా పంపిణీ జరగడం లేదని. ఏది కావాలన్నా లేదంటున్నారు. అందుకు ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ జె. వెంగళరావు :— హైదరాబాదు, సికిందరాబాదు పట్టణాలలో ఈశ్వరీబాయిగారు చెప్పినట్లు కంప్లయింట్సు వస్తే ఆ దుకాణాలను క్లోజ్ చేసి సూపర్ బజారులకు ఇస్తారు. ఇక్కడ రూ. 400 లు లోపు ఆదాయం వచ్చేవారికే బియ్యం సప్లయి చేస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :— బడ్జెటు ఉపన్యాసంలో 18,220 చవక దుకాణాలు పెట్టడానికి కలెక్టర్లకు అధికారం ఇచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు 16 వేలు అంటున్నారు. ఈ మూడు వేలు ఎప్పుడు పెరిగాయి? సప్లయి చేసే క్వాలిటీ కూడా సరిగా లేదు. వాటిపై అజమాయిషీ చేయడానికి వినియోగదారులతో కూడిన కమిటీలను వేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— బడ్జెటు ఉపన్యాసంలో వారు చెప్పినట్లు ఉన్న మాట నిజమే. నిన్ననే నిర్ణయం తీసుకున్నాం. వారు చెప్పిన కమిటీల విషయం ఆలోచిస్తున్నాం.

శ్రీ డి. వెంకటేశం :— బెల్ట్ ఏరియాలలో రేషనింగ్ పెట్టడం లేదు. చవక దుకాణాలు పెడతాం అన్నారు. అక్కడ 8 మాసాలుగా ఎటువంటి సప్లయిలు రావడం లేదు. ధరలు పెరుగుతున్న దృష్ట్యా బెల్ట్ ఏరియాలలో రేషనింగ్ పెడతారా?

శ్రీ జె. వెంగళరావు :— ఇందాక చెప్పాను. రెండు మూడు మాసాలుగా చిత్తూరు జిల్లాలో చవక దుకాణాల ద్వారా బియ్యం సప్లయి చేస్తున్నారు. దానివల్ల ధర కంట్రోలు అవుతుంది.

## Demand for Levy Paddy

455—

*3231 Q.—Sri Ch. Parasurama Naidu :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have issued notices to ryots for supply of levy paddy;

(b) whether the notices are issued to even those owning 5 acres and less; and

(c) whether the demand takes into account of the dependent members of the family of the ryots and also the acreage owned?

Sri Ch. Subbarayudu :—(a) Yes, Government have decided to implement the producers levy for the crop year 1973-74, and [illegible]ingly the Collectors issued notices to the ryots for [illegible] paddy.

(b) According to the slab prescribed by Government producers who cultivate less than 2 1/2 acres of land whether on their own land or on leased land are exempted from the producers levy Scheme Farmers who have got 2 1/2 acres or more have to fulfil their levy paddy according to the rates prescribed by the Government.

(c) The demand under producers levy scheme is not based on family structure of farmers. It is based on the acreages of a farmer on his own land or of leased land.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :— రెండున్నర ఎకరాలున్న రైతు నుంచి లెవీ వసూలు చేస్తున్నారు. అతనికి ఉండే కుటుంబ బాధ్యతలను లెక్కలోనికి తీసుకోడం లేదు. వారి కుటుంబ బాధ్యతలను దృష్టిలోనికి తీసుకోకుండా అందరికి ఫ్లాట్ రేటు వేయడం దురన్యాయం. దీనిని గురించి ప్రభుత్వం పునరాలోచిస్తారా ?

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :— రెండున్నర ఎకరాలున్న వారు ఒక క్వింటాలు ఇస్తారు. పెద్ద ఎక్కువ కాదు. ఇది ఫామిలీ మెంబర్సు బట్టి ఇచ్చేది కాదు.

శ్రీ బి. వెంకటరెడ్డి (నంద్యాల) :— లెవీ ఇచ్చిన రైతుల నుంచి కూడా ఉద్యోగులు అదనంగా ధాన్యాన్ని వసూలు చేస్తున్నారు. అటువంటి రైతులను ఎగ్జెంప్టు చేస్తారా ?

*శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :— లెవీ ఇచ్చిన తరువాత ఆక్షేపణ ఏమి ఉండదు. స్పెసిఫిక్ కేసులు చెబితే చర్య తీసుకుంటాము.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటు వంటివే జరిగితే కలెక్టరు ఆఫీసు వద్ద గల్లంతు జరిగిన సంగతి ప్రభుత్వానికి తెలియదా ? లెవీ ఇచ్చిన రైతులనుంచి కూడా ప్రొక్యూర్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చారా ? లెవీ ఇచ్చి మిగతాది మీ ఇష్టం వచ్చినట్లు అమ్ముకోవచ్చునని రైతులకు చెప్పాం కదా. ఆ మాటను నిలుపుకోవలసి ఉందా, లేదా ?

శ్రీ సి హెచ్. సుబ్బారాయుడు :— నాకు తెలిసినంతవరకు, లెవీ ఇస్తే వేరే అంతాలేవీ లేవు. కొన్ని చోట్ల మిల్లర్లు రైతాంగం వద్ద నిలువలు చేసిన ధాన్యాన్ని స్వాధీనం చేసుకోడానికి అక్కడక్కడ ప్రయత్నాలు జరిగాయని నాకు వార్త వచ్చింది. అంతకుమించి లెవీ ఇచ్చిన తరువాత ఆక్షేపణ ఏమీ లేదు.

శ్రీ [illegible] :— మంత్రిగారితో ఇదే చేసి, తమరు కొంచెం అదుపులో పెట్టాలి. లెవీ విషయం వచ్చేసరికి అంచగొండి ఉద్యోగులను వారు బలపరుస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో అనేక చోట్ల 10—15 ఎకరాలు ఉన్న రైతులనుంచి కూడా లెవీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఇచ్చిన తరువాత [illegible] ఘటనలు అనేకం జరిగాయి. ఈ మధ్య పశ్చిమ గోదావరి జిల్లాలో ఎంతమంది రైతుల గాదెలకు [illegible] వేసారు, ఎన్ని, మరల, [illegible]

అనేది ఎంక్వైరీ చేయిస్తారా? నేను ప్రశ్న చేస్తాను. అక్రమంగా కొంత ప్రభుత్వ అధికారాన్ని వినియోగించుకొని రైతులను ప్రభుత్వ అధికారులు వేధించిన ఘటనలున్నాయి.

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—ఘటనలు ఒకటి రెండు ఉండవచ్చును. గౌరవ సభ్యులు ఆ ఫోర్జరీ నాకు ఇస్తే ఎంక్వైరీ చేయించి వాళ్ళ మీద వారిపై చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను. పేర్లు కూడా ఇవ్వండి.

శ్రీ కె. రామనాథం:— అధ్యక్షా! మంత్రిగారిని ప్రభుత్వ పాలసీ ఏమిటో చెప్పమనండి 8-40

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు:— ప్రొడ్యూసరు లెవీ యిచ్చిన రైతాంగం అమ్ముకోవచ్చు, ఆక్షేపణ లేదు.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్):— అధ్యక్షా! 5 ఎకరాల పొలము ఉన్న రైతు కొల్లాపురం తాలూకాలో నారాయణపేట గ్రామంలో 60 క్వింటాళ్ళు ధాన్యం గిర్దావరు వెళ్ళి జప్తుచేశారు. 2 నెలల నుంచి పైరవి జరుగుతున్నప్పటికి ఏమీ కాలేదు. దీనివెనుక ఉద్దేశ్యం ఏమిటంటే వారు రూపాయలు లంచం యివ్వని కారణంచేత అట్లా లెవీ చెల్లించిన రైతుల వద్ద మళ్ళా వసూలు చేస్తున్నారు. లెవీ చెల్లించిన రైతులు మళ్ళా చెల్లించవలసిన అవసరం లేదని కఠినమైన ఆర్డర్లు పత్రికల ద్వారా ప్రకటన చేస్తారా?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు:—వారు చెప్పినది విచారిస్తాము. పత్రికల ద్వారా చెప్పాము. ఇప్పుడు చెబుతున్నాం రేపు కూడా చెబుతాము. ప్రొడ్యూసరు లెవీ యిచ్చిన తరువాత రైతు స్వేచ్ఛగా అమ్ముకోడానికి అవకాశం ఉంది.

శ్రీ ఎ. హనుమంతరావు (కొవ్వూరు) — పెనుగొండలో కాశీ విశ్వనాథం అనే రైతు నుంచి లెవీ యిచ్చినప్పటికీ మళ్ళీ ప్రొక్యూర్ చేశారు. దాని విషయం పరిశీలిస్తారా?

[ జవాబు లేదు ]

శ్రీ డి. వెంకటేశం:— ప్రొడ్యూసరు లెవీ, మిల్లర్స్ లెవీ పెట్టారు. అది కాకుండా హల్లర్స్ కూలికి వచ్చినవారు వారిదగ్గర నుంచి కూడా వసూలు చేస్తున్నారు. అలా కాకుండా హల్లర్సును మినహాయించే ప్రపోజలు ఉందా?

శ్రీ సిహెచ్. సుబ్బారాయుడు :—మిల్లరు లెవీ అనేటటువంటిది అందరికీ అన్వయిస్తుంది. హల్లర్సును పెట్టుకొని మిల్లరు లెవీ నుండి తప్పించుకోవాలని ప్రయత్నాలు విపరీతంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో హల్లర్సు సంఖ్య ఎక్కువగా ఉంది. కొంత పరిమితివరకు హల్లర్సుకు మినహాయింపు రెస్ట్రిక్షన్సు ఉన్నవి. వాటిని దాటి చేస్తే చర్య తీసుకోవచ్చు.

శ్రీ డి. వెంకటేశం:— హల్లర్సు కేవలం కూలికి చేస్తున్నారు కనుక ఎగ్జెంప్షను యివ్వాలి.

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు:— ప్రొడ్యూసరు ఆయన సొంతంగా వాడు కొనకపోతే హాల్లర్సు చేత చేయించినప్పుడు అటువంటప్పుడు హాల్లర్సుకి కొంతవరకు మినహాయింపు ఉంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి:— మార్జినలు ఫార్మరు యొక్క బేసిక్ నీడ్సును దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి చాలవరకు రాయలసీమలో రెండు మూడు ఎకరాల తరి ఉండేవారు కుష్కీ పొలం ఏమీఉండని పరిస్థితులలో రెండు మూడు సంవత్సరాల వరకు నిలవ ఉంచుకోవడం అవసరం ఉంటుంది. అందుచేత మార్జినల్ ఫార్మర్సును ఎగ్జెంప్టు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు:— మనకు రెండున్నర ఎకరాల లోపు ఉండేవారికి ఎగ్జెంప్షను ఉంది. యివ్వడంలో కూడా ఎకరానికి ఒక క్వింటాలు చొప్పున 5 ఎకరాలు పైబడిన వారికి ఈ విధముగా స్లాబ్ నిర్ణయం జరిగింది.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు:— రెండున్నర ఎకరాలు కానీయండి అయిదు ఎకరాలు కానీయండి కుటుంబ అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా చేతిలో ఉన్నదానిని లాక్కునే అధికారం మోరల్‌గా ఎక్కడ ఉంది. రేషనల్‌గా చూడాలి. అర్బిట్రరీగా కాకుండా కుటుంబ అవసరాలను చూసి మిగిలిన తరువాత మాత్రమే యాక్సెప్టు చేసే మోరల్ రెస్పాన్సిబిలిటీ ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను.

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు:— ఫ్యామిలీ మెంబర్సు ఎంతమంది ఉన్నారు అనేది మరొక సెన్సస్ కండక్టు చేయవలసివస్తుంది. ఎకరానికి ఒక క్వింటాల్సు మాత్రమే యిమ్మంటే అది కూడా కష్టం అంటే ఏమి చేయాలి? బీద వారికి యివ్వడం కోసం ఉన్నవారు కాస్త త్యాగం చేయాలి.

శ్రీ సి.హెచ్. పరశురాం నాయుడు:— అయిదు ఎకరాలలో 30 క్వింటాలు పండినది లేదు. దానిలో 10-15 క్వింటాల్సు యివ్వమని అడుగుతున్నారు. కుటుంబం బేసిక్ నీడ్సు చూసి మిగిలితేనే తీసుకునేటట్లు యినస్ట్రక్షను యిస్తారా ?

(జవాబులేదు)

(Several members rose to ask supplementaries)

**Mr. Speaker:**—I have allowed so much time for this Question. I am now going to the next question.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఒక యున్ఫార్మేషను: ప్రొడ్యూసరు లెవీ అని ఒక సిస్టం పెట్టారు. నోటీసు యిచ్చారు. మొత్తం ఎంత క్వాంటం వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ?

**Sri A. Sreeramulu:**—Please allow 2 hours discussion on food distribution system.

మిస్టర్ స్పీకర్ :— బడ్జెటు డిస్కషను వస్తుంది, అది అయిన తరువాత చూద్దాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఎకరానికి ఒక క్వింటలు అమ్మోనియా యిచ్చి ప్రొక్యూరు చేస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :— న్యాయం మాకు కూడా తెలుసును. ఇవ్వవలసిన వారిదగ్గరనుంచి ధాన్యం సేకరించకుండా వీరవారికి యివ్వాలంటే ఎక్కడనుంచి తెచ్చి యివ్వగలము ?

శ్రీ వంకా సత్యనారాయణ :— మెన్యూర్సు యిమ్మంటున్నాం.

శ్రీ జె. వెంగళరావు :— వచ్చినంతవరకు సక్రమంగా కంట్రోలు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం, సక్రమంగా అమలుజరుపుతాము.

### CIVIL SUPPLIES BOARD

456—

*3373 Q.—Sri M. Nagi Reddy:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have decided to constitute a Civil Supplies Board with Members of the State Legislature, and the Union Parliament;

(b) if so, the functions of the Board and when it will start functioning; and

(c) in case the Board has already been constituted the names of the members?

Sri Challa Subbarayudu (Deputising the Chief Minister):—(a) No, Sir. There is no such proposal with the Government.

(b) Does not arise.

(c) Does not arise.

### IMPORTED JAWAR DIVERTED TO OTHER STATES

457—

*3266 Q.—Sri V. Srikrishna:—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether our state was allotted Rs. 10 lakhs worth of Jawar during 1972-73 from the stocks supplied by a foreign country; and

(b) whether the same was diverted to other states on the ground that there was dislocation of transport due to the separatist agitation?

Sri Challa Subbarayudu (deputising the Chief Minister):—(a) No, Sir.

(b) Does not arise.

### RECOMMENDATIONS OF THE VI TH FINANCE COMMISSION FOR THE STATE RESOURCES

458—

*3450-Z. Q.—Sri C. V. K. Rao:—Will the hon. Minister for Finance be pleased to state:

(a) whether the Sixth Finance Commission has made any recommendations regarding the enhancement of the resources of the State; and

(b) if so, what are those recommendations and whether the State Governments proposals for improvement of State resources were accepted; if so what are they ?

The Finance Minister (Sri N. Ramchandra Reddy):—(a) No, Sir.

(b) Does not arise.

Sri C. V. K. Rao :—The Minister is pleased to state that 6th Finance Commission has not made any recommendation regarding enhancement of the resources of the State. I would like to know whether the Government is fully satisfied with its present resources and how is it that the Government has not put it before the 6th Finance Commission with means and measures to enhance its resources; if not what type of reasources that the Government is trying to get from the 6th Finance Commission?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—బడ్జెటులో వివరంగా మనవి చేశాను.

శ్రీ సి. వి. కె. రావు :—బడ్జెటులో చేశారు. బయట చేశారు. In the Budget Speech, the hon. Finance Minister stated that the Sixth Finance Commission has been asked that the Grants-in-aid under Art. 275 of the Constitution should not be treated as a residuary form of assistance. Has the 6th Finance Commission accepted this proposition ?

3.50 Sri N. Ramachandra Reddy :—Not fully.

Sri C. V. K. Rao :—In the Budget Speech, the hon. Finance Minister stated that the Sixth Finance Commission has been asked that the Grants-in-aid under Art. 275 of the Constitution should not be treated as a residuary form of assistance but the approach should be one of rendering assistance to backward States. Did the Sixth Finance Commission grant this kind of aid? Now if the hon. Finance Minister is not prepared to answer me, I request the Chair to postpone this question for any day.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—మనము సబ్మిట్ చేసుకొన్నది వారు కన్సిడర్ చేసి వీలు ఎంతవరకు వుంటే అంతవరకు యిచ్చారు. కాని మనము సబ్మిట్ చేసినదంతా గ్రాంట్ చేయలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—ఎంతవరకు యిచ్చారో చెప్పండి.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—ఐదవ ఆర్థిక సంఘపు తీర్పు క్రింద ఇన్‌కంటాక్స్, ఎక్సైజ్ డ్యూటీస్‌కి సంబంధించినంతవరకు రు. 347.78 కోట్లు వస్తే ఇప్పుడు ఆరవ ఆర్థిక సంఘపు తీర్పు క్రింద రు. 570.00 కోట్లు వచ్చినది. రాజ్యాంగపు 275 (1)వ సూత్రం క్రింద పన్నులు, సహాయక గ్రాంట్ల క్రింద ఐదవ ఆర్థిక సంఘపు తీర్పు క్రింద 65.01 కోట్లు వస్తే ఇప్పుడు రు. 205.96 కోట్లు వచ్చినవి.

Sri C.V.K. Rao :-There is a contradiction in what the hon'ble Minister had stated. In his report he stated that under Art. 275, the Sixth Finance Commission has given Rs. 776.01 crores. How is it that the figure given is not tallying?

Sri N. Ramachandra Reddy :—Rs. 570.05+205.96=
=Rs. 776.01 crores.

Sri A. Sreeramulu :—The Sixth Finance Commission made certain recommendations in regard to passenger fares, additional Excise Duties and suggested that it should be discussed in the National Development Council.

Sri N. Ramachandra Reddy :—All the points were discussed.

Sri C. V. K. Rao :-I would like him to clarify this particular position i. e., the Government has asked the Sixth Finance Commission that the Pre-Fourth Plan pattern of Central Assistance was that the State accumulated a heavy debt burden which impaired the growth potential of the State in no small measure. Did the Sixth Finance Commission assist the State Government in this aspect?

Sri N. Ramachandra Reddy :—To some extent.

Sri C. V. K. Rao :—I would like to have a clear answer. If he is prepared to send me the answer later on, I am glad. What is the point in giving not enough information ?

Sri N. Ramachandra Reddy :—If the member wants I can give in writing. I request the member to go through the recommendations which have been supplied to the honourable members.

OPERATION THEATERS IN GANDHI AND OSMANIA HOSPITALS

459—

* 3196 Q-Sri K. Ranga Das :—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) the number of operation theaters in Gandhi and Osmania Hospials;

(b) whether it is a fact that the number of operation theaters in these hospitals are less than compared to the Surgeons working in the hospitals and the number of operations conducted daily; and

(c) whether the Government will take steps immidiately for the construction of at least three more operation theaters in the said hospitals for the convenience of the public ?

The Minister for Health and Medical (Sri K. Rajamallu) :—(a) There are four operation theatres in the Gandhi Hospital. In Osmania General Hospital there are 3 operation theatres and one emergency operation theatre.

(b) Yes, Sir.

(c) Three new operation theatres in the Osmania General Hospital have been constructed and they are being commissioned shortly.

The question of providing three or more operation theatres in the Gandhi Hospital will be considered as and when adequate funds are available.

శ్రీ కె. రంగదాస్ :— అధ్యక్షా, ఈ రెండు హాస్పిటల్స్‌లో సర్జన్స్ ఎక్కువగా వున్నారు. ఆపరేషను థియేటర్ లోపము వల్ల వారానికి ఒక్కొక్క పర్యాయముకూడ సర్జన్‌కి అవకాశము రాని పరిస్థితి వుంటున్నది. ఒక్కొక్క థియేటర్ 50 వేల రూ. లతో తయారవుతుందని తెలుస్తున్నది. ఆపరేషను థియేటర్స్ మూడింటిని గాంధీ ఆసుపత్రిలో కట్టించడానికి ఎందుకు ఆలస్యము జరుగుతోంది ? కోట్ల రూ. లు ఖర్చు చేస్తున్నారు. ఈ సంవత్సరం కట్టించే దానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. రాజమల్లు :— గౌరవ సభ్యులు చెప్పినట్లు సర్జన్స్ ఎక్కువగానే వున్నారు కాని ఆర్థిక పరిస్థితులు మెరుగుపడగానే ఆపరేషన్ థియేటర్స్‌ని కట్టించడానికి ప్రయత్నం చేస్తాము. ఎక్కువగా వున్న సర్జన్స్‌ని వీలైనంతవరకు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్‌కి పంపడానికి ఆలోచన చేస్తున్నాము.

శ్రీ కె. రంగదాస్ :—ఇక్కడ ఈ ఆసుపత్రులకు వస్తున్న రద్దీని మీట్ కాకుండానే వేరొకచోటుకు పంపిస్తామని అంటున్నారు. ఇంకొకచోటికి పంపితే మాకు ఫరవా లేదు కాని 2 లక్షల రూ. ల కోసము ఇక్కడ వారిని చావనీ అనడము న్యాయము కాదు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడినపుడు అని చెప్పడము న్యాయము కాదు. వెంటనే కట్టించడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ కె. రాజమల్లు :— చేస్తాము.

TUBERCULOSIS CONTROL PROGRAMME AT DISTRICT LEVEL

460—

* 3406 Q.--Sri P. V. Ramana (Anakapalli):—Will the hon. Minister for Health and Medical be pleased to state ;

(a) whether there is a National Tuberculosis control programme based on research and training to implement the Tuberculosis control programme at district level ; and

(b) if so, the details of the programme ?

K. Rajamallu:— (a) Yes, Sir.

(b) A Statement is laid on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

There is a National T. B. Control Programme at district level for diagnosing and treating of T. B. patients. The National T. B Control Programme as envisaged by Government of India is presen in every District of Andhra Pradesh State.

(a) Diagnosis of T. B. is primarily mode by sputum examinatio by Microsoope.

(b) Reforral system :—Either for diagnosis or treatment.

(c) Mainly aims at oral ambulatory Chemotherapy.

(d) Maintenance of district case index.

(e) Integrated T. B. Services with general health services.

2. The National T. B. Control Programme has been evoled by Government of India, based on certain research projects namely, the domiciliary T. B. treatment. It is as efficacious as Sanatorium treatment. injections and drugs combiuation. It is as efficacious as oral Chemotherphy, and socialogical studies viz., that majority of T. B. patients will seek medical aid provided health facilities are nearer to their residence and also the patients will be regular in collecting their drugs if the treatment centres are nearer to their residence. The Government has formulated this programme taking into consideration the basis of health facilities (Primary Health Centres and Sub-Centres) *that are already available in our country with limited* financial resources.

3· The programme has been implemented in our State from 1960 onwards and the first district was Ananthapur and the last one is, Prakasam (Ongole) District. The Government of India assists the State Government fully (cent percent) for building construction purposes and staff salaries etc.,The UNICEF (Voluntary Organisation) assists the programme by supply of X-Ray machines, X Ray films Microscopes, Drugs and vehicles in two numbers-One for T. B. and another for B. C. G. Progamme, with a pre-requisite condition that the above equipment etc., will be released when the building is ready with three phase corrent supply and NTI trained key personnel are present.

4 The Drugs and films will be supplied for only two years and the State Government should provide the budget after two years.

5. The Government of India also supplements the programme by X-Ray films and drugs. Recently Government of India have communicated a circlular to the effect that they will not supply X-Ray films from March 74 onwards.

6. For the proper functioning, guidance, supervision and help, a State T. B· Centre is functioning at Hyderabad. The Director of State T. B. Centre, Hyderabad supplies the District T. B. Programmes at various districts the NTI forms and other requisites. The Assistant Director of Medical and Health Services (T. B. & B. C. G.) is in over all charge for the entire programme of the State being the State T. B. Centrol Officer also.

7. For three or four States a regional centre has been set up to guide the State Centres. Southern Regional Centre, Bangalore is for our State. Over the Regional Centres and NTI (National Tuberculosis Institute) the Director General of Health Services, New Delhi (T.B. Adviser to Government of India) is supreme authority for T. B. Programme.

శ్రీ పి. వి. రమణ :—అధ్యక్షా, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ చూస్ అంటున్నారు. అక్కడ ఎక్స్ రే ప్లాంట్స్ లేవు. ఏ విధంగా అమలు జరుపుతున్నారు?

శ్రీ కె. రాజమల్లు :—ప్రైమరీ హెల్త్ సెంటర్స్ దగ్గరలో వుంటే ప్రజలు అక్కడకు వెళ్ళి రోజూ మందు తీసుకొనడానికి అవకాశము వుంటుందని మందులు అక్కడ పెట్టడం జరిగింది.

శ్రీ పి. వి. రమణ :—ఏ ప్రైమరీ హెల్త్ సెంటరులోను ఎక్స్‌రే ప్లాంటు లేదు, ఏ సెంటరులో వున్నవో వివరాలు చెబుతారా ?

శ్రీ కె. రాజమల్లు : —మందులు తీసుకొనడానికి వీలుగా వుంటుందని టి. బి. మందులు అక్కడ పెట్టడం జరిగింది.

NEWSPAPER ADVERTISEMENT CHARGES

461—

*3470—Q.—Sri Sultan Salahuddin Owaisi. (Yakatpura):— Will the hon. Minister for Information and Public Relations be pleased to state :

(*a*) the number of English, Urdu and Telugu daily and weekly-news papers which were given advertisements during the years 1972 and 1973;

(*b*) the names of the said newspapers and the advertisement charges paid to them during the above period; and

(*c*) the policy adopted for giving advertisements ?.

The Minister for Information and Public Health (Sri Mohd.Ibrahim Ali Ansari:—

(*a*) 1971-72 :

| | | | | | |
|---|---|---|---|---|---|
| English | .. Dailies .. | .. | .. | .. | 14 |
| | Weeklies | .. | .. | .. | 5 |
| Telugu | .. Dailies .. | .. | .. | .. | 7 |
| | Weeklies | .. | .. | .. | 28 |
| Urdu and Hindi. | .. Dailies .. | .. | .. | .. | 7 |
| | .. Weeklies | .. | | | 40 |

1972-73 :

| | | | | | |
|---|---|---|---|---|---|
| English | .. Dailies .. | .. | | | 14 |
| | Weeklies | | | | 6 |
| Telugu | .. Dailies .. | .. | .. | .. | 7 |
| | Weeklies | .. | .. | .. | 20 |
| Urdu and | Dailies .. | .. | .. | .. | 7 |
| Hindi. | .. Weeklies | .. | .. | .. | 40 |

(*b*) Statement showing the particulars of newspapers and periodicals to which advertisements were issued and advertsisement charges were paid during 1971-72 and 1972-73 is placed on the table of the House.

(*c*) The State Government follow the advertising policy of the Government of India generally for issue of adversitisements. A copy of the Government of India advertising policy, which is followed by the State Government, is placed on the table of the House.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

*Particulars Showing the total value of Advertisements issued during the year 1971-72.*

| *Serial No. and name of the Newspaper or Periodical.* | *Amount.* |
|---|---|
Sri V. Sri Krishna :- If the Hon. Minister for Finance remembers correct, we did not have this rule before us. We thought that five days were enough and in lieu of the meeting on 23rd we decided about sitting on 22nd evening to adjust that one day within the stipulated time because some people asked for a holiday on 23rd. We did not know that there was a rule to the effect that six days time should be allotted for discussion. So, let us extend.

Sri N. Ramachandra Reddy : The Hon. Speaker has already announced that if there are enough number of Speakers to speak, he would consider.

Sri V. Sri Krishna :—I think the Hon Speaker will also take a decision.

Mr. Speaker :—That can be considered on 25th.

Sri N. Ramachandra Reddy :-If there are not enough members to speak on that day, should we extend the time by six days ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—31 న కూడ మనం సమావేశం పెట్టుకొంటే సరిపోతుంది.

Mr. Speaker :—31 ఆదివారం —1 శ్రీ రామనవమి, All these were discussed at the Business Advisory Committee and we shall see, I shall watch the proceedings and then consider.

Sri N. Ramachandra Reddy:—On 25th we shall consider Sir·

Mr. Speaker :—The discussion will go on till 22nd evening and then we shall see. If there are still large number of members to speak, we shall consider having some speeches on 25th.

Sri A. Sreeramulu ;—On 26th there are Government Bills. That can be given up and we can extend by one more day.

Mr. Speaker : —All those things are important. We shall see if there will be need to have some speeches on 25th after seeing how many Members will be left to speak on 22nd evening.

Sri N. Ramachandra Reddy ;—If there is need we may sit in the morning of 25th.

Sri V. Sri Krishna :—We have decided to have the meeting in the evening only to enable the Members coming from place like Vizag after the festjval. It may not be possible for them to present in the morning.

Sri N· Ramachandra Reddy :—If there is need we may sit in morning and evening on 25th, Sir·

Mr. Speaker :—We shall see. Now, Mr. Krishna are you going to initiate ?

(Sri V· Sri Krishna rose to speak)

Sri A. Sreeramulu :—The Leader of the Opposition is going to initiate, and now it is about 5.00 P. M. It will be very difficult for the Press to cover such an important speech and publish to-day. The Leader of the Opposition may as well begin his speech to-morrow.

Sri V. Sri Krishna :—That is a valid point he has raised. If you permit, I shall initiate to-morrow, Sir.

Mr Speaker :—No, no· If you are not going to speak I will call Sri C· V. K. Rao. He is ready.

BUDGET FOR 1974–75 (VOTE ON ACCOUNT) GENERAL DISCUSSION (CONTD)·

Sri N. Ramachandra Reddy —Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 178.75,14,500 in advance in respect of the essential expenditure for a part of the financial year 1974-75 as per the heads of Demands shown in the Annexure to the Notice dated 16th March, 1974."

Mr· Speaker : —Motion moved·

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, ఈ బడ్జెటు చర్చించే ముందు ఇప్పుడు దేశంలో పరిస్థితులు ఎట్లా వున్నవో నేను సమీక్ష చేయవలసిన అవసరం వుంది. ఈ నాడు ప్రజలయొక్క మూడ్ ఎట్లా ఉన్నదో దేశంయొక్క పరిస్థితులు ఏమిటో ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవలసిన అవసరం ఉంది. ఇటీవల గుజరాత్ లో అత్యధిక సంఖ్యతో మెజారిటీ కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం—ఎవరూ విచారపడేవారు కూడ లేకుండా—ఒక దిక్కులేని చావు చచ్చింది. అదేరకంగా దేశంలో అనేక చోట్ల ఉంటున్నటువంటి ఘటనలు ఎటువంటి తీవ్ర రూపం దాలుస్తున్నవో ప్రభుత్వం గమనించాలి, మహారాష్ట్రలో, బీహార్ లో జరుగుతున్న ఘటనలు, ఉద్యమాలు, మధ్యతరగతి ప్రజలలో విద్యార్థులలో ఏర్పడిన అసంతృప్తి మూలంగా జరుగుతున్న కార్యక్రమాలు—వీటికి వెనకాల ఉన్న కారణాలు ఏమిటో ప్రభుత్వం ఆలోచించాలి.

ప్రభుత్వం దానికి ఏవో కారణాలు చెప్పి, ఎవరో రెచ్చగొడుతున్నారని అంటే లాభం లేదు. ప్రజలలో వున్న అసంతృప్తిని అనేక రూపాలలో అనేక మార్గాలలో మళ్ళించటానికి ప్రయత్నం చేయవచ్చును. జర్మనీలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగినపుడు-ఆ నిరుద్యోగ సమస్యను కారణంగా తీసుకొని హిట్లర్ అధికారంలోకి వచ్చాడు. ప్రజలలో ఏర్పడిన నిరాశ నిస్పృహాలను గమనించకుండా-నక్సలైట్స్, తదితరులు వెనకవుండి ఆ ఘటనలను ఆందోళనలను సాగిస్తున్నారనే ఆలోచనలో ప్రభుత్వం ఉంటే-ప్రభుత్వం పొరపాటు చేసినట్లు అవుతుంది. ముఖ్యంగా బొంబా యిలో ఉన్నటువంటి ఆర్గనైజ్డ్ వర్కింగ్ క్లాస్ కార్మిక వర్గం అన్ని యూనియన్ జెండాలు, ఎర్రజెండాలు పట్టుకొని ఆందోళన జరిపి ఐ. యన్. టి. యు. సి నాయకులు యజమానులతో కుదుర్చుకొన్న ఒడంబడికలను ధిక్కరించి సమైక్యంగా పోరాడి విజయాలు సాధించిన ఘటనలు చూస్తే ప్రజల మనస్తత్వం ఎట్లా ఉన్నదో అర్థం అవుతుంది. అట్లాగే కలకత్తాలో జూట్ వ్యాపారంలో కాంగ్రెస్‌కు సంబంధించిన ఐ. యన్. టి. యు. సి. నాయకత్వం యజమానులతో ఒడంబడిక చేసుకొంటే ఆ ఒడంబడికను కాదని త్రోసిపుచ్చి ఆర్గనైజ్డు వర్కింగ్ క్లాసు, కాంగ్రెసు ఆధిపత్యం వలుకుబడి కలిగిన కార్మిక వర్గం సమైక్యంగా నిర్ణయించి, సమ్మె చేసి విజయాలు సాధించిన ఘటనలు వున్నవి. ఈ రెండు నగరాలలో జరిగిన ఘటనలు చూసినప్పుడు అన్ని పార్టీలవెనక ఉన్న కార్మిక వర్గం ఐక్యంగా ఎట్లా ముందుకువచ్చి పోరాడి విజయాలు సాధించుకొంటున్నారో బోధపడుతుంది. మన రాష్ట్రంలో మెడికోస్ సమ్మె చూస్తున్నాము. దేశం మొత్తంమీద ప్రజలలో ఎటువంటి నిస్పృహా అసంతృప్తి కలుగుతున్నదో చూస్తున్నాము. ఈనాడు భారత దేశంలో వున్న పరిస్థితులు ఏ పరిణామాలకు దారితీస్తున్నవి, అందుకు వెనుక వున్న కారణాలు ఏమిటి, రాష్ట్రంలో దేశంలో ఉన్న పరిస్థితులు ఏమిటి-అన్నది పరిశీలించి, వాటి పరిష్కారానికి ప్రయత్నించకపోతే అంత తేలిగ్గా పోయేది విషయం కాదు. దేశంలో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును మనం జాగ్రత్తగా పరిశీలన చేయవలసిఉంది. యు. పి. లో ఒరిస్సాలో ఎన్నికలలో కాంగ్రెసు గెలుస్తుందనే అభిప్రాయం కాంగ్రెసు వారికి ఉండినదా? యు. పి లో కాంగ్రెస్ బయటపడుతుందని అనుకొన్నదా? దేశాన్ని వెనక్కు పట్టించాలనే రాజకీయ పార్టీలను వోడించిన మాట వాస్తవమే. చాలా చైతన్యవంతంగా ఆ రెండు రాష్ట్రాలలో ఆ ప్రమాదం రాకుండా చేసిన మాట వాస్తవమే. అయితే అధికారంలో ఉండిన కాంగ్రెస్ సైడ్ కట్ చేసిన విషయం కూడ గమనించాలి 71 లో మాసివ్ మేండేట్ యిచ్చిన ప్రజలు ఈరోజు కాంగ్రెస్ తమంతట తాముగా మెజారిటీ సాధించలేని పరిస్థితికి తీసుకువచ్చారు. దీనినిబట్టి ఏ విధమైన అసంతృప్తి వున్నదో, ప్రభుత్వ విధానాలమీద ప్రజలు ఏవిధంగా తీర్పు యిచ్చారో ప్రభుత్వం గమనించవలసివుంది. ఇది పరిశీలించకుండా బ్రతికి బయటపడ్డామనే అహంకారంతో ధీమాతో కాంగ్రెస్ వ్యవహరిస్తే చాలా ప్రమాదం వుంది. తన పరిపాలనా విధానంలో వున్న లోపం ఏమిటి, ప్రజలను ఏవి అసంతృప్తి కలుగజేస్తున్నవి, ఎందుకు ఈ రకమైన డిస్పరేషన్ వస్తున్నది అన్నది కూడ ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలి మధ్యతరగతి నుంచి, డాక్టర్ల దగ్గర నుంచి, కార్మికవర్గం నుంచి, సామాన్య ప్రజల

దాకా దేశంలో అందరు డెస్పరేట్ మూడ్‌లోకి కార్యరంగంలోకి వచ్చి పోరాడుతున్న ఘటనలు దృష్టిలో పెట్టుకోకపోతే, యిది గమనించకపోతే చాల చిక్కులలో పడతారు. ఎక్కడైనా కమ్యూనిస్టు పార్టీగా రైట్ రియాక్షన్ రానిచోటమేము సహాయ పడ్డాము. కాంగ్రెస్ తన సంక్షోభం నుంచి బైటపడడానికి తన విధానాలను కాలదన్ని, రైట్ రియాక్షనరి పార్టీస్‌తో ఈ విధానానికి వ్యతిరేకంగా దేశంలో ఒక ట్రిపుల్ ఎలయన్స్ కార్యరంగలోకి వచ్చి దేశాన్ని వెనక్కులాగాలని చెప్పిన చోట దానిని ప్రతిఘటించాము. కాంగ్రెస్‌ను ఓడించారు. బొంబాయిలో శివసేనతో ఐక్యం అయినందుకు కాంగ్రెస్‌కు ఫలితం దక్కింది. అతివాద పార్టీలు గెలిచినాయి. కాంగ్రెస్ దాని ఫలితం అనుభవించింది. కోయంబత్తూరులోను, పాండిచేరిలోను కాంగ్రెస్‌ను ఓడించడానికి అవకాశం కలిగింది. ప్రజలు చాల న్యాయంగా వారి అనుభవంతో దేశానికి ఉపయుక్తమైన తీర్పు యిచ్చారు. కాంగ్రెస్‌కుకూడ గుణపాఠం నేర్పారని ఎన్నికల వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. పార్లమెంటు ఎన్నికలలో కచార్‌లో ఓడిపోయింది. సి. పి. ఎమ్. గెలిచింది. ఈ నాడు దేశం మొత్తంమీద ఉన్నటువంటి ఘటనలను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రెస్ తన విధానాలవల్ల దేశాన్ని అనర్థాలలోకి దింపడం కాకుండా దేశంలో ప్రజలకు అసంతృప్తి పెంచడమే కాకుండా అతివాద పార్టీలు అభ్యుదయ పార్టీలు లేని చోట రైట్ రియాక్షనరికి అవకాశం యిచ్చి దేశాన్ని వాళ్ల చేతులలో పెట్టుకోడానికి అవకాశం యిస్తున్నాయి. అతివాద పార్టీలు బలంగా ఉన్నచోట అక్కడ ఓడిపోయి చివరికి అతివాదం వైపు ప్రజలయొక్క తీర్పు యివ్వడానికి అవకాశం కలిగిస్తున్నాయి. దేశం మితవాదం వైపా, అతివాదం వైపా ఈ రెండు విషయాలు తేలవలసిన సందర్భంలో కాంగ్రెస్ చేసే పాలసీలు, రాజీలు, ఊగిసలాటలు నిర్దిష్టమైన విధానాలను అమలుపరచే పద్ధతి అనుసరించకపోతే దేశంలో ప్రజలు ఈ రెండు వర్గాలలో ఏదో ఒకటి చూజ్ చేసుకోవాలి. అలా చూజ్ చేసుకోడానికి తగినటువంటి పరిస్థితులలో అభ్యుదయానికి, దేశ పురోభివృద్ధికి మార్గం యిచ్చేదానికి సహాయపడవలెనని, ఆ రకంగా ఆలోచించమని, ముఖ్యంగా కాంగ్రెస్ మిత్రులను కోరుతున్నాను. 1971 తరువాత జరిగినటువంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకుంటే మళ్లీ దేశాన్ని వెనక్కులాక్కొని వెళ్లడానికి ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను.

ఇక్కడ బడ్జెట్ గురించి చర్చించేటప్పుడు ఒక విషయం గమనించుకోవాలి. ఇక్కడ అధికారంలో ఉన్నటువంటి వారి దాయాదులే కేంద్రంలోను అధికారంలో ఉన్నారు. చవాన్‌గారు బడ్జెట్ ఉపన్యాసం చేసిన తరువాత మన దేశంలో ఉన్న గుత్త సంస్థల యొక్క విషయాల మీద వ్రాసేటటువంటి పత్రికా సంపాదకుడు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని రియాక్షనరీ పత్రికలో ప్రకటించారు. "we have captured the Government even without winning a single bye-election."

ఒక బై ఎలక్షన్‌లోను మేము గెలవకపోయినా దేశంలో అధికారాన్ని చేజిక్కించుకున్నాము. బడ్జెట్ స్పీచ్ విన్న తరువాత కామెంట్ చేశారు. ప్రభుత్వాన్ని మాకు అనుకూలమైన విధానానికి మళ్లించుకోగలిగాము. మేము

ప్రభుత్వాన్ని మాకు ఉపయుక్తమైన పద్ధతులలో వ్యవహరించడానికి తిరిగి లాక్కు రాగలిగామని గుత్త సంస్థలకు ఆధిపత్యం వహించినటువంటి వారి తరపున ప్రతిబింబించే పత్రికా సంపాదకులు చేసిన వ్యాఖ్యను చూచినట్లయితే ఏరకంగా ప్రభుత్వం తన విధానాలను వెనకపట్టుపడుతున్నది గమనించవచ్చు. మన ప్రణాళికలలో, బడ్జెట్ యొక్క లక్ష్యాలు ఏమి చెపుతున్నాము. యాక్సిలరేటెడ్ ఎకనమిక్ గ్రోత్, రిమూవల్ ఆఫ్ ప్రావర్టి, ప్రైస్ స్టెబిలిటి, సెల్ఫ్ రిలయన్స్, ఈ నాలుగు విషయాలు చెపుతున్నాము. చవాన్ గారు ఆర్థికమంత్రి అయిన తరువాత నాలుగు బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. రాష్ట్రాలలో బడ్జెటులు ప్రవేశపెడుతున్నాము. ఈ నాలుగు లక్ష్యాలు నెరవేర్చాము. దానిలో ఒక అడుగు ముందుకు వేశామని ధైర్యంగా గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పగలిగినటువంటి ఒక రాష్ట్రాన్ని చూపమనండి, కాంగ్రెస్ అధికారంలో ఉన్నచోట. ఆయా దశలలో జరిగినటువంటి ఆర్థిక ప్రణాళికల గురించి ఎకనమిక్ రెవ్యూస్ యిచ్చారు. ఆ రెవ్యూస్‌లో ఈ నాలుగు లక్ష్యాలు సాధించామని చెప్పగలిగిన తాహతు ఉన్నదా? చెప్పగలరా? అసలు ఏ లక్ష్యాలు పెట్టుకొన్నారో ఆ లక్ష్యాలు నెరవేరకపోవడానికి కారణాలు ఏమిటి? ఎందుకు విఫలం అయ్యాము? 26 ఏళ్లు అధికారం చెలాయించిన తరువాత దీనిలో యిది సాధించగలిగాము. అని చెప్పే తాహతు లేనటువంటి పరిస్థితిలో ఎందుకు వచ్చామో ఆలోచించకపోతే భవిష్యత్‌లో కూడ సరైన మార్గంలో వస్తారని, చేయగలుగుతారనే విశ్వాసం నాకు లేదు. మౌలికమైన పరిస్థితులు తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచనలో లేదనేది స్పష్టంగా చెప్పవలసి యున్నది. ఒకవైపు ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం గురిపుస్వారి. ఎకనమిక్ గ్రోత్ స్టాగ్‌నేషన్. అది కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ ఉపన్యాసంలో ఆర్థిక మంత్రిగారు అంగీకరించారు. ఏదో వర్షాలు అధికంగా కురవడంవల్ల, వాతావరణం సజావుగా ఉండడంవల్ల రైతులు కొంచెం యిన్‌సెంటివ్ తీసుకొని ఏదో విధంగా పంటలు పండించాలని శ్రాపత్రయ పడడంవల్ల పంటలు పెరిగినాయి. చాల అనుకూలమైన వాతావరణ పరిస్థితులలో ఆహార ధాన్యాలు పండినాయి. వ్యవసాయోత్పత్తి పెరిగింది అన్నారు. పారిశ్రామికోత్పత్తిలో దిగజారిన ఫిగర్స్ అన్నీ యిచ్చారు. దేశం మొత్తం మీద వరుసగా సగటు ఆదాయం తీసుకోండి. పర్ కాపిట యిన్‌కం దేశంలో పడిపోతున్నదనే విషయం గమనిస్తే మనం ఎక్కడికిపోతామనేది అర్థం చేసుకోడానికి అవకాశం కలుగుతుంది. ఎకనమిక్ గ్రోత్. దానిని యాక్సిలరేట్ చేయాలంటే స్టాగ్‌నేషన్, పావర్టీని రిమూవ్ చేయాలంటే ప్రజలయొక్క స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ పడిపోతున్నది. పర్ కాపిట యిన్‌కం పడిపోతున్నది. ఏ ఒక సంవత్సరం అయినా ధరలు తగ్గినాయని చెప్పమనండి, కాంగ్రెస్ పరిపాలన అంతా పెరగడం తప్పితే తగ్గడం అనేది యింతవరకు చూపించిన సంవత్సరం లేదు. 27 వ సంవత్సరంలో ఈ పాలసీలో మార్పు తెస్తారని నమ్మడానికి అవకాశం కలుగుతుందనుకోను. స్వతంత్రం వచ్చిన తరువాత, కాంగ్రెస్ అధికారం వచ్చిన తరువాత ఎప్పుడు పెరగనంత పెరిగిన సంవత్సరం, గత సంవత్సరం 27 పాయింట్స్ పెరిగింది.

ఆ క్రిందటి సంవత్సరం 12 పాయింట్స్. రెండు సంవత్సరాలలో 40 పాయింట్స్ ధరలు పెరిగినాయంటే కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో ఏ సంవత్సరము పెరగనంత పెరిగే పరిస్థితికి దేశం మొత్తంయొక్క రాజకీయాలు తీసుకువచ్చి పెట్టామంటే దానికి కారణం ఏమిటి? Inflation is a thing which divorces its lovers. కేశవ అయ్యంగార్ ఒక ఆర్థిక శాస్త్రవేత్త చెప్పారు. ఇన్ఫ్లేషన్ అనేది ఎవరు తనను ప్రేమిస్తారో వారిని దిగమ్రింగి వేస్తుందని. అట్లాంటి ప్రేమికురాలట. దీనిని ఎంతకాలం ప్రోత్సహించే పద్ధతి చేస్తారు? డెఫిసిట్ ఫైనాన్సింగ్ పెట్టి దేశంలో ద్రవ్యోల్బణమునకు కారణం చేస్తారో అంత కాలం భస్మాసుర హస్తం నెత్తిన పెట్టుకున్నట్లే. కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశాన్ని దివాళా తీయిస్తాయి. ప్రజలలో అసంతృప్తి పెంచుతుంది. దేశంలో అరాచకాన్ని పెంచుతుంది. చివరికి ఆ దివాళాతో దేశంలో ఈ అసంతృప్త యిటువంటి ఉద్యమాలకు కారణం అవుతాయి: కాల్పులు కాలిస్తే తుపాకుల ముందు 10 మంది, 20 మంది యువకులు, విద్యార్థులు ఆహుతి అవుతారు. డెస్పరేట్‌గా తెగించి పోట్లాడే పరిస్థితులు వస్తున్నాయి అంటే దేశంలో నిరుద్యోగ సమస్య. అధిక ధరలు, ఎకనమిక్ స్టాగ్‌నేషన్, దేశంలో దరిద్రం పెరగడం పర్ కాపిట యిన్‌కం తగ్గడం యివన్నీ కారణాలు. చెప్పకపోతే రాడికల్‌గా యిట్లాంటి పాలసీస్ మీద సరైన వైఖరి అవలంబించాలని మనవిచేస్తున్నాను. ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి సలహా యిచ్చింది. Budget should have first deficit financing as this was only a way to check a run-away expansion in money supply. డెఫిసిట్ ఫైనాన్సింగ్‌ని జీరో పాయింట్‌కు తీసుకురాకపోతే డెఫిసిట్ ఫైనాన్సింగ్‌వల్ల ద్రవ్యోల్బణం పెరగక తప్పదు. రన్ అవే స్పీడ్ వస్తుంది. అందువల్ల జాగ్రత్తగా పరిశీలించకపోతే భవిష్యత్‌లో దీనిని చేయలేరని ఒక హెచ్చరిక ప్లానింగ్ కమిషన్ చేసిన తరువాత కూడ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, డెఫిసిట్ ఫైనాన్సింగ్‌తోనే చేస్తున్నాయి. ఇప్పుడైనా ఈ హెచ్చరికను దృష్టిలో పెట్టుకొని దానిని సరి చేయడానికి ప్రయత్నం చేయడం లేదు. ఈ సలహాను పాటించకుండా యిగ్నోర్ చేశారు. దానివల్ల వచ్చే ఫలితాలు అనుభవించేది తప్పదు. ఎన్ని హెచ్చరికలు చేసినా వినకుండా చేసిన దానికి అనుభవించక తప్పదు. ఇవన్నీ లోతుకు వెళ్ళి పరిశీలించాలని చెపుతున్నాను. ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరం పెరుగుతున్నది. ప్రతి బడ్జెట్‌లోను ముందుగా యిన్ఫ్లేషనరి టెండన్సీని అదుపులో పెట్టడానికి నేను ఈ ప్రతిపాదనలు చేస్తాను అని కేంద్ర ఆర్థిక మంత్రులు చెపుతూ ఉంటారు. కాని వాస్తవంలో భిన్నంగా జరిగి విపరీతంగా ధరలు పెరగడం, దేశంలో డబ్బు చలామణి పెరగడం 5-10
జరుగుతోంది దీనిని ప్రధానంగా ఆలోచించాలి. మన బడ్జెట్ 17.2 కోట్ల రూపాయల డెఫిసిట్ ఫైనాన్సింగ్ పెట్టారు. దీని ఫలితాలు వెంటనే రాబోతాయి. రూ. 17.2 కోట్లతో ఆగదు. కేంద్రంలోని డెఫిసిట్ బడ్జెట్ యొక్క ప్రభావం అక్కడనే ఆగుతుందని అనుకోవద్దు. అది మన రాష్ట్ర బడ్జెటు మీద కూడా ఉంటుంది. 129 కోట్లు డెఫిసిట్ అని చెప్పారు. కేంద్రం బడ్జెట్ డెఫిసిట్ వెయ్యి కోట్లవరకు వెడుతుంది. ఇది నేను చెబుతున్నది కాదు. యీ బడ్జెట్‌ను అమలు జరిపిన తరువాత, యిది వెయ్యి

కోట్లవరకు యీ డెఫిసిట్ వెడుతుందని ఆర్థిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. గత సంవత్సరం 87 కోట్లు డెఫిసిట్ అన్నారు; యీ సంవత్సరం బడ్జెట్‌లో 650 కోట్లు అని అంచనా వేశారు. రేపు బడ్జెట్ అమలు జరిగిన తరువాత, అది వెయ్యి కోట్లవరకూ వెడుతుందని ఆర్థిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే మన రాష్ట్ర బడ్జెట్ కూడా యీనాడు వీరు ఆ విధంగా చెబుతున్నప్పటికీ, యాక్చువల్‌గా, అది ఎంతకు పెరుగుతుందో చెప్పడానికి వీలులేదు. ఎప్పుడయితే కేంద్రంలో డెఫిసిట్ ఫినాన్సింగ్ వుంటుందో, దాని ప్రభావం తప్పకుండా రాష్ట్ర బడ్జెట్ పై కూడా పడుతుందని మనవి చేస్తున్నాను. ఆ విషయాన్ని మన ఆర్థిక మంత్రిగారు మరచి పోవడానికి వీలులేదు. కారణమేమంటే—ఒక ఉదాహరణ చెబుతాను; ఫుడ్ సబ్సిడీకి నూరు కోట్లు అన్నారు కేంద్రం బడ్జెట్‌లో. కాని అసలు పరిస్థితి ఏమిటి? ఏ సంవత్సరం ఫుడ్ సబ్సిడీ 250 కోట్లకు తగ్గలేదు. కాని, వందకోట్లు అనడం ఏమిటి? యీ అంకెల గారడీ వలన ఫలితమేమవుతుందో ఆలోచించారా అని నేను అడుగుతున్నాను. 250 కోట్ల నుండి అది వంద కోట్లకు తగ్గుతుందని నమ్మమంటే ఎట్లా నమ్మమంటారు? ఎందుకని యీ విధంగా అంకెల గారడీని వుపయోగిస్తున్నారు? ఈ డెఫిసిట్ ఫైనాన్సింగ్ యీలా రోజు రోజుకూ పెరగబోతున్నది. మళ్లీ, తిరిగి ఆహార ధాన్యాలను దిగుమతి చేస్తామంటున్నారు. దానికి యిచ్చే డబ్బు కూడా - అమ్మేటప్పుడు ఎక్కువ సబ్సిడీ యిచ్చి అమ్మాలి. లేకపోతే, ఇంపోర్ట్సు క్రింద చాలా ఎక్కువ ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఆ విషయాలన్నీ కూడా వారు దృష్టిలోకి తీసుకున్నారో, లేదో నాకు తెలియదు. కాని, వాస్తవాన్ని, జరుగుతున్న పద్ధతిని, రియాలిటీస్‌ను దృష్టిలో తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇంక, నాచురల్ కెలామిటీస్‌కు సంబంధించి పది కోట్ల రూపాయలు కేంద్రం నామినల్‌గా యిచ్చింది. గత రెండు దశాబ్దాలలోనూ చూస్తే — వంద కోట్లకు ఏనాడూ యిది తగ్గింది లేదు; కాని, పదికోట్ల రూపాయలు ప్రొవైడ్ చేశారు. గత సంవత్సరం కేంద్రం 360 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. ఇవి ఏ ఏ రాష్ట్రాలకు ఎంతెంత యిచ్చారో చెప్పవలసిన అవసరమున్నది. కేంద్రం తన బాధ్యతలనన్నింటినీ రాష్ట్రాలమీద వేసేసి, తప్పుకునే విధానం అవలంబిస్తున్నది ఆర్థికంగా రాష్ట్రాలు క్రుంగి పోతున్నవి. కేంద్రం మాత్రం తన బాధ్యతల నుండి తప్పుకుంటున్నది. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకంగా యిస్తామన్నారు; కాని బడ్జెట్‌లో ఏమీ ప్రొవైడ్ చేయలేదు. ఉపన్యాసాలూ, వాగ్దానాలు చెయ్యడం తప్పకుండా వెనుకబడిన ప్రాంతాలకు ప్రొవైడ్ చేస్తామని చెప్పటమే తప్ప బడ్జెట్‌లో కేటాయించడంలేదు. సిక్స్ పాయింట్ ఫార్ములా వచ్చింది; ఆర్థికంగా అయా కార్యక్రమాలను చేపట్టడానికి గాను ఆదుకుంటామన్నారు. ఔట్ సైడ్ ది ప్లాన్ మనకు అదనంగా వస్తుందనే ఆశ తప్ప మరేమీలేదు. ఆ మేరకు ప్లాన్ సెక్టర్‌లో కోతపడుతుందేమో గమనించాలి. ఆ ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ఇది జాగ్రత్తగా చూసుకోవాలని మనవి చేస్తున్నాను. లేకపోయినట్లయితే, నేను హెచ్చరిస్తున్నాను. మన రాష్ట్రం కూడా గుజరాత్ పరిణామాలు కొద్ది రోజులలో సంభవించే పరిస్థితి వున్నదని మనవి చేస్తున్నాను. దానిని ప్రభుత్వం

ఫేస్ చేయవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను పరిస్థితులన్నీ జాగ్రత్తగా పరిశీలించుకుని ఎప్పటికప్పుడు అటువంటి ప్రమాదం రాకుండా వుండే విధంగా రాష్ట్రాన్ని అన్ని విధాలుగాను తీర్చిదిద్దుకునేందుకు కృషి చేస్తేతప్ప దానిని నివారించలేరని కూడా నేను యీ సందర్భంలో హెచ్చరిస్తున్నాను.

తరువాత, కరువుభత్యం విషయమున్నది. ఈ ప్రభుత్వానికి ధరలను అదుపులో పెట్టే శక్తి సామర్థ్యాలు లేవు. ఈ యిన్‌స్టాల్‌మెంట్సు పెరుగుతూవున్న కొద్ది, ధరలు పెరుగుతూ వుంటాయి. అసలు యీ ప్రభుత్వానికి ధరలను కంట్రోలు చేయడానికి సంబంధించి ఒక పాలసీ అంటూ లేదు. డిమాండు చేస్తున్నప్పుడు, ఉద్యోగులను బాధపెట్టి, కాస్త పెంచి, ఆ సమస్యను పరిష్కరించి చేశామని అల్ప సంతోషం తప్ప. అసలు దీనికి మూలం ఎక్కడవున్నది? యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించటానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి; కేంద్రం పెంచినప్పుడల్లా, అది రాష్ట్రాల మీద కూడా దాని ప్రభావం వుంటుందని, యిక్కడ కూడా కాస్త పెంచితే ధరలు కంట్రోలు అయిపోతాయని అనుకోవడం పొరపాటు. మౌలికంగానే, అసలు యీ విధానంలో మార్పు తీసుకురావలసి వుంటుందని మనవి జేస్తున్నాను. పోతే ప్రభుత్వం ఒకటి మాత్రం గమనించాలి. ఇవాళ దేశంలో చాలా విపరీతంగా ధరలు పెరిగిపోతున్నవి. రోజురోజుకూ పెరిగిపోతున్నవి. దీనివలన చాలా తీవ్రమైన పరిస్థితులు రాబోతున్నవి. 1973వ సంవత్సరంలో 72వ సంవత్సరంకంటె 85 పాయింట్స్ ధరలు పెరిగినవి, దాదాపు 80 లక్షల మంది 80 యూనియన్స్‌నుంచి మినిమమ్ వేజెస్ క్రిందకవర్ అయ్యేవారు విజయవాడలో సమావేశమై, తీర్మానాలుచేసి, కనీసవేతనం రు.250 ఉండాలి; పెరిగిన పాయింటుకు, రూపాయి చొప్పున డి ఎ. పెంచాలి, లేకపోతే మేము బ్రతకలేము అని సెక్రటేరియేట్ ముందు 80 యూనియన్స్‌వారు ధర్నా చేయబోతున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒక జనరల్ స్ట్రయిక్ చేయబోతున్నారు. దానికి సంబంధించి గవర్నమెంటుకు మెమొరాండం కూడా యివ్వడం జరిగింది. కేరళలో అగ్రికల్చరల్ లేబర్ ఆక్టు పెట్టారు; వారికి బోనసు, పనిగంటలు, కరువుభత్యం ఎట్లా యివ్వాలి యీ విషయాలన్నింటికీ సంబంధించి ఒక చట్టంవారు ఆమోదించడం జరిగింది. అటువంటిది యిక్కడ కూడా తీసుకురావడానికి మన ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడంలేదు. ఆ అవసరం యిక్కడ లేదనుకుంటున్నారా? అటువంటివారు మన దగ్గర 80 లక్షలకు పైగా వున్నారు. వారికి ఏ హక్కులు ప్రభుత్వం కల్పించనున్నదో యిందులో ఏమీ చెప్పలేదు. మినిమమ్ వేజెస్ నిర్ణయించకుండా, అందుకు మెషినరీ ఏమీ లేకుండా, వారిని గాలికి వదిలేసే పరిస్థితి యీనాడు వున్నది. దానివలన రేపు తీవ్రమైన పరిణామాలు రావడానికి అవకాశమున్నదని మనవి జేస్తున్నాను. కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, బీహార్ మొదలయిన రాష్ట్రాలలో వారు కనీస వేతనానికి సంబంధించి చట్టాలు చేశారు. మన రాష్ట్రంలో మాత్రం అటువంటి చట్టం తీసుకురావడానికి ఎందుకు ఆలోచించడంలేదు? ఇది గమనించాలి. వ్యవసాయకూలీల పరిస్థితి ఈనాడు మన రాష్ట్రంలో చాలా దుర్భరంగా వున్నది. వారికి సరిగా పనిలేదు, ఆడవారికి గాని, మగవారికిగాని. వారు బ్రతకలేనిపరిస్థితి ఈనాడు ఏర్పడింది. కేరళలో కూడా

అక్కడ ప్రభుత్వంలో కాంగ్రెసుకు భాగస్వామ్యమున్నది. ముస్లింలీగుకు భాగస్వామ్యమున్నది; అక్కడ వారు వ్యవసాయ కార్మికుల హక్కులు కాపాడేందుకు ఉద్దేశించి చట్టాన్ని తీసుకువచ్చారు. ఇక్కడ అత్యధిక మెజారిటీతో గెలుపొందినప్పుడు, వ్యవసాయ కార్మికుల పరిస్థితి యిక్కడ మరింత దుర్భరంగా వున్నప్పుడు వారి హక్కులు కాపాడేందుకు, వారుకూడా బ్రతకడానికిగాను సరైన పరిస్థితులు కల్పించడానికి చట్టం తీసుకురావడానికి ఎందుకు ఆలోచించడం లేదు? ఇది చాలా తీవ్రమైన విషయం; దీని గురించి వారు చెప్పాలి. దీనికి సంబంధించి ఏమి చేయబోతున్నారో చెప్పాలి. పశ్చిమ బెంగాల్ గవర్నమెంట్ డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు పెట్టి, దీనిని చట్టంక్రింద అమలుజరుపుతూ, దాదాపు 200 రూ. లు నెలకు వుండాలని-50 మంది కంటె ఎక్కువ వున్న ప్రతి ఫాక్టరీలోనూ, 50 మంది వుంటే చాలు, డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద దీనిని వారు చర్యలు తీసుకుంటూ, అమలు జరుపుతున్నారు. మన రాష్ట్రంలోకూడా కాస్ట్ ఆఫ్ లివింగు ఇండెక్సుకు అనుగుణంగా పెరుపుభత్యం యిచ్చి, తగువిధంగా పరిస్థితులను అదుపు చేయపోయినట్లయితే, యిక్కడ కూడా విద్యార్థులు, యితర వర్గాలవారు అంతా కలిస్తే తీవ్రమయిన పరిణామాలు యిక్కడకూడా తప్పవని హెచ్చరిస్తున్నాను. ఎన్. జి. ఓస్ డిమాండ్సు గమనించండి, వారు రేపు వస్తున్నారు. వారి డిమాండ్సును మీరు కండి. ధరలను అదుపులో పెట్టండి. వారి కోర్కెలు న్యాయమంటారా, కావంటారా? కాదనగల పరిస్థితిలో వుందా యీ ప్రభుత్వం. ధరలు ఏ విధంగ యీ ప్రభుత్వం చెప్పుచేతల్లో లేకుండా పెరిగిపోతున్నాయో చూడండి. వారి జీవన పరిస్థితులు ఏ విధంగా వున్నాయో చూడండి. ఒక్క ఉదాహరణ చెబుతాను. టెక్స్టయిల్ మిల్సులో—కోయంబత్తూరులోగాని, బొంబాయిలోగాని, అక్కడ వారు 350 రు. లు 800 రు. లు ఇస్తున్నారు. మనదగ్గర 7 మిల్లులలో 150 రు.లు అందులో 3 కోఆపరేటివ్ మిల్లులు. లాభాలు విపరీతంగా సంపాదిస్తున్న మిల్లులు కానీ, కార్మికుల కనీస వేతన విషయంలో ప్రభుత్వం వారు అనుసరిస్తున్న పద్ధతి ఎంత ఘోరంగా వున్నదో గమనించండి.

5-20 కాంట్రాక్టులలో నూలు అమ్ముకుంటున్నారు. ఇక్కడగాని, కోయంబత్తూరులోగాని అమ్ముకోవడం జరుగుతోంది. యారన్ ధరలు, కాటన్ ధరలు నిర్ణయం చేయలేకుండా ప్రభుత్వం అసమర్థంగా వుంటే కోఆపరేటివ్ సెక్టారులో గాని, యింకొకచోటగాని కార్మికుల పొట్టలు కొట్టి కొంతమంది దిగమింగడం జరుగుతోంది. కార్మికుల గొంతుకలు కోయడం జరుగుతున్నది. ప్రభుత్వం యీ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఖాదీబోర్డు ఉన్నది. స్టేటు గవర్నమెంటు ఉద్యోగుల జీతాలు ఖాదీబోర్డు ఉద్యోగులకు కూడా వర్తింపు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువు ఉన్నది. దానికి సంబంధించి లేబర్ కోర్టు నిర్ణయం ఉన్నది. మూడు నెలల్లో యివ్వాలని హైకోర్టు నిర్ణయం, డైరెక్షను ఉన్నది. ఇండస్ట్రీస్ డైరెక్టరు రికమెండు చేశారు. అయినా, దానిని అమలు చేయించుకోవడంకోసం ఆ ఉద్యోగులు నిరాహారదీక్షలు చేయవలసివస్తున్నది. ఖాదీబోర్డులో డబ్బు తినేస్తున్నారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు.

ఆర్థిక శాఖామంత్రిగారికి కూడా తెలుసు. ఇక్కడ నుంచి ఖాదీబోర్డుకు పంపించబడిన పెద్దలంతా కూర్చుని పానకం త్రాగినట్లుగా యిష్టం వచ్చినట్లు ఆనేయడం జరుగుతున్నది. చట్టాలు, కోర్టు నిర్ణయాలు పరిశ్రమల శాఖ డైరెక్టరు రికమెండేషన్సు ఉన్నప్పటికీకూడా వారు అక్కడ సత్యాగ్రహాలు చేయవలసిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి?

ఆర్. టి. సి. ఉన్నది. ఇదేదో బ్రహ్మాండంగా చేస్తోందనుకొంటున్నారు కాని నేషనలైజు చేసినచోట డిస్ప్లేస్డ్ ఎంప్లాయీలను ఇంకా తీసుకోలేదు. గుమాస్తాలను అసలు తీసుకోలేదు. ఆర్. టి. సి. వారు ఇప్పుడు లాభాలు సాధించడానికని ఒక ప్రమాదకరమైన పని చేస్తున్నారు. ప్రజలమీద ఈ మధ్య రేట్సు పెంచారు. మొన్న మంగళగిరి తిరునాళ్ళయితే గుంటూరునుంచి బెజవాడకు 1-40 రు.ల నుంచి 2 00 రూపాయలు చేసి—జేబులు కొట్టేసి లాభాలు తెచ్చామని చెబుతున్నారు. వెహికిల్స్ యుటిలైజేషను విషయం చూడటంలేదు. మామూలుగా మోటారు వాహనాలకు 300 కిలోమీటర్లు యుటిలైజేషను కావాలి. 380 మైళ్ళు నడుపుతున్నారు. మూడుసార్లు కంప్లీటు ఓవర్ హాలింగ్ చేస్తే—సి. ఒ. ఘూడుసార్లుకు పెరిగితే ఆ వాహనాన్ని కండెం చేయాలి. కానీ దూర ప్రయాణాలకు యిప్పుడు తుక్కు బస్సులను వాడుతున్నారు. దీనివల్ల ఇప్పుడు వస్తున్నాయనుకొన్న లాభాలు రేపు ఎట్లా కరిగిపోతాయో కూడా గమనంలోకి తీసుకోవాలి. హ్రస్వదృష్టిలో చేసే యీ వ్యవహారం తప్పు పాలసీగా ఉన్నది. దీనిని జాగ్రత్తగా సవరించుకోవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను.

ఇక మెడికోస్ విషయం ఉన్నది. చాకిరీ చేయడం వారి వంతు అసలు డాక్టర్సు ఎక్కడయినా ఏడు గంటలు పని చేస్తున్నారేమో చూడమనండి. వారు ఏదో రెండు గంటలు వుండి పైపైన పని చేసి గాడిద చాకిరీ అంతా యీ పోస్టు గ్రాడ్యుయేట్స్ కూ, హౌస్ సర్జన్సుకూ వదలుతారు. వీరు ఏడు గంటలు పని చేయాలి, డాక్టరులు డబ్బు తింటూవుంటారు. అసలు సివిల్ అసిస్టెంట్ సర్జను చేసే పనికంటే యీ పోస్టు గ్రాడ్యుయేట్స్ చేసే చాకిరీ ఎక్కువ. చాకిరీ చేసే వారికి సంతృప్తి కలిగించకుండా రికామీగా తిని తిరిగే వారికి ఎక్కువ యిస్తుంటే వీరిలో సెంటిమెంటల్ గా ఎంత అసంతృప్తి పెరుగుతుందో ఆలోచించాలి. ఎంత డిస్పరేట్ మూడ్ లో లేకపోతే వారు యిట్లా యాజిటేషన్ లోకి వస్తారో ఆలోచించాలి.

ఎన్. జి. ఓ. ఎసోసియేషన్సు వున్నాయి, సెక్యూరిటీ ఆఫ్ సర్వీసెస్, సీనియారిటీలు, ప్రమోషన్సు విషయాలు వారు చూచుకోవాలి. ఉన్న ఖాళీల మీద ఎంబార్గో పెట్టి ఫిలప్ చేయకూడదన్నారు, ప్రమోషన్సు ఆగిపోయాయి. 10 [ఎ] వారున్నారు. వారిని పర్మనెంటు చేయడం లేదు. ఇటువంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కారం చేయకుండా ప్రతి డిపార్టుమెంటులో కూడా అసంతృప్తిని పెంచుతున్నారు. సర్వీసెస్ లో ఏదయినా ఒక గ్రీవెన్స్ వున్నప్పుడు సెక్రటేరియట్, డిపార్టుమెంటల్ హెడ్స్ లెవెల్ లో పరిష్కారం చేయాలి.

వెంటనే పరిష్కారం చేయకపోతే చాలా అసంతృప్తి పెరుగుతుంది. ఇప్పుడు రెండు ప్రాంతాలకూ రెండు అసోసియేషన్సుగా వున్న వాటిని అట్లాగే కంటిన్యూ చేయకుండా జాయింటు నెగోసియేషన్సు మెషినరీ అయినా పెట్టాలి. రెండు సంఘాలుగా విడివిడిగా కూర్చునే పద్ధతిని యిక సాగనీయకూడదు. వేరు వేరు సంఘాలుగా కాకుండా యిద్దరిని కూర్చోపెట్టి జాయింటు నెగోసియేషన్సును మెషినరీని పెట్టి సర్వీసెస్‌లో యూనిఫైడ్ ఔట్ లుక్ తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి.

ధరల విషయంలోనూ, ఎరువుల పంపిణీ విషయంలోనూ ప్రభుత్వ దిగజారుడు విధానాన్ని గురించి నేను హెచ్చరిక చేయవలసి యున్నది. ఇది చాలా ప్రమాదకర పరిస్థితులకు దోవతీస్తుందని నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. మన రాష్ట్రంలో యీ సంవత్సరం 80 లక్షల టన్నుల వరకూ ఆహార పదార్థాలు పండుతాయని ప్రభుత్వం కూడా అంగీకరించింది. ప్రొఫెసర్ పార్థసారథి, ప్రొఫెసర్ సుబ్బారావు అనే యిద్దరు ప్రొఫెసరులు మూడున్నర ఎకరాల లోపు వున్నవారిని మినహాయిస్తే, ఆ పైవున్న వారినుంచి గ్రేడెడ్ పద్ధతిలో ప్రొక్యూర్‌మెంటు లెవీ చేస్తే కూడా సుమారు 81½ లక్షల టన్నులు వస్తుందని లెక్కవేసి చెప్పారు. రాష్ట్రం మొత్తంమీద ఎంత వస్తుందో చెప్పమంటే లెక్కలు లేవన్నారు మంత్రిగారు. కాని వీరు కాలిక్యులేట్ చేసి చెప్పారు. మిల్లర్సు దగ్గర లెవీ తీసుకున్నా, లేకపోతే గవర్నమెంటు ఓపెన్ మార్కెటు లోకి ప్రవేశించి పేద రైతులు అమ్ముకుంటుంటే అది హోర్డర్సు చేతిలోకి పోకుండా ప్రభుత్వమే కొన్నా.. అటువంటిది 40 లక్షల టన్నుల దాకా వస్తుంది, మొత్తం 80 లక్షల టన్నులవుతుందని మనవి చేస్తున్నాను. రెండున్నర, మూడున్నర ఎకరాలున్న రైతులను మినహాయించి గ్రేడెడ్ పద్ధతిలో ప్రభుత్వం లెవీ తీసుకోవాలి. చిన్న రైతులు అమ్ముకునేది కూడా ప్రభుత్వం కొన్నట్లయితే 15-16 లక్షల టన్నుల వరకూ రావడానికి అవకాశం ఉంటుంది. విశాఖపట్టణంలో స్టాట్యుటరీ రేషనింగు పెట్టితే 6 లక్షల టన్నులు కావాలి. జంట నగరాలలో అయితే 12 లక్షల టన్నులు కావాలి. మిగతా సిటీలకు కూడా మూడు నాలుగు లక్షల టన్నులు కావలసి వుంటుంది. రాష్ట్రం మొత్తం మీద పట్టణానికి 5-6 లక్షల టన్నులు కావాలంటే — వారు బడ్జటు ఉపన్యాసములో 5 లక్షలు యిస్తున్నదానిని 6 లక్షలు చేయబోతున్నామని చెప్పి సంతృప్తి పడడం బాగా లేదు. 27 వేల గ్రామాలలో చౌక డిపోలు పెట్టాలంటే 15 లక్షల టన్నులైనా కావాలి. దానిని ప్రొక్యూర్ చేయడానికి ఫుడ్ కార్పొరేషను మీద ఆధారపడితే వారు మనలను దివాళా తీయిస్తారు. వారిది దండుగమారి ఖర్చులతో కూడిన ఎడ్మినిస్ట్రేషను. అందులో ఫిల్ఫరేజి కూడా ఎక్కువ ఉన్నది. ఫుడ్ కార్పొరేషను మేనేజిమెంటు — చైర్మను కుంభకోణమంతా పార్లమెంటులో కూడా వచ్చింది. ఫుడ్ కార్పొరేషను పెట్టి, బాంకులనుంచి ఎడ్వాన్సులు వారికి యివ్వకుండా ప్రభుత్వమే తీసుకొని యీ 14-15 లక్షలు ప్రొక్యూర్ మెంటు చేయకపోతే రాబోయే కాలంలో యీ పెరిగే ధరలను మనం కంట్రోలు చేయలేము. మనం డిస్ట్రిబ్యూషను మెషినరీని పెట్టుకోవాలి. ఆహారధాన్యాలు

పంచడానికి కో-ఆపరేటివు సొసైటీలుగానీ, ప్రయివేటు డీలర్సుగానీ అజమాయిషీ పెట్టాలి. కార్డు పద్ధతి పెట్టి అన్ని పార్టీలతో కూడిన పాపులర్ కమిటీలను పెట్టి పంపిణీ చేయకపోతే పైనుంచి క్రిందివరకూ యీ దొంగ మార్కెటు నడిచి ఎరువుల మాదిరిగానే ఉంటుంది. ఎరువుల పంపిణీ విషయంలో కూడ పాపులర్ కమిటీలు పెట్టే విషయం ప్రభుత్వం ఆలోచించలేదు. తహాసీల్దారులను, బి. డి. ఓలను గ్రామ కరణాలనూ, గ్రామ మునసబులనూ వాటిలో వేశారు. తహాసీల్దారు నామినేట్ చేసే యిద్దరు ప్రతినిధులు ఉంటారట, కన్స్యూమర్సుకు సంబంధించిన విషయంలో — ఒక పార్టీ మీద ఒక పార్టీకి నిఘా ఉండేటట్లు చేయాలి. పంపిణీ ఆ విధంగా చేయకపోతే ప్రమాదం వస్తుందని చెబుతున్నాను. ఈ వేళ తీర్పు వచ్చింది. 1951 ఎగ్రిమెంటు నుంచి ఈరోజు వచ్చిన తీర్పువరకు మనకు వచ్చిన బావాషా నీళ్ళు తగ్గినమాట వాస్తవం. రేపు మనం అనుకున్న పద్ధతిలో నీళ్ళు లేకపోయినా, రాకపోయినా, వర్షాభావం వచ్చినా, మనం ఒక్కరమే నష్టపడే ప్రమాదం ఉందేమో పరిశీలించి క్లారిఫికేషన్స్ అడుగవలసి ఉంటుంది. సభ్యులందరిని అన్ని పార్టీలవారిని కాన్ఫిడెన్స్‌లోనికి తీసుకుని చేయవలసి ఉంది. అయితే రీజినల్ ఫీలింగ్స్ తెచ్చి అందరూ కొట్టుకునే పరిస్థితిమాత్రం తేవద్దు. ఇప్పటికే నష్టపడ్డాం. మనం క్లారిఫికేషన్స్ ద్వారా న్యాయం జరిగే ప్రయత్నం చేయాలి. అదేసమయంలో ఉన్న నీటినిగురించి తగాదాలు పడకుండా జాగ్రత్తగా సర్దుకునే ప్రయత్నం చేయాలి. వెనుక ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కృష్ణాపెన్నారు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నందికొండ కావాలని ఆందోళన చేసిన సందర్భంలో రాయలసీమవారు ఒక అనుమానం వెలిబుచ్చారు. కృష్ణాపెన్నారు ప్రాజెక్టు క్రింద మాకు 6 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయి. నందికొండకు తీసుకుపోతే మాకు నష్టం వస్తుందికదా అన్నారు. రాజోలిబండ కెనాల్ ద్వారా కాని, కె. సి. కెనాల్ ద్వారా కాని, శ్రీశైలంద్వారా కాని యేర్పాటుచేసి మీకు నష్టం జరుగకుండా చూస్తామని ఆనాడు నచ్చచెప్పడం జరిగింది. నందికొండ నందికొండ అని ఒక మాజీ మంత్రి అన్న సందర్భంకూడా ఉంది. ఆవిధంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకిస్తున్న వారిని రాయలసీమ ప్రజలను జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కలుపుకుని రావడం జరిగింది. వారుకూడా నందికొండను బలపరచడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు వారికి న్యాయం జరుగవలసి ఉంది. రాజోలిబండవద్ద కాలువ త్రవ్వితే మరొక లక్ష ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. శ్రీశైలం నీళ్ళను వెనుక కృష్ణాపెన్నారు ప్రాజెక్టుక్రింద అనుకున్న తూర్పు పశ్చిమ కాలువలపైపు మళ్ళించినట్లయితే మూడు లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంది. అటువంటి అవకాశం తప్పనిసరిగా కల్పించాలి. నాగార్జునసాగరుకు సంబంధించినంతవరకు మనం చాలా జాగ్రత్తగా ఆలోచించవలసి ఉంది. సాగరు ప్రారంభించినప్పటినుంచి ఒంగోలు జిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. చాలా యిబ్బందులు పడుతున్న సందర్భంలో నెల్లూరు తాలూకాలోని కొన్ని తాలూకాల ప్రజలుకూడా ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇంకా రెండు మూడు పంటలు పండించుకోవాలని ఆలోచించే నాగార్జునసాగరు క్రింద ఇప్పుడున్న ఆయకట్టుదారులకు వత్తాసు యిస్తే వారికి అవకాశం ఉండదు.

ఒక ప్లాన్ ప్రభుత్వం ఆలోచించాలి. ఆ ప్రాంతంలోని ప్రజలను అందరిని కూర్చో పెట్టి చెప్పాలి. నాగార్జునసాగరు క్రింద ఇరిగేటెడ్ డ్రై ఎంత సాధ్యమైతే అంతా ఇవ్వాలి. మాగాణి అయితే తప్ప పనికిరాని ప్రాంతాలను మినహాయించి మిగతా ప్రాంతాలన్నింటికి ఇరిగేటెడ్ డ్రై ఇస్తే చాలా లాభసాటిగా ప్రత్తి, మిర్చి, పొగాకు వంటి పంటలు పండించుకోవచ్చును. చాలా ఆదాయం వచ్చే పంటలు. వాటర్ మేనేజిమెంటు చాలా జాగ్రత్తగా ఉండాలి. అవసరమైతే డ్రైనేజివల్ల సీపేజి లేకుండా చేసుకోవాలి. ఒంగోలుకు నీళ్ళు యిచ్చే ప్రయత్నం చేయాలి. తెలంగాణా ప్రాంతాన్ని తీసుకుంటే ఇదివరలో 795 లక్షల ఎకరాలను అనుకున్నది 520 లక్షల ఎకరాలకు ఇచ్చారు. అవసరమైతే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారాగాని హైలెవెలు కాలువలద్వారాకాని ఏర్పాట్లు చేసుకోవాలి. సాగు డెల్టా దెబ్బతినకుండా వెంటనే పులిచింతల ప్రాజెక్టును కడితే 100 టి.ఎమ్.సి కి అవకాశం వుండే పునాదితో కడితే అనుకున్న నీరు వస్తుంది. 260 టి. ఎమ్. సి. వరకు వచ్చే అవకాశంకూడా ఉంది. ఈలోపల గోదావరి నీటని డైవర్ట్ చేసుకునే పథకం వేసుకోవాలి. అంత బాధ్యత చేపట్టాలంటే రాష్ట్రంలో తగాదాలు లేకుండా అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలంటే మనకున్న వనరులతోనే చేస్తాం అనుకుంటే పొరపాటు. కేంద్రంనుంచి తెచ్చుకునేది తెచ్చుకుని మన వనరులనుకూడా పెంచుకోవాలి. మన వనరులు పెంచుకునే మార్గంకూడా చెబుతాను. 400 కోట్ల రూపాయలు అగ్రికల్చరల్ ఇన్కం టాక్స్వల్ల వస్తుందని కేంద్రంలో ఆర్థిక శాస్త్రవేత్తలు లెక్కలు చెప్పిన ఘటనలున్నాయి. ప్లానింగ్ కమిషన్ చేసిన సిఫార్సులు ఉన్నాయి.

ప్రభుత్వం పెట్టుబడులను సమకూర్చి నీటి వనరులు, ఎరువులు, సబ్సిడీలు ఇతరత్రా ఇచ్చే విద్యుచ్ఛక్తి సరఫరా, ట్రాక్టర్లు వంటి సదుపాయాలు కలుగజేసి అభివృద్ధిలోనికి తెచ్చిన ధనిక రైతాంగం ఉన్నారు. వారినుంచి రాబట్టి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నం చేయాలి. ఇదే పద్ధతి పరిశ్రమలకు కూడా మార్గం కావాలి. వీటిని ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తే తప్ప ప్రయోజనం లేదు. లేకపోతే తీవ్రమైన సమస్యలతో ఊబిలో దిగబడిపోతాం. మౌలికమైన మార్పులు లేకుండా అంకెలవల్ల లాభం లేదని వీటిని దృష్టిలో పెట్టుకుని ఆలోచన చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. కాశయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఈనాడు వోట్ ఆన్ ఎకౌంట్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటును పరిశీలిస్తున్నాము. దేశంలోను, రాష్ట్రంలోను ఇటీవల కొన్ని మాసాలుగా వచ్చిన రాజకీయ పరిణామాలు, అనేక రంగాలలో ప్రజలలో ఏర్పడిన తీవ్రమైన భావాలు ఇవన్నీ మనకు బాగా తెలుసు. అంతే కాకుండా మన రాష్ట్రంలో 1969 నుంచి దురదృష్టవశాత్తు కలిగిన పరిణామాలవల్ల మనం ఆర్థికంగా ఎంత క్రుంగిపోయామో కూడా తెలుసు. ఈనాడు ఒక సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని మొదటి సారిగా ఆంధ్ర ప్రదేశ్ సమైక్య రాష్ట్రంగా సుస్థిరంగా వుంటుందనే ఆశ, విశ్వాసం రాష్ట్రంలోని ప్రజలకే కాకుండా యావత్ భారత దేశంలోను కలిగింది. అటువంటి తరుణంలో ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నాడు దేశంలోని ఆర్థిక పరిస్థితుల ప్రభావం దేశంలో పెరిగిపోతున్నధరల ప్రభావం, వీటినుంచి

మన రాష్ట్రాన్ని వేరుగా ఉంచడం సాధ్యంకాదని మనం అంగీకరించవలసి ఉంది. పెరిగిపోతున్న ధరలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే బాధ్యత వహించవలసి ఉంటుందని అంటే, కొంతవరకు బాధ్యత వహించడం సబబేమో కాని పూర్తిగా రాష్ట్రప్రభుత్వానిదే బాధ్యత అంటే సబబు కాదని నేను అభిప్రాయపడుతున్నాను. దేశం మొత్తంమీద ఆర్థిక పరిస్థితికూడా అధికారంలో ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే బాధ్యత, లేదా అధికారంలోవున్న ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని బాధ్యత అనుకోడం సరైనది కాదు. అనేక సంవత్సరాలుగా దేశంలో ఉంటూ వస్తున్న పరిస్థితులు, వాటి ప్రభావం అన్నింటిని మనం ఆలోచన చేయవలసి ఉంది. అంతేకాని ప్రధానమంత్రినో, ముఖ్యమంత్రినో ముద్దాయిలుగా భావించడం న్యాయం కాదని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. అనేక సంవత్సరాలుగా మన దేశంలో వచ్చిన ఆర్థిక ప్రణాళికలు, కార్యక్రమాల ఫలితంగా ప్రజలలో ఉన్న సాంప్రదాయాలు, మూఢ నమ్మకాలు, ప్రభుత్వ యంత్రాంగంలోని లోపాలు వీటన్నింటి కారణంగా ఈనాడు జటిలమైన పరిస్థితి వచ్చిందని నేను అభిప్రాయపడుతున్నాను. కాబట్టి ఈ పరిస్థితిని అంతటిని ఒకసారి సమీక్ష చేస్తే యిది ఒక విష వలయంవలె 5-40
కనిపిస్తున్నది, దీనికి మొదలు ఎక్కడో చివర ఎక్కడో తేల్చుకోలేని పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులనుంచి బయటపడాలనే కోరిక, ఆలోచన ఈ దేశంలో అన్ని పక్షాల వారికి ప్రజా జీవితంలో పని చేస్తున్నవారందరికి ఉంది. కేవలం ప్రతిపక్షాలలో ఉన్నవారికి మాత్రమే కాదు. వారు మాత్రమే ఆలోచిస్తున్నారు అధికారంలో ఉన్నవారు ఆలోచించడం లేదనుకోవడం సరియైన విషయం కాదు. స్వపక్షమైనా అధికారపక్షమైనా ప్రజా జీవితంలో ఉన్నా లేకపోయినా దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ నాడు ఉన్న ఆర్థిక సంక్షోభం గురించి ఆందోళన ఉన్నది. ఆర్థిక సంక్షోభం నుంచి ఏ విధముగా బయటపడాలి అనే ఆతృత ప్రతి ఒక్కరిలో కనిపిస్తున్నది. ఈ ఆర్థిక సంక్షోభం గురించి పరిశీలన చేసినప్పుడు ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా ఆలోచన చేస్తున్నారు. దీనికి కారణం గురించి ఎవరికి తోచిన ఆలోచన వారు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడం కోసం భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి నాయకత్వంలో కృషి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాయశక్తుల కృషి చేస్తున్నవి. ఈ నాడు ఒక విమర్శ దేశంలో అన్ని చోట్లా కన్పిస్తున్నది. అసలు ధరలను అదుపుచేసే శక్తి ప్రభుత్వాలకు ఉందా లేదా అనే సంశయాన్ని సామాన్య మానవుడు వెలిబుచ్చుతున్నాడు. అదుపు చేయగలిగే శక్తి కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వాలకు గాని ప్రభుత్వ యంత్రాంగానికి గాని సంపూర్ణంగా ఉందా? ఉన్నట్లయితే ఎందుకు అదుపు చేయలేకపోతున్నారు? ఆతృత ఆలోచన ఉన్నప్పటికి కూడా ధరలను ఎందుకు అదుపులో ఉంచలేకపోతున్నారు అనే విమర్శ వింటున్నాం. అయితే ఈ నాడున్న తీవ్రమైన పరిస్థితికి ఉన్న కారణాలు సామాన్య జనానికి అన్నీ తెలిసినా తెలియకపోయినా హెచ్చు భాగం మనకు అందరికి తెలిసినటువంటివి. గత మూడు నాలుగు సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో సరియైన వర్షాలు లేకపోవడంచేత కాటక పరిస్థితులు ఏర్పడి ఉత్పత్తి

తగ్గిపోవడం దీనిమూలంగా యిబ్బందులు పడడం దీని ప్రభావం కూడా బడ్జెటులో ధరల మీద ఉంది. ప్రజల ప్రధానమైన దృష్టి పంపిణీ విధానం మీద ఉందంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ఈ నాడు దేశంలో రాష్ట్రంలో విన్పిస్తున్న విమర్శలలో ప్రధానంగా పంపిణీ విధానంలో ఉన్న లోపాలు, ఈ విషయంలో బాధ్యత వహించిన అధికార యంత్రాంగం లోపమే ప్రజలకు కనపడుతూ ఉంది. దానివల్ల అనేకమైన విమర్శలకు ప్రభుత్వం గురి కావలసి వస్తున్నది. ఇక ప్రభుత్వ యంత్రాంగం గురించి చెప్పుకోవలసి వస్తే ఈ యంత్రాంగం క్రమ క్రమంగా సమాజంలో దిగజారుడుతనం ఏ విధముగా ఉందో అదే విధముగా ప్రభుత్వ యంత్రాంగంలో కూడా దిగజారుడుతనం కన్పిస్తున్నది. అందువల్ల ప్రజల విమర్శలు చాల హెచ్చుగా వినవలసిన పరిస్థితి వస్తున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం కంట్రోలు వస్తువుల అన్నింటి పంపిణీ విధానం గురించి అనేకమైన చర్యలను తీసుకుంటూ ఉంది. ఎరువుల పంపిణీలో సిమెంటు పంపిణీలో చక్కెర పంపిణీలో యితర వస్తువుల పంపిణీ విషయంలో తగిన చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల కొన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లు ఎరువుల బ్లాకు మార్కెట్టు చేసినవారికి మీసా చట్టం క్రింద అదుపులో తీసుకోవడం హర్షించదగిన విషయం. అదే విధముగా రాష్ట్రంలో అనేక సంవత్సరాలనుంచి బ్లాకు మార్కెట్టు చేస్తున్నవారి మీద కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ రూపంలో ముందుకు వస్తే ప్రజల సహకారం సంపూర్ణంగా దొరకుతుంది. బ్లాకు మార్కెట్టు చేసినవారిని ధైర్యంగా నడి బజారులో పట్టి అధికారులకు అప్పచెప్పే మంచి వాతావరణం కలుగుతుంది. అందువల్ల ఈ చర్యలపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతున్నాను. భూసంస్కరణల విషయంలో ప్రజలు చాల కాలంనుంచి ఎదురు చూస్తున్నారు. సవరణ బిల్లు చేశాము. కేంద్ర ప్రభుత్వం చేత వెంటనే ఆమోదింపచేసి వీలైనంత తొందరగా భూసంస్కరణలను అమలులోకి తీసుకురావలసిన అవసరం ఉంది. బంజరు భూముల పంపిణీ కార్యక్రమం లాండ్స్ క్రాష్ ప్రోగ్రాం అసైనుమెంటు కార్యక్రమం అసంపూర్ణంగా ఉంది పూర్తి చేయవలసిన అవసరం ఉంది. షెడ్యూల్డు క్యాస్టున్, హరిజన, గిరిజన, యితర వెనుకబడిన జాతులకు ప్రత్యేకంగా కార్పొరేషను ఏర్పాటు చేసి అభివృద్ధికోసం ప్రభుత్వం కార్యక్రమం తీసుకుంది. ఈ కార్యక్రమం కూడా చివర వరకు సాగగలదనే విశ్వాసం కలుగుతున్నది. గత సంవత్సరం 10 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో హరిజనులకు, గిరిజనులకు ఇండ్లను నిర్మాణం చేసే కార్యక్రమం తీసుకున్నారు. ఈ సంవత్సరం అది ఉండదనే అనుమానం కనిపిస్తున్నది. అట్లా కాకుండా ఈ సంవత్సరం కూడా హరిజనులకు గిరిజనులకు హౌసింగ్ కార్పొరేషను సందర్భంలో ప్రతి యింటికి 1800 రూపాయలని కాకుండా 3 వేల రూపాయలయినా యిప్పించి హరిజన గిరిజనులకు మంచి యిండ్లు కట్టించే కార్యక్రమం తప్పనిసరిగా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత ఇండ్ల స్థలాల కార్యక్రమం కూడా చిత్తశుద్ధితో ఏప్రిలు 1 వ తేదీనుంచి ముమ్మరంగా తీసుకోబోతున్నారు. సంతోషం. అదే విధముగా 50 బి భూములు యిదివరకు పట్టాలు చేసుకొనడానికి అవకాశం ఏదయితే ఉండేదో

అది తిరిగి యివ్వడం జరిగింది. కాని క్లాజు 50 (బి) క్రింద పెద్ద భూస్వాములు బదలాయించి భూసంస్కరణల నుండి తప్పించుకోడానికి ఎటువంటి అవకాశమూ లేకుండా ప్రభుత్వం చర్య తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ దీనిని బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా! మనం 5 వ ప్రణాళిక ఆరంభంలో ఉన్నాం. క్రొత్త బడ్జెటును ప్రవేశపెడుతూ ఈ సందర్భంలో ఆర్థికశాఖామాత్యులు పరిస్థితి సాధారణ పరిస్థితిలో ఉందనేటటువంటి సంతృప్తి వెలిబుచ్చుతూ ప్రారంభించారు. ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. ఏ మంత్రులు ఎంత శక్తిమంతులు అయినప్పటికి ఈనాడు మన దేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభపరిస్థితుల నుంచి బయటపడడానికి మంచి మార్గాన్ని చూపగలరనే విశ్వాసం నాకు బొత్తిగా లేదు. ఒక విషయం మాత్రం స్పష్టం. మంత్రిగారు అనేకమైన అంశాలను తడిమారు. కాని వాటికి యిచ్చిన నిర్వచనం పరిష్కార మార్గాలు భిన్నంగా ఉన్నాయి మనకు ఈనాడు వ్యవసాయోత్పత్తి పెరిగినట్లుగా చెప్పారు. కాని ఒక వాస్తవం మాత్రం దాచిపెట్టారు. వాస్తవం ఏమిటంటే వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో పడింది. ఉత్పత్తి కొద్ది టన్నులు పెరిగినప్పటికి వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడులు దుస్థితిలో ఉన్న విషయం చెప్పలేదు. అప్పులు తెచ్చుకోవడం వడ్డీలు నాగులు ఎక్కువగా పెరిగిన విషయం వారు చెప్పలేదు. ఎరువుల విషయం 50 రూపాయలు ఖరీదుచేసే యూరియా 250 రూపాయలకు కొని ఏ విధముగా సాగుచేశాడనే విషయం పట్టించుకోలేదు. ఈ విధమైన కాంట్రడిక్షన్సు ఉన్నవి. ఇవన్నీ తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనాలు తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. రెండవవైపు ఆహారధాన్యాలు పెరుగుతున్నాయనడం గ్రామసీమలలో కిలో 1-60 ముతక బియ్యం. మంచి బియ్యం రెండున్నర రూపాయలు కిలోవరకు యిప్పుడే ధర ఉన్నప్పుడు నాలుగు నెలల తర్వాత ఏ తారాస్థాయికి ధరలు చేరుకుంటాయో చెప్పనవసరంలేదు. కాబట్టి అతి తీవ్రమైన ఆహార కొరతను మనం ఎదుర్కోబోతున్నామని మంత్రిగారు గుర్తించవలసిన అవసరం ఉంది. రెండవవైపు పారిశ్రామిక సంక్షోభం గురించి వారు చెప్పారు. పారిశ్రామిక వస్తువులు జీవితావసర వస్తువుల ధరలు చాలా తీవ్రంగా ఉన్నాయి. రివ్యూ ఆఫ్ ది స్టేట్ ప్లాన్ అండ్, ఎకనామిక్ ట్రెండ్స్ అనే పుస్తకం ధరల పెరుగుదలను సూచిస్తున్నది. ఉదాహరణకు నేను కట్టుకున్న ధోవతి 6 మాసాల క్రితం 40 రూపాయలకు కొన్నాను. ఇప్పుడది ధర అడిగితే 105 రూపాయలకు అమ్ముతున్నది. ఈ రకంగా ప్రతి చిన్న వస్తువు ధర పెరుగుతున్నది. సబ్బు సుమారు 15 రోజులు 20 రోజులు క్రితం ఒక రూపాయ ఉండేది. ఈరోజు రూ. 1.50 లకు పెరిగింది. ఇంత తీవ్రమైన ధరలతో జనం బాధపడుతున్నారు. ప్రొక్యూర్‌మెంటు 6 లక్షల టన్నులు చేస్తున్నామన్నారు. అది గవర్నమెంటు టెంపరరీగా సప్లయి చేసిన రేషను మాత్రం కావచ్చు. కాని ప్రజావసరాలు తీరడానికి 6 లక్షల టన్నులు ఏమాత్రం సరిపోవు. ప్రజలకు సరిపోయే ఆహార ధాన్యాలు సప్లయి చేయాలంటే నా సూచన ఏమిటంటే ఏక్ ఫసలా తరి 15 ఎకరాల వరకు దోఫసలా తరి 10 ఎకరాల వరకు ఉన్న రైతుల నుంచి వారి తిండి

ఖర్చులకు వ్యవసాయ ఖర్చులకు సరిపోయేటంత ధాన్యం ఉంచి తక్కినది మొత్తం నిర్బంధంగా గవర్నమెంటు ప్రొక్యూర్‌మెంటు చేయాలి. మిగిలిన వారినుండి స్వేచ్ఛా మార్కెట్టులో కొనవలసిన అవసరం ఉంది. ఆ విధముగా తీసుకుని గవర్నమెంటు ప్రజలకు కిలో రూపాయి చొప్పున సబ్సిడీ యిచ్చి బీద ప్రజలకు సప్లయి చేయవలసిన అవసరం ఉంది. కిలో రూపాయి చొప్పున పేద ప్రజలకు సరఫరా చేయాలనే పాలసీని ప్రభుత్వం చేపట్టి అమలుచేయాలని మనవిచేస్తున్నాను.

5-50 ధరల పెరుగుదల దేశము మొత్తము పైన, ప్రపంచము మొత్తముపైన వున్నదని ఆత్మసంతృప్తిని మంత్రిగారు వెలిబుచ్చారు. ఇప్పుడు రెండు రకాల ఆర్థిక వ్యవస్థలు వున్నవి. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఇది జరుగుతోందనేది వాస్తవము. సోషలిస్ట్ వ్యవస్థలో ఇది లేదు. ఈ విషయాన్ని యు.యన్.ఓ ఏర్పాటు చేసిన సబ్-కమిటీ తమ పరిశీలనా నివేదికలో సుస్పష్టముగా వివరించారు. కాబట్టి ధరల పెరుగుదలకుగాని, ఆహార కొరతకు కాని కారణము ప్రపంచము మొత్తము పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్రమైన సంక్షోభములో చిక్కుకొనడమే. ఇప్పుడు అంతిమ దశకు చేరుకొన్నది. దాని భాగముగా మనము ఇండియాలో పెట్టుబడిదారీ ఆర్థిక విధానమును చేపట్టాము కాబట్టి భూస్వామ్య ఆర్థిక సంబంధాలు అమలులో వుంచుకొనే విధానములో ఆలోచన చేస్తున్నాము కాబట్టి మనము అతి తీవ్రమైన సంక్షోభములో పడి వున్నాము. వర్షాభావమనో, పెట్టుబడి తక్కువ అనో చెప్పేవి ఆత్మసంతృప్తికోసము చెప్పే విషయాలు తప్ప మరొకటి కాదు ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను సమూలముగా తుడిచి పెట్టనంత కాలము దీనిని అరికట్టడము సాధ్యము కాదు. కరువు కాటకాలను ఎదుర్కొనడము సాధ్యము కాదు. గుత్త పెట్టుబడిదారుల ఆస్తులను, విదేశీ సామ్రాజ్యవాదుల ఆస్తులను పూర్తిగా చేతపట్టాలి. టోకు, విదేశీ వ్యాపారమును జాతీయము చేయాలి. కాయకష్టము చేయనివారి నుండి మొత్తము భూమినంతా తీసుకొని పేద ప్రజలకు, కాయకష్టము చేసేవారికి పంచవలసిన అవసరము వుంటుంది. ఆ పని చేసినపుడే అది సాధ్యమవుతుంది లేకపోతే సాధ్యము కాదు. భూసంస్కరణల గురించి ఏమి చెప్పినప్పటికి అది వచ్చేది కాదు; వచ్చేది కాదు కాని పేద ప్రజలు పోయి ఆ భూములను ఆక్రమించుకొంటారు. ప్రభుత్వము పోలీసులను పంపకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. బంజరు భూములు ఆక్రమించుకొని వుంటే వాటిని వారికి ఇవ్వాలా వద్దా అని విచక్షణ చేసినట్లుగా భూస్వాముల భూముల విషయములో ఆ మాత్రము కన్సెషన్ చూపిస్తే సంవత్సరము లోపల భూసంస్కరణ సమస్య పరిష్కారమవుతుంది. ఎక్కువ, తక్కువ సంగతి తరువాత చూసుకొనవచ్చును. ఉద్యోగులకు సంబంధించి వాస్తవమును మరుగు పరుస్తున్నారు. ప్రతి డిపార్టు మెంటులో 10 శాతము ఉద్యోగులను తీసుకొనకూడదని వుంది. దానిని రద్దు చేయాలి. సెప్టెంబరులో ఒక జి. ఓ. తీసారు. మరల ఆర్డర్సు ఇచ్చేవరకు తీసుకొన కూడదనే నిషేధము అట్లాగే వుంది. కొత్తగా ఉద్యోగాలు యిచ్చే విషయం లేదు. హాఫ్ ఎ మిలియన్ జాబ్ స్కీమ్ క్రింద ఒకరికో, అరకో దొరకడమువల్ల ప్రజలు చాల బాధపడుతున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల దుస్థితి వేరే చెప్పనక్కరలేదు. డబ్బు తీసుకొని పనిచేసే చోట ఎక్కువ బాధపడు

తున్నారు. గింజల రూపేణా తీసుకొనేచోట ఒక విధంగా నడుస్తున్నదనుకోండి. డబ్బుఎక్కువగా చలామణిలోకి వచ్చినదికాబట్టి గింజలరూపేణా యివ్వడము తగ్గినది. ప్రజలను నొప్పించకుండా పన్నులను వేసే విధానమును ప్రభుత్వము చేపట్టినది. ఆర్డినెన్స్‌ల ద్వారా పన్నులను హెచ్చించడము జరుగుతున్నది. ఈ పన్నులభారమును/సామాన్య ప్రజానీకము మోయలేక ఎంతో బాధపడుతున్నారు. కేటాయించిన డబ్బును స్పిల్ ఓవర్ వర్క్సుకి మాత్రమే కేటాయిస్తున్నారు. పెరుగుతున్న ధరల వల్ల ఏవిధమైన పరిణామాలు వస్తాయో చెప్పలేము. నాలుగవ పంచవర్ష ప్రణాళికకు పట్టిన గతే ఐదవ ప్రణాళికకు పట్టితీరుతుంది. బూర్జువా వ్యవస్థ, సామ్రాజ్య వాద తత్వమునుంచి బయటపడడానికి కావలసిన, సోషలిస్ట్ విధానానికి సంబంధించిన ఉత్పత్తి సాధనాలు ప్రజల యాజమాన్యానికి కావలసిన చర్యలు తీసుకొనకుండా వున్నంత కాలము పందికొక్కు కన్నములో మందు వేసినట్లుగానే వుంటుంది. పొదుపును గురించి చెప్పవలసిన అవసరము వున్నది. తలకు మించిన భారమును వేసుకొంటున్నారు. గవర్నరు ఆఫీసు క్రింద రు. 8,36,000 లు, లెజిస్లేటివు కౌన్సిల్ క్రింద 9 లక్షల 24 వేలు, రెవెన్యూ బోర్డ్ క్రింద రు. 20 33 80076, ఫామిలీ ప్లానింగ్ క్రింద 13,73,000 లు పాడు చేస్తున్నారు. ఫామిలీ ప్లానింగ్ డిపార్టుమెంటు వారు మగవారిని మగవారిక్రింద, ఆడవారిని ఆడవారిగా వుండనివ్వడము లేదు. ఈ ఆఫీసులన్నింటిని రద్దు చేస్తే 51 లక్షల చిల్లర మిగులుతుంది. పెద్ద ఉద్యోగుల ఆదాయాలపైన సీలింగ్ పెట్టండి, ఎట్టి పరిస్థితులలోను నెలకు రూ. 2000 లకు మించకుండా చేయవలసిన అవసరము వుంది. సూపర్‌న్యూమరరీ పోస్ట్సు అనేకమువున్నవి. ఐజిపి వున్నారు. ఫస్ట్ అసిస్టెంట్ ఐజిపి వున్నారు. ఇప్పుడు సెకండ్ అసిస్టెంట్ ఐజిపి. వచ్చారు. చాలా డిపార్టుమెంట్సులో ఈ రకముగా అవసరము లేని పోస్ట్సు వుంటున్నవి. పై వర్గాల వారిని సంతృప్తి పరచడానికి నింపే విషయము తప్ప మరొకటి కాదు. వీటిల్లో పూర్తిగా మార్పులు తీసుకురావలసిన అవసరము వుంది. 4 వ ప్రణాళికాకాలములో మన రాష్ట్రములో 19 శాతము ఖర్చు పెరుగుదల వుంటే దేశము మొత్తము మీద కొన్ని రాష్ట్రాలలో పెరుగుదల చూచినపుడు 62 శాతమని మంత్రి గారే చెప్పారు. కొన్ని రాష్ట్రాల విషయములో పెరుగుదల ఎంత ఎక్కువగా వున్నదంటే, 117 శాతము వుంది. అంటే రాష్ట్రాభివృద్ధి మీద వీరికి శ్రద్ధ లేకపోవడమా ఏమిటి? కేంద్రము దయా దాక్షిణ్యాలపైన బ్రతికేబదులు కేంద్రమునుంచి పూర్తి అధికారములను తీసుకోవాల్సి వుంటుంది. కేంద్రముచేతుల్లో విదేశీ వ్యవహారాలు, రక్షణ, కరెన్సీ, కమ్యూనికేషన్స్ వుంచుకొని మిగతావి రాష్ట్రాలకు అప్పగిస్తే మనకువుండే ఆర్థిక వనరులతో మనము ముందుకుపోవడానికి అవకాశము వుంటుంది. ఎన్నికలు వస్తున్నవి కాబట్టి ఓట్ ఆన్ అక్కౌంట్ ప్రవేశపెట్టామన్నారు. ప్రజలు వారికే ఓటు యిస్తున్నారని అనుకోవచ్చును. అందువల్లనే అందరూ వారి సంస్థలోనే చేరుతున్నారనుకొనవచ్చును. కాని ఎప్పుడూ అట్లా వుండదు. ప్రజలు ఓటు చేసేవిధానమును బట్టి ప్రొపోర్షనల్ రిప్రజెంటేషన్ పెట్టాలి. ప్రజలకు రైట్ ఆఫ్ రీకాల్ పెట్టాలి. ప్రభుత్వము దగ్గర వుండే వెండి, బంగారాలు, వ్యవసాయక, పారిశ్రామిక వుత్పత్తుల నాధారముగా చూసుకొని 3 రెట్ల వరకు కరెన్సీని అమలులో వుంచితే ఈ

ఇన్‌ఫ్లేషన్ ఉండదు. డెఫిసిట్ ఫైనాన్సింగ్ పద్ధతిని అవలంబించడమువల్ల ఇన్‌ఫ్లేషన్ ఏర్పడుతున్నది. అనుకొన్న రు. 48.09 కోట్ల రివిన్యూ తరుగు బదులు, రివిన్యూ రివిన్యూ మిగులు రు. 4.26 కోట్లు అని లెక్కలవలన తేలింది అన్నారు. అది ఎట్లా జరిగింది? కట్టవలసిన చెరువులు కట్టబోవడం మాని, పథకాల అమలులో జాప్యం కలగటంవలన రివిన్యూ ఖర్చులో [illegible] లు ఏర్పడటం జరిగింది. ఈ దుస్థితి పోవడానికి జమీందారీ, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించవలసిన అవసరము వుంది. అంతవరకు ఆర్థిక సంక్షోభము తొలగదని మనవి చేస్తున్నాను.

6.00 Sri H. Satyanarayana (Adoni) :—Mr. Speaker Sir, at the outset I would like to congratulate the Finance Minister for one thing. Though there is bouyancy in the agricultural sector, the Finance Minister does not run away with that bouyancy. He is very complacent. For that I will have to congratulate him. He goes very slowly but with firmer steps. At the same time, I would like to point out one or two things which are absolutely essential for the improvement of industrial sector.

As the Finance Minister has rightly said there is no appreciable increase in the industrial production. As you all know, for the increase in industrial production, the most important and premordeal thing is electricity. Unless we have got electricity we cannot have any industries. So I take this opportunity to request the Government to see that Projects like Srisailam which are scheduled to commission the first stage somewhere in 1977 or 1979, let them be commissioned a head of the schedule in which case we may have the opportunity of the industrial enterpreneurs to come forward and start industries because I know a number of industrialists have gone to Karnataka because we do not have electricity. Here for that sake, I am just urging the Government to start at least mini-thermal projects in places like Rayalaseema which is industrially backward.

Further, I would like to urge the Government also to see that 15% subsidy is given to all places in Rayalaseema. There is no point of identifying certain places as industrially backward. For industry to come up it is not merely the backwardness of the area but also the factors like the nearness of the Railway Station, availability of capital and availability of industrialists coming forward all these have to be taken into consideration. If these things are taken into consideration, I feel that Adoni is the place which richly deserves this 15% subsidy from the Central Government and I urge the Industries Minister—unfortunatly he is not here to recommend to the Central Government of this entitlement to 15%.

I would like to say something about the Rajolibanda Scheme Many people know that this Rajolibanda right canal scheme was there for the last 10 years or 15 years, if I am right. When this Scheme is taken up, perhaps, we will be able to give water to the additional acreage of 15,000 acre . This will entail only about Rs. 2.2 crores. We need not spend anything on the Headworks are already there. Now that the Krishna water dispute is over, the Government con very well take up the investigation of the right side canal,

About education, I am very happy that 7 or 8 junior colleges will be opened from the next academic year. I hope one junior college for women at least is opened at Adoni.

The Finance Minister has ensured that there will be two Dairy Farms in Kurnool District. I would like to state that there is already an enclave of Dairy Farm in the village Vanamala. This may be very usefully converted into a big Dairy Farm or at least a Milk Chilling Centre. I would like that all these issues may be borne in mind by the Hon'ble Minister and do all that can be done in this matter. Thank you very much.

Sri Ch. Parasurama Naidu :— Mr. Speaker Sir, I see that a very able administrator has sought to present, with all his skill, the brief budgetary provisions so as to present a picture of very hopeful future for the State. To that extent, while I congratulate him, I am really satisfied.

There is no doubt, an attempt is also made to make the best utility out of the expected financial accretions as a result of the Sixth Finance Commission Awards. There was also doubt an attempt at the utilisation of the available finances for better purposes and profits. Yet, Sir, the situation being what it is, I have to express myself in very strong terms, that the fundamental problems vitiating the entire economy of this State and of the Country have not been touched. Unless they are touched and unless they are tackled, we are not in a very safe position. The economy of the country is such that any moment we are likely to be locked up by explosive factors. Warning which is being given is already there. It is an affront in our face. Andhra Pradesh itself had given the warning. Gujarat had repeated it. Bihar has started and U. P. is also about to be ignited.

Again we have to-day, in our State, an illustration to the distemper and the disorder and disrespect for all values and they had over taken the population and over-taken the people. So, right causes have to be dealt with. Fundamental problems have dealt with.

The biggest of our problems is the population problem· The population is mounting by crores. Every year a crore of population is added. Every year a crore of persons are demanding food, amenities cloth and all human necessities, cloth and all human necessities. Every year a crore of people are demanding employment also. What is being done to tackle this problem ? Only lip sympathy is given. Unless radical measures are taken, courage of conviction is shown and unless this problem is dealt with, no other problem can be dealt with.

Employment cannot be solved. What is the investment that is being made ? It is the most unremunerative investment. Merely because persons are clamouring for employment, persons are demanding employment, 5 lakhs of jobs have been created and they are all absorbing into schools and they are all absorbing to whatsoever added to the production side. When there is given amount of wealth in the country and when it is commensurate with the currency that

has been floated, then only the prices will be under control. But what is being done, Sir ? Crores of currency have been floated in the air.

Production is falling day by day and I have to say that we have commenced with a reverse process. Heavy industry is sought to be brought into picture· The basic industry in this country is agriculture. Agriculture has to be recognised as an industry· Agriculture has to be developed as an industry. Agro Industries shall have to be given the first priority. This is the real population that is acclaimed to be the backbone of this country and the real population is most ignorant.

There are the representatives of the down trodden people. They are very fissiparous and they are very strong in demanding the co-operation of the urban labour. The urban labourer, the peon of the bank, the peon of the Samithi gets 10 rupees a day· What about the labourer there who toils day in and day out, who putsforth 12 hours of work. He is not having Rs. 8, he is not having Sundays and not having all these privileges and I do not find the champions of the Proletariat taking up their cause.

6-10 Sri Vanka Satyanarayana:-- You are wrong, Sir. We are pleading about agricultural labioureres also.

Sri Ch. Parasurama Naidu:—Very good. Your time comes. Let me have my say.

Sri V. Srikrishna:-Our Chief Minister has introduced a Bill and it is passed in the Assembly.

Sri Ch. Parasurama Naidu:-- Very well, Sir. What had been done in Kerala may not be the credit of Mr. Sri Krishna.

And there has not been an assessment of his wage. I have been often voicing this single demand. Please institute an enquiry into the standard of living of these people, into the yield that an acre gives and out of that you evolve the price policy· Let the price policy be a rational policy and the price policy be based upon statistics. We have enough statistics. We are told that there is growth of production in the agricultural sector, that 80 lakhs tons of paddy are available, that so many acres have been utilised for high yielding. I had also to do a little with Samithi administration. I know that in my own Samithi it had been given as 8,000 acres under high yielding crops. But it was 2,000 acres and these 2,000 acres gave poor production. Inspite of all that the statistics have been gathered. They have multiplied together and we have been told that 80 lakhs tons are available. It is for this sort of false figures that our calculations have gone wrong. False hopes have been given and false hopes have fallen. To-day there is a crisis of confidence, the moral image of national leadership is lost. I was at Delhi recently and I had the privilege of meeting some of the national leaders there and they were telling me that we are going to take a firm stand. We are not going to yield to violence in Gujarat. If we yield to violence in Gujarat we have to yield everywhere. Democracy is in danger. The very civilisation of our life is going to be lost. Therefore, for the first time

we well stand firm''. That was the opinion they expressed on 13th. And on the 15th when I was here the announcement is there that the Gujarat Assembly is dissolved. So, notwithstanding all your power all your authority, all your deteamination, the inexorable forces have been set into effect. And these forces are generated out of the failure of moral confidence. There is economic irritation, political distemper and social dissatisfaction. There is a failure of the word of promise. Your slogan-mongering has failed. Slogan-mongering has been taken to be nothing else than mere vote catching. So. Sir what is necessary is regeneration of the moral confidence of the electorate in the word that your are offering. There should be confession of error. It does not matter. Even Mahatma Gandhi had said 'I have committeed a Himalayan blunder'. After all, we are too small beings. So, there can be a confession of errors and rectification in a small way. We have witnessed mounting tension in Andhra, there was volcanic eruption Afterwards it has subsided and a new gentleman has come as the Chief Minister. With his patience and moral fervour he was able to create confidence. To-day we have some climate of peace. I just illustrate in this way, Sir. This Chief Minister can go and hold a meeting anywhere with perfect certainty that there will be no disturbance, while his own collegues, the other gentlemen if they hold a meeting, the public are hooting down. So, I see that moral fabric had been shattered and that has to be restored by given confidence in the blighted word.

Sir, investment shall be productive. There is any amount of circulation of money. There is any amount of waste. I had an opportunity to discuss with an eminent economist of the Planning Commission. In the budget, 50% of the figures goes towards the payment of salaries and this 50 rupees has to go towards the construction of 50 rupees. So, Rs. 50 has to go by way of salaries for being spent on a work of Rs. 50. Then I asked him whether we were getting that fifteen rupees worth. He agreed that we were getting only Rs. 25 worth and the Rs. 25 were going in to the gutters. So, 75% of the budgetary investment is being spent for a work worth 25%. What does it mean? This is bound to result in inflation, mounting prices, discontent and distemper. These must be brought down with a heavy hand. Discipline must be the first priority irrespective of any other consideration. Discipline not only by the individual Legislator but also in the entire State administration, with determination it has to be brought about. With these few words, I take leave, Sir.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, మన ఆర్థిక శాఖా మంత్రిగారు ఆచార ప్రకారము లోటు బడ్జెటును చూపెట్టారు. అదేమి క్రొత్త గాదు. ఒకటి మాత్రము మెరుగ్గా కనబడిందేమంటే రాష్ట్రపతి పాలన కాలములో 118 కోట్లు లోటు వుంటే యీ ప్రభుత్వము వచ్చిన తరువాత 17.22 కోట్లవరకు మాత్రము డెఫిసిట్ చూపించారు. కాని సంవత్సరాంతము వరకు రివైజ్డు ఎస్టిమేట్సు దానిలో ఎక్కువ చేయవద్దని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను. ఆర్థిక మంత్రిగారి బడ్జెటు వుపన్యాసము మనము చూశాము. దానిలో, శ్రీకాకుళం, విశాఖపట్టణం, వరంగల్ జిల్లాలు అక్కడక్కడ కొన్ని ప్రాంతాలు తప్ప మిగతా ప్రాంతాలలో బాగా పండినట్లు చెప్పారు. పాపం వారు వరంగల్ తప్ప మిగతా ప్రాంతాలు

పర్యటించలేదను కుంటాను. మన అధికారులు వ్రాసి ప్రింటు చేసి కొన్ని గంటల ముందు పంపించింది చదవకతప్పదు. ఆ పద్ధతిలో చదివి ప్రజలకు మాత్రము నిరాశ కల్పించారని చెప్పకతప్పదు.

**Sri N. Ramachandra Reddy:**—Sir, I take exception for that. I am responsible for the Budget. I am not reading the budget prepared by the officers. We do not believe in that practice.

**శ్రీ కె. రంగదాసు:**—ఒకవేళ వారు తయారు చేసి వుంటే యీ పొరపాట్లు సవరించుకోవాలని మనవి చేస్తున్నాను. ఇటువంటి పెద్ద పొరపాట్లు ఆర్థిక మంత్రిగారు చేయకూడదు. సవరించుకోవాలని ప్రార్థిస్తున్నాను. కొన్ని లక్షల ఎకరాలు మెట్ట ప్రాంతాలలో పురుగు పడి తబ్బి కొన్నలు పాడు అయిన సంగతి ప్రభుత్వ దృష్టికి రాలేదా? రాజారాంగారి దయాదాక్షిణ్యాలతో కరంటు సప్లయి లేక ఎన్ని పైర్లు నష్టము అయిన సంగతి మనకు తెలుసు. ప్రభుత్వము నుండి యిన్ని లోపాలు జరిగినప్పుడు బాగా పండాయి అన్నప్పుడు 8 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేయాలని ప్రభుత్వము పాలసీగా పెట్టుకుంటే యింతవరకు ఎందుకు కాలేదు. పెద్ద లోపము ప్రభుత్వ యంత్రాంగములో వుందో మీలో వుందో తెలియదు. తెలంగాణాలో ఆంధ్రలో, 15, 20 రోజుల తేడాతో, డిశంబరులో. జనవరిలో కల్లాలు ఒరుగుతాయి.

6-20 అపుడు వారు నిర్ణయించిన ధరకంటె ఎనిమిది పది రూపాయలు తక్కువ రేటుకు మార్కెటులో ఖరీదు ఉన్నదా—యీ ధాన్యం బాగాలేదు. వారు నిర్ణయించిన రేటుకంటె పది రూపాయలు తక్కువకు ఇస్తామన్నారు. రయితులను నిరుత్సాహపరచారు. వ్యాపారులు తక్కువధరకు కొన్నారు. ఏ లెవీ లేకుండా డిశంబరు జనవరి ఫిబ్రవరి మాసములలో మార్కెటులో కొన్నవారి మీదకు మీరు వెళ్లనవసరంలేదా. మీ ధరకు తక్కువ ఇచ్చినను వారు కొనరు. మధ్యవర్తుల చేతులలో ఉన్న యీ రోజున మీరు నిర్బంధం చేస్తున్నారు. లెవి ఇచ్చిన తరువాత ఎక్కడయినా ఆహారధాన్యాలు తీసుకున్నామా అంటారు. వ్యతిరేకంగా అధికారులు చేస్తున్న విషయాలు చెపితే స్పెసిఫిక్‌గా చెప్పమంటారు. మీకు తెలిసినప్పటికి ఏమీ చర్యతీసుకోరు. మీ దృష్టికి తెచ్చినప్పుడు మీరు మీ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపయిన చర్య తీసుకోకుండా అలాగ జరగలేదు స్పెసిఫిక్‌గా చెప్పమంటారు. ఇంత లాంగ్ ప్రొసిజర్ ఉంటె ఎలాగ? ఇలాంటి జాప్యాలు లేకుండా చూడాలి. ముఖ్యమంత్రిగారు ప్రొక్యూరుమెంటు విషయంలో మార్కెటులో కలెక్టుచేయాలి. యఫ్. సి. ఐ. వారు ప్రొక్యూరుమెంటు ఎక్కువగాచేసి మార్కెటుచేస్తున్నారు. మీరు కేంద్రప్రభుత్వం చేతిలో ఉన్న యఫ్. సి. ఐ. ని ఏమీ చేయలేరు. యఫ్. సి. ఐ. వారు చేస్తున్న బ్లాక్ మార్కెటును అరికట్టాలి. వారు 150 రూపాయలకు ధర తక్కువకాకుండా చేస్తారు. ఇదివరకు ప్రొక్యూరు చేసిన బియ్యం ధర హెచ్చిన ధరకంటె కొత్త ధాన్యం తక్కువకు ఇచ్చారు. యఫ్. సి. ఐ. వారు చేస్తున్న బ్లాక్‌మార్కెటు అరికట్టాలంటే మనం ప్రొక్యూరుచేస్తున్న ధాన్యం ధరలు సరిగా ఉండాలి. మన సోషలిజము బీదలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. నేను యీ మధ్య కొన్ని

రాష్ట్రాలలో చూచాను. ప్రతి అయిదు నిముషాలకు పది నిముషాలకు పెట్రోలు తోనూ అయిలుతోనూ వెహికల్సు ట్రాక్టరులు నడుస్తున్నాయి కాని మనకే కొరతగా ఉంది. యీ రాష్ట్రంలో యం. యల్. ఎ. గా నాకు అనుభవం ఉంది. రాజారామ్‌గారి పుణ్యమా అని భోజనం టయిముకు లైట్లు ఆరిపోతాయి. కిరసనాయిలు దీపాలు వెలిగించడానికి ఉండదు. లారీలకు డీసెలు ఆయిలు రెండు రూపాయలు ఉంది. అయినప్పటికి దొరకడంలేదు. యీ పరిస్థితిలో ప్రభుత్వం వీటిని ఏమయినా కంట్రోలు చేస్తున్నదా అంటె ఏమీ కనిపించడంలేదు. ముఖ్యమంత్రిగారు మనకు ఉన్న యీ అయిలు కొరత మానవులు చేస్తున్నారా, లేకపోతే మనకు స్టాకు చాలినంత రావడంలేదా అనేది చూడాలి. ఇతర రాష్ట్రాలకు ఎక్కువగా స్టాకు వస్తున్నప్పుడు మన రాష్ట్రముకు ఎందుకు చాలినంత స్టాకు రావడం లేదు అనే విషయం చూడాలి. ఇక ఫెర్టిలైజర్స్ విషయం ఎంతో ఉంది అది చెప్పడం అనవసరమనుకుంటాను. ఈ మధ్య కమిటి వేశారు. పిండికొద్ది రొట్టె తయారు చేయవచ్చు. ముఖ్యమంత్రిగారు స్టేట్ లెవెలులో అయినా గ్రామ లెవెలులో అయినా అలాగ తీసుకుంటామన్నారు. అసలు పిండి లేదు. మన రాష్ట్రంనుంచి ఆహార ధాన్యాలు ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నామన్నారు. మంచిదే. అవసరమయినప్పుడు యివ్వవలసిందే. కాని విశాఖపట్టణంనుంచి ఎరువులు యు.పి. ఎలక్షన్సులవల్ల యు.పి.కి పోయినాయి. ఎక్కడ యు. పి. ఎక్కడ విశాఖపట్టణము. అక్కడ 25 రూ.లకు బస్తా అమ్మడుపోయింది. బీహారుకుకూడా అలాగే పంపించారు. ఇంకా ఏమయినా మిగిలి ఉంటే అదయినా మనకు సక్రమంగా దొరికేటట్లు ముఖ్యమంత్రిగారు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. కలకత్తాలో ఒకటి చేశారు. గాంధిగారు ఉప్పుమీద టాక్సు వద్దన్నారు. కాని కలకత్తాలో ఉప్పుమీద టాక్సు వేశారు. మనం మాత్రం ఆ మాదిరిగా ఉప్పుమీద టాక్సు వేయవద్దు అని కోరుతున్నాను.

తరువాత బట్టలు విషయం చూస్తె 22 రూ.లకు జత ఉండేది. ఈరోజు 80 రూ.లు జత ఉన్నది. మంచి బట్టలు అయితే గొప్పవారు కట్టేవి అయితే ఫరవాలేదు. కాని బీదవారు వర్షముకు, చలికి కట్టుకునే మామూలు బట్టలు కూడా బాగా పెరిగిపోయాయి. ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంపైన వత్తిడిని తెచ్చి—నేను గ్రామాలకు వెళ్ళినప్పుడు ఏమి చెప్పాలి—ఆ సేవిధమయిన వత్తిడి కేంద్రంపయిన తేవాలి.

శ్రీ జె. వెంగళరావు :—ప్రజలుకూడ అలాగే అంటున్నారు. యం.యల్. ఏ.లు ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నారా లేదా అని అనుకుంటున్నారు.

శ్రీ కె. రంగదాసు :—మేము చెప్పింది అంతా పేపరులలో వస్తె మాకు కూడా ఎక్కువగా వోట్లు వచ్చేవి. రంగదాసు మాట్లాడినాడు అని మాత్రమే వ్రాస్తారు. మన రాష్ట్రంలో కొరత ఎక్కువగా ఉంది, కొరత అనే ప్రశ్న కొరతగానే మనకు ఉంది. ఇప్పుడు విద్య, వైద్యముకు కేటాయించిన డబ్బు చాలదు. ఈ విషయం ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారూ ఒప్పుకుంటారు. ఇది సవరించడానికి ప్రయత్నం చేయాలి. విద్య, వైద్యముకు తక్కువగా

కేటాయించారు. అది సవరించాలి. శ్రీశైలం ప్రాజెక్టుకు 11 కోట్ల రూ.లు ఇచ్చారు. 1975 జూనుకు మొదటి దశ ప్రారంభిస్తారు. కరెంటు రాజారాంగారి నుంచి విడుదల అయింది. ఈ ప్రాజెక్టులో 90 గ్రామాలకు పునరావాసం కలుగ చేయడానికి శరీన్‌గారి టయిములో కమిటీ వేశారు. రెవిన్యూబోర్డు ప్రథమ మెంబరు ఆ కమిటీ అధ్యక్షులు. 1973 జులైలో మీటింగుకు పిలిచారు. ఇప్పటికి తిరిగి మీటింగుకు పిలవలేదు. నిర్ణయాలు ఏమయినాయో తెలియదు. 1977లో తప్పకుండా కొన్ని గ్రామాలు మునిగిపోతాయి. వారు జీవించడానికి, వారికి పునరావాసం కల్పించడానికి ఏమీ ఇప్పటికీ చేయలేదు. ప్రజలకు, రయితులకు భయంగా ఉంది. భూములు అయిదు ఎకరాల చొప్పున భూములున్నవారికి ఇస్తామన్నారు. రయితులకు భయంగా ఉంది. ప్రజలు ఆందోళన పడుతున్నారు. వారి పునరావాసం గురించి ఆలోచించాలి,

6-30 ఈ పరిస్థితులలో వాళ్లకు చాలా బాధాకరంగా ఉంటుంది. కాబట్టి చీఫ్ మినిస్టరుగారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని ఆ కమిటీకి అధ్యక్షులుగా ఉన్నటువంటి బోర్డు మెంబరును మార్పిస్తారా లేక తక్షణం చర్య తీసుకొని పరిష్కరించడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా అది మీరే చేయాలని మనవి చేస్తున్నాను. పునరావాసం క్రింద గత సంవత్సరం కోటి రూపాయలు పెడితే అందులో ఒక్క పైసా కూడ ఖర్చు చేయలేకపోయారు. ఈ విషయంలో తక్షణం చర్య తీసుకోడానికి ఆర్డర్సు ఇవ్వాలని కోరుతున్నాను. దైవికంగా వరప్రసాదంలాగ కృష్ణా జలాల కమీషను వాళ్లు జలాల ప్రాజక్టు అని ఒకటి వేశారు. ఇప్పుడు దానిని విడిచిపెట్టారు. ముఖ్యమంత్రిగారు గత సమావేశంలో చేస్తామని, చేయించి తీరుతామని వాగ్దానం చేసారు. మళ్ళీ జూన్ నెలలో సమావేశానికి కూర్చునే ముందు ముఖ్యమంత్రిగారి స్వర్ణ హస్తాలతో దానికి ఒక స్టోన్ వేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అది డ్రౌట్ ప్రోన్ ఏరియాలకు నీరు ఇచ్చేది. అది చేస్తే ప్రజలంతా ఆశీర్వదిస్తారు. వారి కార్యక్రమాలు విజయం సాధించాలని ప్రజలు భగవంతుడుని ప్రార్థిస్తారు. కాబట్టి ఈ మంచి పనిని తప్పకుండా చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తరువాత సిక్సు పాయింట్సు గురించి కొంచెము చెప్పాలి. మేము ఈ విషయంలో చాలా ఎచీవ్‌మెంటు చేయగలిగాము అంటే ప్రెసిడెంటు రూలు పోయింది, మనవాళ్లు మంత్రులు అయ్యారు, మనం శాసనసభలో కూర్చుంటున్నాము. మాట్లాడుతున్నాము. ఇందిరాగాంధీగారు ఇస్తామన్న రూపాయలలో ఒక్క నయాపైసా కూడా మన చీఫ్ మినిస్టరుగారు తీసుకొని రాలేదు. వారు ఇస్తామంటే మీరు బరువై తీసుకొని రాలేదా? ఆ చెక్ ఆనర్ కావడం లేదా? తరువాత 8 కమిటీలు వేసారు. ఈ నెల 11 వ తేదీన ప్రారంభోత్సవం కూడా చేసారు. కాని డబ్బు సంగతి ఏమిటి? ఎప్పుడు వస్తుంది? దానిని గురించి ఏదైనా ముఖ్యమంత్రిగారు ఈ సమావేశంలో సెలవు ఇవ్వాలి. ప్రధానమంత్రిగారు మనకు 400 కోట్లు కావాలంటే ఇస్తారని ఇదివరకు మంత్రులు అనేవారు. వారు ఇప్పుడేమీ మాట్లాడడం లేదు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువగా తీసుకొని రావాలని మనవి చేస్తున్నాను

అది క్రియా రూపకంగా మీరు చేయాలి. ఇందిరాగాంధీగారి వాగ్దానాలకు ఇతర రాష్ట్రాలలో ఏ అలజడులైతే వస్తున్నాయో ఆ అలజడులు మన రాష్ట్రానికి పట్టకూడదని మనవిచేస్తున్నాను. ఈ రోజు పేపర్లో చూసాము. మన విద్యార్థులలో కూడా ఉత్సాహం కలిగినట్లు ఉన్నది. అటు గుజరాతులో ఇటు బీహారులో జరిగిన వ్యవహారాలను మనం చూస్తూనే ఉన్నాము. రెండు రోజుల నుంచి తిరుపతిలో కూడా ప్రారంభం చేసారట. వెంకటేశ్వరులు మాత్రం బ్రహ్మాండమైన విప్లవ కారుడుగా బయలుదేరాడు. శ్రీ నాగిరెడ్డిగారు సాయుధ పోరాటం తప్ప వేరే శరణ్యం లేదని చెప్పి అంటున్నారు. విద్యార్థులు కార్యక్రమం మొదలు పెట్టారని వింటున్నాము. విద్యార్థులను 7, 8 సంవత్సరాలనుంచి అన్ని విధాల ఉత్సాహ పరచి సర్వవిధాలా నాశనం చేసిన వాళ్ళం మనమే. ఇతర రాష్ట్రాలకు పట్టిన దుస్థితి మన రాష్ట్రానికి పట్టకుండా చూడాలని కోరుతున్నాను. మన దురదృష్టం ఏమిటో కాని ఎడ్యుకేషను మినిష్టరుగారు ఈ మధ్యన రెండు కమిటీలు వేసారు. అందులో తెలంగాణావారు అసలు కనిపించరు. అందరూ కలసి పని చేయాలని అంటారు. వాటిలో తెలంగాణావారిని ఎందుకు వేయలేదు. ఎందుకు అలాగ చేస్తారు ? మేము మీరు చెప్పినట్లు వింటున్నాము. వ్యతిరేకంగా ఏమి చేస్తున్నాము? ప్రతిపక్షాలలో ఉన్న ఓట్లు అన్నీ మీకు ఇస్తున్నాము. అందుచేత ఇటువంటి కమిటీలలో వివక్షత చూపకుండా చూడాలని ప్రార్థిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని శుభిక్షంగా ఉంచుతూ ఎలాంటి అలజడులు లేకుండా సక్రమంగా నడిపిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రి ఓట్ ఆన్ అక్కౌంటు 17.2 కోట్లతో ప్రారంభం అయింది. ఈ లోటు అనేది ఈ వేళ కొత్త ఏమీ కాదు. కేంద్ర ప్రభుత్వంనుంచి మన రాష్ట్రంవరకు కూడా ఈ లోటు బడ్జెటు అనేది ఆచారంగా తయారైంది. దీని మూలంగా ద్రవ్యోల్బణం పెరగడం దానివల్ల ధరలు పెరగడం అనేది జరుగుతున్నది. బడ్జెటు ఉపన్యాసంలో మంత్రిగారు చెప్పారు. ధరలను అదుపులో పెట్టగలిగిన స్థితిలో ప్రభుత్వం లేదని సెల విచ్చారు. ఈ ధరలు అదుపులో పెట్టలేకపోతే మన ప్రక్కనఉన్న గుజరాత్, బీహార్ రాష్ట్రాలలోని అనుభవాలను మనం చూస్తున్నాము. ఈ ధరలకు సంబంధించి ఈ వేళ చూస్తే నిత్య జీవితానికి కావలసిన వస్తువులన్నీ చాలా విపరీతంగా పెరిగిపోయినవి. మంచినూనె కిలో 7 రు. లు. కొబ్బరి నూనె కిలో 17 రు. లు. చింతపండు కిలో 5 రు. లు. ఇక బట్టల గురించి రంగదాసుగారు చెప్పారు. అలాగ ధరలు పెరు గుతూ ఉంటే మన రాష్ట్రంలో జీవన వ్యయ సూచి తక్కువగా ఉందని మంత్రిగారు సంతోషిస్తే అది సరిపోదు. దీనిద్వారా కార్మిక వర్గంలో, ఉద్యోగస్థులలో అసం తృప్తి పెరగడం సహజం. దానికి అనుగుణంగా పోరాటాలు తీసుకొని రావడం తప్పదు. వాటిద్వారా ప్రభుత్వం వాళ్ళయొక్క కోర్కెలను అంగీకరించక తప్పదు. ఈ అసెంబ్లీలో ధరలను అదుపులో పెట్టగలిగిన స్థితిలో లేమని మనం చెబితే బ్లాక్ మార్కెట్టుదార్లు ప్రజల ప్రాణాలను తీయడానికి సిద్ధపడతారు. అందుచేత ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 18,320 చౌకదుకాణాలు పెట్టబోతున్నామని చెప్పారు. గత సంవత్సరం పంపిణీ సక్రమంగా

జరగలేదు. బియ్యం మొదలైనవి సక్రమంగా పంపిణీ జరిగేట్లు చూడాలి. పేద వాళ్లువాడే జొన్నలు, మొతక బియ్యం మొదలైనవి ఎక్కువగా సప్లయి చేయాలి. నూనెలను కూడా ఈ చౌక దుకాణాలద్వారా సప్లయి చేస్తే కొంతవరకు ధరలను అదుపులో పెట్టడానికి తోడ్పడుతుంది. రెండు నెలలనుంచి పంచదార లేదు. బ్లాకులో కిలో 4,5 రు. లకు కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. రెండు నెలలనుంచి
6-40 ఎందుకు అందించలేకపోయారో ప్రభుత్వం పరిశీలించాలి. అట్లాగే ఈ వేళ మన రాష్ట్రములో వ్యవసాయికంగా మనము కొంత అభివృద్ధి చెందాము. పంటలు బాగా పండుతున్నాయని మంత్రిగారు చెప్పారు. వాస్తవమే, కొన్ని ప్రాంతాలలో పంటలు బాగానే పండినాయి. కాని కొన్ని మెట్ట ప్రాంతాలలో ప్రధానమైన ఆహార పంట సజ్జ, జొన్న ఇవి పురుగువచ్చిపూర్తిగా పోయినాయి. వ్యాపార పంట అయినటువంటి ఆముదాలు కొంతవరకు పండినాయి. అది పండిన ఫలితంగానే ఈ నాడు ప్రభుత్వము ఈ రెవిన్యూ బకాయీలు వగైరా చాలా పెద్దఎత్తున నిర్బంధంగానై వా వసూలు చేయగలిగింది. అందువల్ల వ్యవసాయ రంగములో వచ్చిన అభివృద్ధితోపాటు పారిశ్రామికంగా మనము చాలా వెనుకబడి ఉన్నాము. ఈ వ్యవసాయంలో వచ్చిన అభివృద్ధి పారిశ్రామిక రంగం కోని తరుగుకు సరిపోతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. పారిశ్రామికంగా వెనుకబడిన మూలంగా మన రాష్ట్రములో ఉన్న యువకులలో నిరుద్యోగము పెరిగి అది అసంతృప్తికి దారి తీసింది. ఆ విధంగా వారు రంగములోనికి రావడానికి సిద్ధపడుతున్నారు. ఈ నాడు, రంగదాసుగారు చెప్పినట్లు, తిరుపతిలో విద్యార్థులు అప్పుడే ప్రారంభించారు. అది రాను రాను ముందుకు పోయేటటువంటి అవకాశాలు కూడ రావచ్చు. అందువల్ల మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయవలసిన అవసరం ఉన్నది. ఇంతకుముందు మన ముఖ్యమంత్రిగారు గత సమావేశములో సెంట్రల్ గవర్నమెంటునుంచి మనకు ఎక్కువ నిధులు వస్తాయి, తప్పకుండా మనము పరిశ్రమలను పారంభిస్తామని చెప్పారు. కాని అది ఆచరణలో అమలు జరగడంలేదు. వాగ్దానాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి గాని అవి అమలుజరగకపోతె ప్రజలు ఈ నాడు ఊరుకొనే పరిస్థితిలో లేరు ; రంగములోనికి రావడానికి సిద్ధముగా ఉన్నారు. దానికి ప్రభుత్వము గుర్తు ఉంచుకోవలసిన అవసరం ఉన్నది. అదే విధంగా ఈ వేళ దేవరకొండ తాలూకాలో ఆముదాలు లక్షా, 80 వేల ఎకరాలలో పండుతున్నది. అదేవిధంగా దానికి ప్రక్కన ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా కలవకుర్తి తాలూకాలో, అచ్చంపేట తాలూకాలో కూడ సుమారు 2 లక్షల ఎకరాలకు పైగా ఆముదాలు పండిస్తున్నారు. పరిశ్రమల మంత్రిగా ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు ఈ విషయం వారికి గుర్తుచేశాను. తరువాత మొన్న ముఖ్యమంత్రిగా వారికి మరల ఈ విషయము గుర్తు చేశాను. ఈ ఆముదాల ఫ్యాక్టరీ ఒకటి ఏర్పాటుచేయాలని చెప్పాను. వారు దానికి అంగీకరించారు కాని ఈ మధ్యన ఒక రకమైన వార్త వింటున్నాను. దేవరకొండ రైల్వే లైను లేదు కాబట్టి అక్కడ పరిశ్రమలు పెట్టడానికి వీలులేదని చెప్పుతున్నట్లు వినపడుతున్నది. కాని, అట్లాంటిది జరిగితే మాత్రము వెనుకబడిన ప్రాంతానికి అన్యాయము చేసినవాళ్లు అవుతారు. దేవరకొండ

తాలూకా పరిశ్రమలలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడినటువంటి సందర్భంలో అక్కడ వేరే ఇతర పరిశ్రమలకు అవకాశం లేదు. ఆ ఒక్క పరిశ్రమకే అవకాశం ఉన్నది. అక్కడ ఆ పరిశ్రమ ద్వారా అక్కడ యువకులకు ఉద్యోగావకాశాలు కలుగుతాయి. రైతాంగానికి మంచి ధర గిట్టుబాటు కావడానికి కూడా అది తోడ్పడుతుంది. కనుక ఆ పరిశ్రమ అక్కడ పెట్టవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. అట్లాగే మిర్యాలగూడెంలో చెరకు ఫ్యాక్టరీ ఇదివరకు సహకార రంగంలో పెట్టడానికి నిర్ణయించారుగాని ఇంతవరకు అది ప్రారంభదశలోనే లేదు. అట్లాగే వాడపల్లిలో సిమెంటు ఫ్యాక్టరీ కొరకు సర్వే జరిపారు. దానిని కూడ ఇంతవరకు ప్రారంభించడానికి ఆలోచించలేదు. ఆ రకంగా నల్గొండ జిల్లాలో చూస్తే, ఇక్కడ మెట్టప్రాంతం, నీటివసతి తక్కువ. ఈ మధ్య మిరియాల గూడెం, హుజూర్ నగర్ సాగర్ పీరు తప్పితే మిగతా ప్రాంతమునకు నీటి వసతి లేకుండా వర్షాధారం మీద ఆధారపడవలసిన పరిస్థితి ఉన్నది. కనుక ఈ రకంగా పరిశ్రమలను అభివృద్ధి పరచడం ద్వారా, నీటి వసతిని మెరుగుపరచడం ద్వారా ఆ జిల్లాలను ఆదుకొనవలసిన అవసరం ఉన్నది. అదే రకంగా మావగ్గర దిండీ ప్రాజెక్టు వున్నది. నిజాంసాగర్ ప్రాజెక్టులో ఎట్లాగయితే పూడు పేరుకుపోయి పంటలకు నష్టం జరుగుతున్నదో అట్లాగే ఈ దిండీ ప్రాజెక్టు విషయంలో కూడ పూడు పేరుకుపోయింది. అక్కడ 15 వేల ఎకరాలు ఆయకట్టు వుంటే, అందులో 12 వేల ఎకరాలు మాత్రమే సాగు అవుతున్నది. మిగతా 3 వేల ఎకరాలు సాగు కావడం లేదు. ఆ విధంగా పూడు వున్నది. అయినప్పటికిని, ఆ పూడు తీయకపోయినప్పటికిని ఆ డామ్ మీద మూడు అడుగుల షట్టర్సు వేయడానికి అవకాశం వున్నది. కట్ట పెంచవలసిన అవసరం లేదు. లోపల మునుగుడు వలన నష్టం జరగడానికి నీరు కూడా వుండడానికి అవకాశం లేదు. అందువల్ల ఈ విధంగా 3 అడుగుల షట్టర్సు వేయగలిగితే, దాని ద్వారా ఈ 15 వేల ఎకరాల ఆయకట్టు సాగు కావడమే కాకుండా అదనంగా మరొక 3 వేల ఎకరాలకు కాలవలు కూడా సిద్ధంగా వున్నాయి. దాని మీద ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఆ విధంగా అదనంగా సేద్యం కావడానికి అవకాశం ఉన్నది. కనుక దానిని ఈ సంవత్సరం ప్రణాళికలో తీసుకొని ఆ పని చేయవలయునని కోరుతున్నాను.

చిన్న నీటి పారుదల క్రింద 8 కోట్లు. 10 లక్షలు పెట్టారు. కనుక ఈ స్కీమును దానిలో యిమిడ్చి చేయవలసిందిగా కోరుతున్నాను.

విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకు దీపాలు లేకుండా చీకటిలో అన్నం తింటాం గాని ఈమధ్య వరుసగా 4రోజులు కరెంటు పోయిన ఫలితంగా పంటలన్నీ కూడ నష్టమైపోయినాయి. రెండువందలు, మూడు వందలు యూరియా బస్తాకు పెట్టి పెట్టుబడి పెట్టి పంట బాగా రైతుకు చేతికి వచ్చే సమయంలో మూడు రోజులు వరుసగా నీరు పెట్టలేకపోవడంవల్ల పంట నష్టము జరిగింది. విద్యుచ్ఛక్తివల్లనే ఈరకమైన నష్టము. తరువాత ఆయిల్ ఇంజన్సుకు గాస్ నూనె దొరకదు. గాస్ నూనె ఆయిల్ ఇంజన్సుకు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. డీజిల్ ఆయిల్

280 రూపాయలకు బారెల్ దొరుకుతుంది. మొబిల్ ఆయిల్ వంద రూపాయలకు గ్యాలన్ దొరుకుతుంది. మరి ఈరకంగా ధరలు పెరిగినతరువాత రైతు ఒక ఆయిల్ ఇంజన్ పెట్టుకొని వ్యవసాయము చేసుకొని పంటలు పండించుకొని దేశానికి అందించ గలిగిన పరిస్థితి ఉన్నప్పుడు, మరి విద్యుచ్ఛక్తి చూస్తే ఈ విధంగా గత సంవత్సరం కూడ ఇదే సమయంలో దెబ్బతీసింది ఈ డిఫెక్టు ఎక్కడ ఉన్నదో తెలియదు. ప్రతి సంవత్సరం ఈ సమయం వచ్చేటప్పటికి కోస్తాగూడెంలో ఎందుకు అది చెడిపోతున్నది, ఇందులో అధికారుల లోపము ఉన్నదా. ఈ విషయాన్నికూడ పరిశీలించవలసిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు, మేము రేపు పరిశ్రమ లకు కట్ చేసి వ్యవసాయానికి ఏప్రిల్ 15 వరకు ఇస్తున్నామని. కాని అది సక్రమంగా అమలుజరగడంలేదు. ఒక గంటసేపు వస్తే అరగంటసేపు పోతుంది. ఈ రాబీసీజన్ పంట రైతాంగానికి దక్కని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వము దీనిని తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. దేవరకొండలో 200 గ్రామాలలో ఒక వంద గ్రామాలకుమాత్రము కరెంటు సౌకర్యం కల్పించారు. తక్కినవాటికి లేదు. ఉదాహరణకు, నా స్వంత గ్రామానికి జూన్ 1973 లో కరెంటు మంజూరు చేశారు, పోల్సు తీసుకువచ్చారు. కాని యిప్పటివరకు వైరు లేదు, కనెక్షను యివ్వలేదు. సంవత్సరంనుంచి ఆఫీసులచుట్టు తిరిగి తిరిగి బేజారు అవుతున్నాము. ఈ విషయం మొన్న తెలంగాణా డెవలప్మెంటు కమిటీ సమావేశములోకూడ స్పష్టంగా సభ్యులు చెప్పారు. ఈ విద్యుచ్ఛక్తి శాఖలో లంచగొండితనం పెరిగిపోయింది. వాళ్లచేతిలో వందలాది రూపాయలు పెడితేనప్ప గ్రామాలకు, రైతాంగానికి అది అందించేటటు వంటి పరిస్థితి లేదు అనే విషయము మొన్న తెలంగాణా డెవలప్మెంటు కమిటీ మీటింగులోకూడ చెప్పారుకనుక ఈ కరప్షన్ అరికట్టలేకపోయినట్లయితే మనము ఎన్ని వాగ్దానాలు చేసినా, సూచనలు ఎన్ని మంచివి చేసినా, వాటిని అమలు చేయడంలో విఫలమైనట్లయితే రైతాంగములో అసంతృప్తికి దారితీస్తుంది. కనుక దానిని మార్చవలసిన అవసరం ఉన్నది.

తరువాత, దేవరకొండలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ వెయ్యిరూపాయల రిజిస్ట్రేష నుకు వంద రూపాయలు లంచము తీసుకొంటూరు. ఆవిధంగా ఇవ్వకపోతే రిజిస్ట్రేషన్ చేయను అంటాడు. ఈ విషయం ఈమధ్య రిజిస్ట్రారుగారు వచ్చినప్పుడు నేను చెప్పాను తరువాత ఆవిధంగా యిచ్చినవాళ్ళుకూడ చెప్పారు. కాని యింతవరకు ఆ సబ్ రిజిస్ట్రారును అక్కడనే ఉంచారు, ఈరకంగా వుంటే రైతాంగానికి చాలా నష్టము జరుగుతుంది. కష్టనష్టాలకు గురిఅవుతాడు. నామీద మీరు ఆరోపణ చేశారని రేపు ఆ సబ్ రిజిష్ట్రారు అనేక రకాలుగా వారిని కష్టపెట్టడం జరుగుతుంది. ఈ విధంగా ఆ పార్టీ ధైర్యంగా ఒక అధికారికి చెప్పినతరువాత, అతనిని సస్పెండ్ చేయడం గాని లేక కనీసం ట్రాన్స్ఫర్ చేయడంగాని జరగకపోతే రైతాంగములో ఏలాంటి అభిప్రాయం వస్తుందో ఆలోచించండి. కనుక ఇటువంటివి జరగకుండా చేయాలని కోరుతున్నాను.

తరువాత మాదగ్గర మైనంపల్లి వాగు ఉన్నది. దీన్నిగురించి బ్రహ్మానందరెడ్డి గారి టైమునుంచి చెప్పుకొంటూనే ఉన్నాము. దానిమీద పది ఆర్.టి.సి. బస్సులు

నడుస్తాయి. ఇంకా ఇతరబండ్లు, లారీలు నడుస్తాయి. దిండీ ప్రాజెక్టునుంచి వచ్చే సరుకులంతాకూడ అక్కడికి రావాలి. శ్రీశైలం వెళ్ళే బండ్లు అన్నీకూడ అటు వెళ్ళాలి. ఈ ప్రాజెక్టుకొరకు 4 లక్షలు ఎస్టిమేట్ అవుతుంది. రెండుసార్లు దీనిని సర్వే చేశారు. మొన్న ఫ్యామిన్ సందర్భంలోకూడ సర్వేచేసి సెంట్రల్ గవర్నమెంటుకు పంపిస్తే వాళ్ళు అంగీకరించలేదు. కనుక మన రాష్ట్ర ప్రణాళికలో అయినాగాని ఆ 4 లక్షల రూపాయలు మనము వెచ్చించి ఒకసారి ఈ బ్రిడ్జి నిర్మిస్తే బాగుంటుంది. దానికి ప్రతి సంవత్సరము 10, 15 వేలు రాళ్ళు పరవడానికి ఖర్చు పెడుతున్నారు. ఆ రకంగా దుర్వినియోగము చేయడానికి బదులు 4 లక్షలు ఒకేసారి ఖర్చుపెట్టినట్లయితే శాశ్వతముగా ఉపయోగపడుతుంది. కనుక దీనిని ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించడానికి పూనుకోవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

*డా. వి. చక్రధరరావు (నిజామాబాదు) :—అధ్యక్షా, ఈ రోజు ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు చూస్తే చాలా ఆశ్చర్యకరంగా ఉంది. 69 నుండి ఇంతవరకు మన రాష్ట్రంలో సమ్మెలు, ఆందోళనలు జరిగి ఏ మాత్రం అభివృద్ధి లేకుండాపోయింది. ఈ సందర్భంలో సెంట్రల్ గవర్నమెంట్ 200 కోట్లు ఇస్తామని ప్రామిస్ చేశారని మంత్రిగారు తెల్పారు. కాని ఇంతవరకు ఏమాత్రం డబ్బు రాలేదు. ముఖ్యమంత్రిగారు నిజామాబాద్ పర్యటన చేసినపుడు 10 సంవత్సరాలనుంచి ఉన్న నిజామ్‌సాగర్ ప్రాజెక్టు సమస్యను టేకప్ చేస్తామని, అందుకు 8 కోట్ల రూపాయలు కేటాయిస్తామని ప్రామిస్ చేశారు. కాని యీ సంవత్సరం అందుకు 60 లక్షలు మాత్రమే ఇచ్చారు. సంవత్సరంలోపల ఆ పని ఎట్లా పూర్తవుతుందో తెలియదు. 5 వ ప్రణాళికలో సింగినూరు కోడూరు ప్రాజెక్టు చేస్తామని చెప్పటం జరిగిందికాని దానిని ఆ ప్రణాళికలో చేర్చలేదు. దాని సర్వేకు కూడ ప్రయత్నం జరగటంలేదు. 1956 లో పోచంపాడు ప్రాజెక్టు తయారుచేసినపుడు దానిక్రింద 20 లక్షల ఎకరాలు సాగుబడి కావాలనే ఉద్దేశ్యంతో 5 జిల్లాలకు ఉపయోగపడేటట్లు చేశారు. కాని ఆ ప్రాజెక్టు క్రింద సాగయ్యే భూమిని 5 లక్షల ఎకరాలకు తగ్గించారు. 5 జిల్లాలకు ఉపయోగపడకపోగా, కనీసం నిజామాబాద్ జిల్లాలో 20 వేల ఎకరాలుకూడ సాగయ్యే పరిస్థితిలేదు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు ఆ ప్రాజెక్టువల్ల లాభదాయకం అయ్యేటట్లులేదు. 20 లక్షల ఎకరాలు సాగులోకివచ్చేటట్లు, ఐదు జిల్లాలకు ఉపయోగపడేటట్లు వరల్డ్ బ్యాంక్ నుండి అయినా డబ్బు తీసుకువచ్చి, పోచంపాడు ప్రాజెక్టు యీ ప్రణాళికలో పూర్తయ్యేటట్లు చేయాలని కోరుతున్నాను. చిన్నచిన్న కుంటలు, ఆనకట్టలు మరమతులు లేకుండా ఎన్నో ఉన్నాయి. అవి సాగుకు ఉపయోగపడటంలేదు. నిజామాబాదుజిల్లా పెద్దపెద్ద ఆనకట్టలు లేవు. పెద్దపల్లి, మంథెన తాలూకాలు చాలా పేద తాలూకాలు. అక్కడ లంబాడీలు కోయవారు ఉన్నారు. అక్కడ కలపవల్ల ప్రభుత్వానికి హెచ్చు ఆదాయం వస్తున్నది. కాని అక్కడ రహదార్ల సౌకర్యం లేదు. బండ్లు పోవటానికి చాలా ఇబ్బందిగా ఉంది. ఆ వెనుకబడిన తాలూకాలో రహదారి సౌకర్యాలు, తదితర సౌకర్యాలు కలుగజేయాలి. ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఇండియా ద్వారా లెవీ వసూలు చేసిన తర్వాత బజారులో బియ్యం ధరలు పెరిగిపోయాయి. మిల్లర్స్ ధరలు 6.50

పెంచుతున్నారు. ఇదివరకు కరువుకాటకాల సమయంలోనే బియ్యం క్వింటాల్ 140 రు. ఉంటే, యీనాడు 160, 170 రు ల వరకు పెరిగింది. మిడిల్ ఇన్‌కమ్, లోయర్ ఇన్‌కమ్, పేద ప్రజానీకానికి ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ ద్వారా బియ్యం చౌకగా అమ్మిస్తే—ధరలు కొంత తగ్గే అవకాశాలు ఉన్నవి. ఫర్టిలైజర్స్ విషయంలో ఒక ఉదాహరణ చెబుతాను. నిజాం సుగర్ ఫ్యాక్టరీకి 400 టన్నులు కేటాయించారు. విశాఖపట్నంలో అలాట్ అయి, పోర్టులో దిగిన తర్వాత వారం రోజులు గడువు ఇచ్చి వారం రోజులలో తీసుకుపోవాలని, లేకపోతే మీ పర్మిట్ క్యాన్సిల్ అవుతుందని చెప్పారు. 400 టన్నులు అంటే—40 లారీలలో నిజామాబాద్ తీసుకురావాలి. ఆ టైమ్ లోపల తీసుకురాకపోతే పర్మిట్ లాప్స్ అయి ఫర్టిలైజర్ రాకుండాపోతుంది. కాబట్టి ఆ పర్మిట్ లాప్స్ కాకుండా ఆ ఫర్టిలైజర్ రెండు రోజులు ప్రయివేట్ గోదాములలో పెట్టుకొని తర్వాత తీసుకురాగలిగారు. నిజాం సుగర్ ఫ్యాక్టరీ క్రింద 20 వేల ఎకరాలు సాగుబడిలో ఉంది. వారికి ఫర్టిలైజర్స్ లేకపోతే చాలా ఇబ్బంది పడేవారు. జిల్లా లెవెల్‌లో హాస్పటల్స్‌లో బెడ్స్ స్ట్రెంగ్త్ పెంచాలని మేము చాలాకాలంనుండి కోరుతున్నాము. హాస్పటల్స్‌లో ఎ.పి.సి. టాబ్‌లెట్స్‌లాంటివి మామూలు మందులుకూడ లేవు. టించర్ అఫ్ అయొడిన్ లేదు. ఈలా హాస్పటల్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. హాస్పటల్స్‌లో బెడ్స్ స్ట్రెంగ్త్ పెంచి, ఆ బెడ్స్ స్ట్రెంగ్త్ ప్రకారంగా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. లాండ్ రిఫారమ్స్ తీసుకువచ్చారు. దాని ప్రకారం ఎంత భూమి మిగులుతుందో, ఆ భూమి పేదలకు పంచిపెట్టి, ఆ భూమి సేద్యం చేసుకొనటానికి తగిన ఆర్థిక సహాయం బాక్‌వర్డ్ క్లాసెస్‌కు, వీకర్ సెక్షన్స్‌కు కలుగ జేయాలని కోరుతున్నాను. హావుస్ సైట్స్ విషయంలో—అర్బన్ ఏరియాస్‌లో ఉన్న నిర్బంధము ఏప్రియల్‌లో తీసివేస్తామంటున్నారు. తాలూకా లెవెల్‌లో, జిల్లా లెవెల్‌లో ఎకనమికల్లీ బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి, వీకర్ సెక్షన్స్‌కు హావుస్ సైట్స్ ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. స్కాలర్‌షిప్స్ విషయం చాలా దారుణంగా ఉంది. స్కాలర్‌షిప్స్ ఎవరికి దొరకాలో వారికి దొరకటం లేదు. ప్యూన్‌కు నెలకు రూ. 200 లు జీతం వస్తున్నది. అతడు చనిపోయినట్లు, అతని భార్య బ్రతికి ఉన్నట్లు వ్రాయించుకొని స్కాలర్‌షిప్స్ పొందుతున్న పరిస్థితి ఉంది. అట్లా కాకుండా, ప్యూన్స్, థర్డ్‌గ్రేడ్ ఎంప్లాయీస్ పనిచేస్తున్న అఫీసులోని, ఆ గెజిటెడ్ అఫీసర్‌నుంచి సంతకం తీసుకవచ్చినవారికి 100 పర్సెంట్ స్కాలర్‌షిప్ దొరికేటట్లు చూడాలని మనవిజేస్తున్నాను.

ఎడ్యుకేషన్ పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. నిజామాబాద్‌లో మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలని గత 12సం.ల నుండి మేముఅడుగుతున్నాము. 1972లో అక్కడ మెడికల్ కాలేజి వస్తుందని ఆశించాము. సరిన్‌గారు నిజామాబాద్ జిల్లా, దాని చుట్టుప్రక్కల జిల్లాలలో వారికి ఎంతమందికి మెడికల్ కాలేజీలలో అడ్మిషన్ దొరికిందనేది లెక్కవేస్తే 8 పర్సెంట్ అని తేలినట్లు తెల్పారు. మెడికల్ గ్రాడ్యుయేట్ కావాలంటే 60 వేల రు.లు కావాలి. వారు బయటకు వెళ్లి చదువుకోవాలంటే వారికి శక్తి ఉన్నదా లేదా అన్నది ఆలోచించాలి.

అతేగాని, ఆ వర్సంచేజిని దృష్టిలో పెట్టుకోవటం న్యాయంకాదు. ప్రతి జిల్లాలో పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ తీసుకురావాలి. మెడికల్ కాలేజి వచ్చేదానికి ప్రయత్నం చేయాలి. మా నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతాలలో పేపర్ మిల్లు, కార్డ్ బోర్డ్ ఇండస్ట్రీ పెట్టటానికి కావలసిన రా మెటీరియల్ ఉంది. అక్కడ ఆ ఇండస్ట్రీస్ పెట్టాలనే ఆలోచన చాలా కాలంనుండి ఉంది. కాని దానిని బాక్‌వర్డ్ ఏరియాలో ఇన్‌క్లూడ్ చేయకపోవటంవల్ల నిజామాబాద్‌లో ఆ ఇండస్ట్రీస్ రాలేదు. ఇపుడు అది బాక్‌వర్డ్ ఏరియాగా ఇన్‌క్లూడ్ అయినది కాబట్టి ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని అక్కడ ఇండస్ట్రీస్ వచ్చేటట్లు చూడాలి. నేను ఇండస్ట్రీస్ విషయంలో దొంగపర్మిట్‌కి, లైసెన్సుల విషయంలో జరుగుతున్న వ్యవహారం చెబుతూ ఉన్నాను. ఆల్కహాల్, స్టెయిన్‌లెస్ స్టీల్ విషయంలో దొంగపర్మిట్స్‌ను కేన్సిల్ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఇదివరకు ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు చెప్పారు. రమేష్ ఇండస్ట్రీ విషయం అక్కడ ఎట్లా అవకతవకలు జరుగుతున్నవి నేను మూడు మాసాల నుండి చెబుతున్నాను. అది అసలు ప్రారంభం కాలేదు గాని, అక్కడ మూడు మాసాలకు ఒకసారి 10 వేల గాలన్స్ ఆల్కహాల్ తీసుకొంటున్నారు. ఈ రోజు మన ప్రభుత్వంలో ఉన్న అధికారులు ద్వారా దానిని సేవ్ చేయటానికి, ఆ ఇండస్ట్రీని పెట్టినవారిని రక్షించటానికి ప్రయత్నం జరుగుతున్నది. దానిని గురించి నేను ఒక పిటీషన్ ఇచ్చాను. దానినిగురించి చర్యలు తీసుకోవాలి. ఈ రోజు ప్రతి వస్తువు ధర పది శాతం వరకు పెరిగిపోతున్నది కాబట్టి, ప్రతి ఇండస్ట్రీలో పనిచేస్తున్నవారికి, ప్రభుత్వంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పెరిగిన పది శాతానికి డబుల్ - డి. ఎ. పెంచాలని, పే రివైజ్ చేయాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం):—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు 7.00
ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సందర్భంలో కొన్ని విషయాలు జ్ఞాపకం చేయాలని అనుకుంటున్నాను. ప్రస్తుతం మన దేశంలో అప్పులపాలైపోయింది నిజాయితీపరులైన ప్రభుత్వోద్యోగులు, అమాయకులైన వ్యవసాయదారులు. ప్రభుత్వం వారి పాలసీలో ధరలను కంట్రోల్ చేయకపోవడం, బ్లాక్ మనీని బజారులో అధికం చేయడమే ప్రభుత్వ ఉద్యోగులు బాకీలు పడిపోవడానికి కారణం అవుతున్నది. వ్యవసాయదారులు అప్పులపాలు కావడానికి వారు పెట్టే పెట్టుబడికి పండించే పంటపై వచ్చే ధరకు ఎలాంటి పొత్తు లేదు. ప్రభుత్వమే పంట దినుసుయొక్క ధరను నిర్ణయం చేస్తున్నప్పుడు ప్రభుత్వమే తమ ఆధీనంలో ప్లాట్ తీసుకొని ప్రభుత్వ సిబ్బందితో వ్యవసాయం చేయించండి. అప్పుడు దిగుబడి ఏ విధంగా ఉంటుంది, ఆ దినుసు ఏ ధర పడుతుంది, అనేది తెలుస్తుంది. రైతు భగవంతుని పైన ఆధారపడి ఉండాలి. ప్రభుత్వం సప్లయి చేస్తున్న ఎరువులు, కరెంట్ మొదలైన వాటిపైన ఆధారపడి ఉండాలి. ఏ ఒక్కటి సమయానికి అందుకున్నా పంట దెబ్బతినిపోతుంది. ప్రభుత్వంయొక్క దృష్టి ఎట్లా యున్నది అంటే—రైతు వ్యవసాయం చేస్తున్నాడు. ఆయన బ్రతుకుతెరువు కోసమే చేస్తున్నాడు అనుకుంటున్నది. కాని ఆ రైతు పండిస్తున్న ప్రతి దినుసు ప్రపంచానికి ఉపయోగ

పడుతుందని భావించడం లేదని అనుకుంటున్నాను. ఎఫ్. సి. ఐ వారు లెవి వసూలు చేస్తారు. అక్కడ క్వాలిటి కంట్రోల్ ఆఫీసర్ అని ఒకరు ఉంటారు. ఉదాహరణ చెప్తున్నాను. జగత్యాలలో వారు రిజెక్ట్ చేసిన దినుసు అగ్రికల్చర్ ఆఫీసులో సీడ్ కొరకు ప్రొక్యూర్ చేయబడింది. అటువంటి దినుసుకు ఎఫ్. సి. ఐ ఆఫీసర్ పల్లాకు 5 రూపాయలు, 8 రూపాయలు తగ్గిస్తాను అంటాడు. అందుకు ఆ రైతు యిష్టపడక తీసుకుపోతూ ఉంటే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు చూసి చాలా బాగుంది విత్తనానికి పనికి వస్తుంది, ఉంచండి అని కొనడం జరిగింది. అంత శుద్ధి అయిన సరుకునే ఎఫ్. సి. ఐ ఆఫీసర్ కాదని అంటే ఈ రాళ్లు రప్పలు ఎక్కడ నుంచి వస్తున్నాయి. ప్రభుత్వం కలిపిస్తున్నారా, ప్రభుత్వ యంత్రాంగమే కలుపుతున్నారా? ఇప్పుడు బజారులో, ఫెయిర్ ప్రైస్ షాపులో అమ్మబడు తున్నటువంటి ఆ దినుసులో కల్తీ ఎక్కడిది? ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి ఈ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న లోపాలను ఎందుకు సవరించడం లేదు? ప్రభుత్వం వ్యవసాయదారులకు ఏ వస్తువునైనా కంట్రోల్ ధరకు యిస్తున్నదా? ఏ వస్తువు కంట్రోల్ ధరకు యివ్వకుండా కేవలం సిటీలో ఉన్నవారిని పోషించడం కోసం ఆ పల్లెలలో ఉన్న పేద ప్రజలను పీడించి, వారినుంచి దినుసులు తెచ్చి యిక్కడ పట్టణంలో ఉన్న పెద్దమనుష్యుల శ్రేయస్సునే విచారిస్తున్నారు. వారి మేడలు, ఒకటి పోయి రెండు, రెండు పోయి మూడు మేడలు, యిట్లా 10 అంతస్తులు మేడలు కట్టుతూ ఉంటే మీరు పూరి గుడిసెనైనా మార్చడానికి అవకాశం లేదా? ఇప్పటికైనా మార్పిస్తారా అని అడుగుతున్నాను.

ప్రభుత్వం పాలను సేకరిస్తున్నది. 5.5 ఫాట్ ఉన్న పాలనే కొనడం జరుగుతున్నది. వాటిని లీటర్ 65 పైసలకు కొంటున్నారు. అక్కడ 65 పైసలకు కొన్నది యిక్కడ ఒకటిన్నర రూపాయలకు అమ్ముతున్నప్పుడు ఈ మధ్యలో ఉన్న మార్జిన్ ఎవరికి చెందుతుంది? ఇదంతా ఖర్చుల కొరకు సరిపోతుందా? ఒక చేతి నుంచి యింకో చేతికి అందించేటటువంటి ఈ ప్రభుత్వ సిబ్బందికి తలిమా పైసలు చెందితే యిది ఎక్కడి న్యాయం. రైతులను ఉద్ధరించాలని ఏ కోశానైనా అనుకొన్నారా? పాపం, ఆ పేద రైతు తాను త్రాగక, తన పిల్లలకు త్రాగించక తన అవసరాల కొరకు పాలను అమ్ముకుంటూ ఉంటే మీరు యిచ్చే న్యాయం యిదా? మీరు యిచ్చే న్యాయం యిదా? ప్రజా ప్రభుత్వంయొక్క విధానం యిది కాదు. ఏ పెత్తందారో, ఏ ఫ్యూడలిజం అంటే సరిపోతుంది. పాల విషయంలో యిప్పటికైనా ప్రభుత్వం మార్చు లేకపోతే నిందకు గురి అవుతారని మనవిచేస్తున్నాను.

పశువైద్యానికి సంబంధించి గ్రామ ప్రాంతాలలో వైద్య కేంద్రాలను ప్రభుత్వ పక్షాన పెట్టడం జరిగింది. అక్కడ ఒక డాక్టరును పెడతారు. పశువులకు వైద్యం చేయాలని అనుకుంటారో, అన్‌ఎంప్లాయిమెంట్‌ను దూరం చేయాలనే ఉద్దేశ్యంతోనే అక్కడ ఒక దవాఖానాను పెట్టడం జరిగింది. డాక్టరుకు ఆరేడు వందలు రూపాయలు జీతం యిస్తారు. ఒక కాంపౌండరును పెడతారు. ఒక ప్యూన్‌ను పెడతారు. నెలకు వెయ్యి, పన్నెండు వందల రూపాయలు ఖర్చు

చేస్తూ మందులకు మాత్రం సంవత్సరానికి 800, 1000 రూపాయలకంటె ఎక్కువ యివ్వరు. సిబ్బంది కొరకు నెలకు 1000, 1200 రూపాయలు ఖర్చు పెడుతూ మందులకు సంవత్సరానికి 800, 1000 రూపాయలు యివ్వడం చాల శోచనీయం. ఏదైనా సేవ చేయాలంటే, సౌకర్యం చేయాలంటే పునఃపరిశీలన చేసి ఆ మందుల కోటాను పెంచితే బాగా ఉంటుంది. ప్రైవేట్ బస్ ఆపరేటర్స్ ఉన్నారు. ప్రభుత్వం వారికి ఆర్. టి. సి. వారికంటె రెండింతలు తీసుకొనే వారికి అవకాశం యిచ్చినది. త్రోవలు చేసుకొని, బాగు చేసుకొనే దానికి ఖర్చులు పెట్టుకోవలసి వస్తుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి ఆ అస్కారం యిచ్చినది. కరువు మూలాన గాని, జిల్లా పరిషత్ మూలాన, ఆర్.టి.సి. మూలాన కొన్ని మెటల్ రోడ్స్ అయినాయి, అక్కడక్కడ కల్వర్ట్స్ కట్టకుండా ఉన్నారేమోమో? మన ప్రభుత్వమే దానికి అండ యిస్తున్నదేమో? ఆ మెటల్ రోడ్ పైన నడుపుతూ ఉంటారు. అయినా రెండింతలు తీసుకోవడం మాత్రం తప్పడం లేదు. ప్రభుత్వం నడిపిస్తే నడిపించండి. లేదా వారికే ఆ అవకాశం యివ్వండి. కాని రెండింతలు తీసుకోకుండా, ఒకింత మాత్రమే తీసుకొనే ఏర్పాటు చేయాలని కోరుతూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా, ఆర్థికమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ స్వల్ప బడ్జెట్ను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ నాడు దేశంలో ఆహార సమస్య చాల గడ్డు సమస్యగా యున్నది. అని అందరికి తెలిసిన విషయమే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో పండాయి కొన్ని ప్రాంతాలలో పంటలు పూర్తిగా పోయినాయి. రేషన్ సరఫరా చాల కష్టంగా యున్నది, ఎక్కడ చూసినా మార్కెట్ ధరలు అమితంగా పెరిగిపోయినాయి దానిని అరికట్టే బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను.

ఇక పోతే, మన ప్రభుత్వం ఎంత ముందుకు పోయినప్పటికి, ప్రభుత్వంయొక్క కార్య కలాపాలను, జిల్లా లెవెల్ లో, తాలూకా లెవెల్ లో ప్రభుత్వోద్యోగులు అమలుజరపడం. సక్రమంగా జాగ్రత్తగా పనిచేయడంలో చాలా అశ్రద్ధ జరుగుతున్నది. నా అనుభవంలో నేనుచూసినది చెబుతున్నాను. విశాఖజిల్లాలో పంటలుపోయి, నానా భీభత్స పరిస్థితులు ఏర్పడితే, నీటివసరులు కల్పించడానికి సంబంధించి ప్రభుత్వం ఎలాటుమెంటు లేటుగా ఖర్చు పెట్టడంలో బావులు త్రవ్వడంగాని ఇతరవిధాలుగా నీటివసరులు కల్పించడానికి, వాటికిసంబంధించి ఎస్టిమేట్సు తయారుచేయడం, వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ఏమాత్రం ప్రయత్నించడంలేదు. ఎంతసేపూ సూపర్ విజనుతప్ప, పనిమాత్రం ఏమీజరగడంలేదు. ప్రజలు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. నాఏరియాలోని అనేకప్రాంతాలు పర్యటించిచూశాను. పాలేరుగ్రామం ఆరువేల జనాభావున్నగ్రామం. అక్కడ మంచినీరులేదు, ఆ చుట్టుప్రక్కలకూడా మంచినీటివసతిలేదు. చాలా భీభత్సంగావున్నది. అక్కడ ఒక రిగ్ తీసుకువచ్చి మంచినీటివసతి ఏర్పాటుచేయమనికోరితే, ఆ ప్రయత్నం ఇంతవరకూ జరగలేదు.

ఇటువంటి గడ్డుపరిస్థితి విశాఖజిల్లాలో భీమునిపట్నం, గజపతినగరం, ఎలమంచిలి ప్రాంతాలలోవుంది, అక్కడ నీళ్లులేవు, పశువులకుకూడా నీళ్లులేవు, చెరువుల్లో, నదుల్లో నీళ్ళులేవు. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఎలాట్ చేసిన దానిని ప్రభుత్వోద్యోగులు శ్రద్ధతీసుకుని ఖర్చుపెట్టి, పరిస్థితిని చక్కబరచ వలసివుంది, ఆర్థికమంత్రిగారు ఈవిషయాన్ని దృష్టిలోకితీసుకుని, ఆవిధంగా జరిగేటట్లు చూస్తారని ఆశిస్తున్నాను.

ఇంక హరిజనుల పరిస్థితి, దేశంలో హరిజనులు ఎంతో అభివృద్ధిచెందినట్లు చెబుతూ వుంటారుగాని, అది నిజంకాదు. వారికి ఇస్తున్న ఎలాటుమెంటుకూడా చాలా తక్కువ. ఇప్పుడు వారికిసంబంధించి పెంకుటిళ్ళు మొదలయిన కార్యక్రమాలపై రెండు సంవత్సరాలవరకు అవి చేయకుండా ప్రభుత్వం బాన్ పెట్టింది. మానవుడికి కావలసినది తిండి, బట్ట, ఇల్లు హరిజనుల పరిస్థితి చాలా భీభత్సకరంగావుంది. అందువలన, వారికి సంబంధించి జరిగే కార్యక్రమాలపై బాన్ పెట్టడం సరికాదు. దానిని వెంటనే తీసివేసి, అవసరమైన మొత్తాలను ఎలాటుచేసి, హరిజనులు—వ్యవసాయకూలీలకు సరిఅయిన ఏకర్యంకల్పిస్తారని ఆశిస్తున్నాను.

ఇంక నీటి వనరులగురించి ఒకవిషయంచెప్పాలి. విశాఖజిల్లాలో పది పన్నెండు చిన్న నదులువున్నాయి, గాడిగడ్డస్కీము ఒకటివుంది. 16 లక్షలు ఖర్చుపెడితే ఆరువేల ఎకరాలు సాగవుతుంది. విశాఖజిల్లాలో ఇదిగాక తాండవవున్నది, శారదవునన్నది. ఆనదులలోని నీరు సముద్రంలోకి పోతున్నదేగాని, ప్రజలకు ఉపయోగపడడంలేదు. పెద్ద రిజర్వాయర్లేమి అక్కరలేదు. చిన్న చిన్న అడ్డుకట్టలుకట్టి వ్యవసాయానికి వుపయోగపరిస్తే రానున్న సంవత్సరాలలో కరువును ఎదుర్కొనడానికి వీలవుతుంది. తక్కువఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేవి ఇవన్నీ. అక్కడ వర్షాలపై ఆధారపడడంతప్ప ఇతర జలాశయాలు ప్రస్తుతమేమీ ఉపయోగపడడంలేదు. విశాఖజిల్లాపై శ్రద్ధచూపి, ఈపనులు చేయవలసినదిగా కోరుతున్నాను. తరతరాలుగా తాండవిస్తున్న కరువును నివారించమని కోరుతున్నాను. తాండవ, శారద కళ్యాణిలపై 16, 20 లక్షలు గనుక ఖర్చుపెడితే వ్యవసాయానికి ఎంతో ఉపకారంజరుగుతుంది.

ఇంక, మరొక ముఖ్యవిషయం కూడా యీ సందర్భంలో నేను ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి వున్నది. ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. వీటిని ప్రభుత్వం అదుపులోని తీసుకురావలసిన అవసరమున్నది. చింతపల్లి ఏరియాలో గిరిజన కార్పొరేషన్ వున్నది. వారు అక్కడ గిరిజనుల వద్దనుండి మాత్రం చాలా చవగ్గా కొని, బ్లాక్ మార్కెట్ చేసి, చాలా ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. అక్కడ గిరిజనుల జీవితానికి రక్షణ కల్పించవలసినదిగా కోరుతున్నాను. ఎవరయితే మోసం చేస్తున్నారో ఆ ఆఫీసర్సుపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. వారికి సరియైన ధరలు ముట్టేటట్లు చూడాలి, అక్కడ గిరిజనులు చాలా యిబ్బంది పడుతున్నారు. అధికారులు కార్పొరేషను పేరుతో వారిని చాలా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. బయట నాలుగు రూపాయలుండే తేనె కార్పొరేషన్‌లో ఆరు

రూపాయలు, యింకా ఎక్కువ. ఇదొక్కటే కాదు. ప్రతి దినుసూ కూడా అక్కడ చవగ్గా కొనడం కార్పొరేషన్‌లో ఎక్కువ ధర పెట్టి అమ్మడం జరుగుతున్నది. అలాగే వారికి, అక్కడ రూపాయిన్నర లోపల బియ్యం కిలో యివ్వకపోతే మాత్రం వారు చాలా యిబ్బంది పడిపోతున్నారు, పరిస్థితి చాలా భీభత్సంగా వున్నది. విజిలెన్స్ వారు అక్కడ పట్టుకున్నారు, యిక్కడ పట్టుకున్నారు అంటారు తప్ప మరేమీ జరగడం లేదు. వారు పట్టుకున్న పప్పులు, బియ్యం ఆ దినుసులన్నీ మార్కెట్‌లోకి వచ్చేట్లు చూడాలి. సరసమైన ధరలకు ప్రజలకు అందజేయాలి. ఇవన్నీ దృష్టిలోకి తీసుకుని చేయవలసినదిగా మరొకసారి వారిని కోరుతున్నాను. ఈ అవకాశం నాకు యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ చైర్మన్ :—తిరిగి రేపు ఉదయం గం. 8–30 లకు సమావేశమవుదాము.

**The House then adjourned.** **(7-17 p.m.)**